PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 310 | విజయవాడ, శనివారం 15 జూన్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 15 June 2024 | Rs

ఆలు, ఉల్లి ధర పైపైకి

- ఎగిసిన టోకు ద్రవ్యోల్బణం
- మేలో 2.61 శాతంగా నమోదు
- 15 నెలల గరిష్ట స్థాయికి చేరిక

లోపలి పేజీల్లో..

48పరుగుల లక్ష్యం.. 19బంతుల్లోనే ఛేదన

- ఒమన్‌పై ఇంగ్లాండ్ భారీ విజయం
- సూపర్-8 ఆశలు సజీవం

8

డిప్యూటీ సిఎంగా పవన్ కల్యాణ్

- ఆర్థికశాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్
- వంగలపూడి అనితకు హోంశాఖ
- సమాచార శాఖకు కొలుసు పార్థసారధి
- మంత్రులకు శాఖల కేటాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రులకు శాఖలు ఖరారయ్యాయి. సుదీర్ఘ కసరత్తు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాఖల కేటాయింపు ప్రక్రియను శుక్రవారం పూర్తిచేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ జాబితాను విడుదల చేసింది. ముందునుండి ఊహిస్తున్నట్లుగానే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు డిప్యూటీ సిఎం హోదా కల్పించారు. దానితో పాటు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం తదితర శాఖలు కేటాయించారు. నారా లోకేశ్‌కు విద్య (హెచ్‌ఆర్‌డి), ఐటి, ఆర్‌టిజి శాఖలు కేటాయించారు. ఆర్థికశాఖను పయ్యావుల కేశవ్‌కు అప్పగించగా, వంగలపూడి అనితకు హోంశాఖను కేటాయించారు. కొలుసు పార్థసారధిని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రిగా నియిమించారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో గట్టిగా నిలబడి పోరాడిన వారికి తగిన గుర్తింపు ఇచ్చారన్న అభిప్రాయం మంత్రవర్గంపై వినపడుతోంది. కొత్త, పాత, అనుభజ్ఞుల కలయికతో నూతన మంత్రివర్గం కొలువు తీరినట్టు చెబుతున్నారు. మంత్రివర్గంలో 17 మంది కొత్తవారున్నారు. వారిలో కొంతమంది సీనియర్ శాసనసభ్యులు అయినప్పటికీ మంత్రులుగా ఎన్నికవడం ఇదే తొలిసారి. వీరిలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఒకరు. 25 ఏళ్లకుపైగా ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ తొలిసారి మంత్రి పదవి దక్కించుకున్నారు. అలాగే దుర్గేష్, నారా

లోకేష్, గుమ్మడి సంధ్యారాణిలకు ఎమ్మెల్సీగా చట్టసభ అనుభవం ఉన్నా తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వెంటనే మంత్రులుగానూ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. కొత్తగా చట్టసభకు ఎన్నికైనా ఉపముఖ్యమంత్రి అయ్యారు. వంగలపూడి అనిత రెండోసారి ఎమ్మెల్యే అయినప్పటికీ ముఖ్యమైన హోమ్‌మంత్రిత్వశాఖను అప్పగించారు. గత ప్రభుత్వంలో పెద్దఎత్తున అవినీతి జరిగిన ఎక్సైజ్‌శాఖను కొల్లు రవీంద్రకు అప్పగించారు. ఆయనకి 2014లో తొలిసారి గెలిచి మంత్రిపదవి చేపట్టారు. 2024లో రెండోసారి గెలిచి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. కొత్త మంత్రివర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రను కేసులు పెట్టి జైళ్లకు పంపించారు. మిగిలిన మిగతా 2లో

ప్రాణాంతక ఆయుధాలను నిషేధించాలి

- పోప్ ఫ్రాన్సిస్ పిలుపు

బోర్గో ఎగ్నాజియా, ఇటలీ : ప్రాణాంతకమైన స్వయంప్రతిపత్తి ఆయుధాలపై నిషేధం విధించాలని పోప్ ఫ్రాన్సిస్ పిలుపునిచ్చారు. ఇటలీలో జరుగుతున్న జి-7 నేతల సదస్సులో కృత్రిమ మేథస్సు యొక్క ప్రమాదాలపై ఆయన ప్రసంగించారు. "సాయుధ ఘర్షణల విషాదాల నేపథ్యంలో ఈ 'ప్రాణాంతకమైన ఎఐ ఆయుధాలు' అభివృద్ధి, వినియోగం గురించి అత్యవసరంగా పున:పరిశీలించాల్సి వుంది. అంతిమంగా వాటి వినియోగాన్ని నిషేధించాలి." అని పోప్ విజ్ఞప్తి చేశారు. మానవుని ప్రాణాన్ని తీసేయడానికి యంత్రాలను ఎన్నడూ ఎంపిక చేసుకోరాదు." అని ఆయన వ్యాఖ్యానించారు. జి-7 సదస్సుకు హాజరైన తొలి కేథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్, ఆయుధ పరిశ్రమ పట్ల ఎప్పుడూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ వుంటారు. యుద్ధాలు, మరణాల నుండి లాభాలను ఆర్జించరాదని ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథస్సును ఆధునిక యుద్ధ తంత్రాల్లో ఉపయోగించాలన్న ఆలోచన వల్ల పెరిగే ఘర్షణల ముప్పు, నిర్ణయాలు తీసుకోవడంలో మానవుల పాత్ర వంటి అంశాలపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కృత్రిమ మేథస్సు చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని, అయితే అది సురక్షితమైన, నైతికమైన సాధనం కాదని అన్నారు. యంత్రాలపై ఆధారపడడం ద్వారా మానవులు తమకు తాము నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మనం లాగేసుకోరాదని ఆయన హెచ్చరించారు.

వారంలో నివేదిక

- 'జలవనరుల'పై చంద్రబాబు ఆదేశం
- ముఖ్యమంత్రి హోదాలో మొదటి సమీక్ష
- సోమవారం పోలవరం పర్యటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జలవనరులకు సంబంధించిన పూర్తి వివరాలతో వారం రోజుల్లో సమగ్ర నివేదికను అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సిఎంగా బాధ్యతలను స్వీకరించిన తరువాత జలవనరుల శాఖపై శుక్రవారం ఆయన మొదటి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని సమీక్షించారు. సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించి, పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తానని చెప్పారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. పోలవరం సందర్శన సందర్భంగా ప్రాజెక్టులకు సంబంధించి ప్రాథమిక నివేదిక ఇచ్చినా, పూర్తి స్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాలని చెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టుతో పాటు వెంటనే పూర్తి చేయడానికి అవకాశం ఉన్న 14 ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు సిఎంకు అందచేశారు. వాటిని పూర్తి చేసేందుకు సుమారుగా 30 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని తెలిపారు. అనంతరం సిఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అవకాశం ఉన్నా ఆ పని చేయలేదని, ఒకరిద్దరి స్వార్థం, రాజకీయ అవసరాల కోసం కీలకమైన ప్రాజెక్టులనూ పూర్తి చేయలేదని అన్నారు. ఐదేళ్లలో జలవనరులశాఖలో జరిగిన పనులు చెల్లించిన నిధుల వివరాలతో వెంటనే ఒక

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలిస్తున్న చంద్రబాబు (ఫైల్ ఫొటో)

నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టులను ప్రాధాన్యత, ప్రాంతాలు, తక్షణ అసవరాలు వంటి వివరాల అధారంగా ఈ నివేదిక ఉండాలని చెప్పారు. ముఖ్యంగా ఐదేళ్లలో జరిగిన చెల్లింపుల్లో ఎవరికి ఎన్ని నిధులు ఇచ్చారు, వారు చేసిన పనులు, చేయాల్సిన పనులు ఏమిటి అనే అంశాలపై దృష్టి సారించాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు పట్టిసీమకు సంబంధించిన వివరాలనూ అడిగారు. ప్రస్తుతం దాని పరిస్థితి ఏమిటి, మోటార్లు పనిచేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గతంలో మాదిరిగా అధికారులు వ్యవహరిస్తే కుదరదని అన్నారు. జలవనరులశాఖలోనూ కొద్దిమంది అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారని, ఇకముందు వారి ఆటలు చెల్లవని హెచ్చరించారు. అటువంటి అధికారులపై తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామనీ చెప్పారు.

డయాఫ్రం వాల్‌పై నివేదిక

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్‌పై జరిగిన రాద్ధాంతంపైనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అసలు వాల్ దెబ్బతిన్నదా ? లేదా ? తింటే జరిగిన నష్టం ఏమిలో వివరాలు సవివరంగా చెప్పాలని అన్నారు. సోమవారం పోలవరం పర్యటన లోనూ డయాఫ్రం వాల్‌ను కూడా పరిశీలిస్తానని చెప్పారు.

రాయలసీమపై ...

రాయలసీమ ప్రాంతంలో తెగిపోయిన చెరువుల తో పాటు, కుప్పం ప్రాజెక్టుపై కూడా మరో నివేదిక ఇవ్వాలని చంద్రబాబు చెప్పారు. పెన్నా, గోదావరి అనుసంధాన ప్రాజెక్టును దృష్టిలో ఉంచుకుని ఈ వివరాలను రూపొందించాలని అన్నారు. ఒకటి, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు అవకాశం ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు.

పోరాటాలతో మార్పు

- బిజెపికి సీట్లు అందువల్లే తగ్గాయి
- ఉధృత పోరాటాలతోనే 'పర్స'కు నివాళి
- శత జయంతి సభలో బివి రాఘవులు

పర్స శత జయంతి సభలో ప్రసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోరాటాలకు రాజకీయాలను మార్చే శక్తి ఉందని సిఐటియు మాజీ ప్రధాన కార్యదర్శి, సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివి రాఘవులు అన్నారు. సిఐటియు ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ సాయుధ పోరాట యోధులు పర్స సత్యనారాయణ శతజయంతి సభ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాఘవులు మాట్లాడుతూ దేశంలో ఎన్‌డిఎ, బిజెపిలకు సీట్లు తగ్గడానికి, రాష్ట్రంలో వైసిపి అధికారం కోల్పోవడానికి పోరాటలే కారణమని వివరించారు. హానికరమైన, చెడ్డ రాజకీయాలకు ఎదురుదెబ్బ కొట్టే శక్తి పోరాటాలకు ఉందన్నారు.రానున్న రోజుల్లో ఆ పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగించడమే పర్స సత్యనారాయణకు నివాళి అని చెప్పారు. పర్స సత్యనారాయణ పోరాట యోధుడని, యువతను ఉద్యమాల వైపు ఆకర్షించడంలో దిట్ట అని, రాష్ట్రంలో సిఐటియు ఆవిర్భావంలో కీలక పాత్ర పర్స పోషించారని వివరించారు. ఎన్‌డిఎకు 400కు పైగా బిజెపికి సొంతంగా 370 సీట్లు వస్తాయని ఎన్నికల ముందు ప్రచారం చేశారని, చివరకు చావు తప్పి కన్నులొట్టబోయిన్నట్లుగా ఫలితాలు వచ్చాయని చెప్పారు. బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఏడాదిపాటు దేశవ్యాప్తంగా పోరాటం చేశారని చెప్పారు. హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బిజెపి చాలా సీట్లు కోల్పోయిందని వివరించారు. అగ్నివీర్ పథకానికి వ్యతిరేకంగా యువత పోరాటం చేయడంతో పాటు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేశారని చెప్పారు. వారణాసిలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మెజార్టీ కూడా 3లక్షల నుంచి లక్షకు పడిపోయిన విషయాన్ని కౌంటింగ్ తొలిదశలో వెనుకబడి ఉన్న విషయాన్ని గుర్తుచేశారు.

రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, మూడు రాజధానులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల ఫలితంగానే వైసిపి మిగతా 7లో

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్..!

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాస్‌ను నియమించనున్నారు. ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..శ్రీనివాస్ పేరును పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న కింజరాపు అచ్చెన్నాయుడుకు మంత్రిగా చంద్రబాబు అవకాశం కల్పించారు. అదేవిధంగా అచ్చెన్నాయుడు కుటుంబం నుంచి అతని సోదరుడు కుమారుడు రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు ఇస్తే సరికాదనే భావనతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పల్లాను రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తూ రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజక వర్గం నుంచి 95,235 ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌పై పల్లా శ్రీనివాస్ గెలుపొంది, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన వ్యక్తిగా నిలిచారు.

నీట్ స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు

- అభ్యర్థుల డిమాండ్
- కేంద్రానికి, ఎన్‌టిఎకు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : నీట్ పరీక్షలో అవకతవకలపై రిటైర్డ్ సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి చేతకానీ లేదా దర్యాప్తు సంస్థతో కానీ సత్వరమే విచారణ జరిపించాలన్న పిటిషనర్ల అభ్యర్థనపై సుప్రీంకోర్టు కేంద్రానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)కి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై సత్వరమే సిబిఐ చేత దర్యాప్తు జరిపించాల్సిన అవసరముందని పిటిషన్‌దారులు పేర్కొన్నారు. దీనిపై జులై 8న విచారణ చేపట్టనున్నట్లు న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, సందీప్ మెహతాలతో కూడిన వెకేషన్ బెంచ్ తెలిపింది. అయితే జులై 6 నుంచి జరిగే కౌన్సెలింగ్‌ను ఆపాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీం తిరస్కరించింది. దీనిపై సత్వరమే సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలన్న పిటిషనర్ల వాదనపై జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందిస్తూ " వారి పరోక్షంలోనే సిబిఐ దర్యాప్తు ఆదేశాలు జారీ చేయగలమా? ఇదేనా మీ వాదన? మీరు కోరిన రిలీఫ్‌ను తిరస్కరించడం లేదు. కానీ ముందుగా వారి స్పందనను కూడా తెలుసుకుందాం." అని చెప్పారు. రికార్డు సంఖ్యలో విద్యార్థులు కచ్చితమైన స్కోర్లను సాధించడంతో సిబిఐ దర్యాప్తు కావాలని చివరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) జూనియర్ డాక్టర్ల నెట్‌వర్క్ కూడా డిమాండ్ చేస్తోందని పిటిషనర్లలో ఒకరి తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది చారూ మాథూర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కూడా నీట్ ఫలితాలపై దర్యాప్తును కోరుతున్నాయన్నారు. ఇదంతా చూస్తుంటే స్కామ్ జరిగిందని స్పష్టమవుతోందని పిటిషనర్లు ఆర్ష్ సమీర్ వ్యాస్ తదితరులు పేర్కొన్నారు. ఒఎంఆర్ షీట్‌లతో పోలిస్తే విద్యార్థులకు వారి స్కోర్‌కార్డులపై వివిధ మార్కులు వచ్చాయని, అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయని, ఫలితంగా గతంలో ఎన్నడూలేని రీతిలో 67మంది అభ్యర్థులకు 720 మార్కులకు గాను 720 రావడం ఎలా సాధ్యమని వారు తెలిపారు. వీరిలో ఆరుగురు టాపర్లు హర్యానాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన వారేనని వివరించారు. మరికొంతమందికి 718, 719 మార్కులు వచ్చాయి, అవి కూడా గణాంకాలపరంగా ప్రశ్నార్థకంగానే వున్నాయి, అసలు సమయాన్ని కోల్పోయినందుకు నష్టపరిహారంగా ఏ పద్ధతిని అనుసరించారు, దానికి గల ప్రామాణికాలు ఏమిటన్న విషయాలు వెల్లడించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. వివిధ హైకోర్టుల్లో పెండింగ్‌లో వున్న పిటిషన్లన్నింటినీ సుప్రీంకోర్టుకు బదిలీ చేయాల్సిందిగా కోరుతూ ఎన్‌టిఎ కూడా సుప్రీంను ఆశ్రయించింది. దానిపై కూడా బెంచ్ నోటీసులు జారీ చేసింది.

అంశాలవారీగా కేంద్రానికి మద్దతు

- ఎంపీలకు జగన్ దిశానిర్ధేశం
- వైసిపి పార్లమెంటరీ నేతగా వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి పార్లమెంటరీ నేతగా వైవి సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. తాడేపల్లిలోని జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయంలో వైసిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైవి సుబ్బారెడ్డి ఎన్నిక విషయాన్ని ప్రకటించారు. అదే విధంగా రాజ్యసభలో వైసిపి పక్షనేతగా విజయసాయిరెడ్డి కొనసాగుతారని, లోక్‌సభలో మిథున్‌రెడ్డి నాయకుడి గా వ్యవహరిస్తారని తెలిసారు. ఈ సమావేశానికి ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన నలుగురు లోక్‌సభ సభ్యులతో పాటు, రాజ్యసభలో ఉన్న 11 మంది ఎంపీలు హాజరయ్యారు. వారి నుద్దేశించి మాట్లాడిన జగన్ అంశాల వారీగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని దిశానిర్ధేశం చేశారు. ఉభయ సభల్లో

వైవి సుబ్బారెడ్డి

కలిపితే వైసిపికి 15 మంది ఎంపిలు ఉన్నారని, టిడిపికి 16 మంది ఉన్నారని చెప్పారు. 'అందువల్ల వైసిపి కూడా పార్లమెంటులో చాలా బలమైన పార్టీ. మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు. మనం ధైర్యంగా ఉండాలి' అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని అంశాలవారీగా కేంద్రానికి మద్దతు ఇవ్వాలని, పార్టీ విధివిధానాల ప్రకారం ఎంపీలు ముందుకు సాగాలని చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని, దానికి అనుగుణంగా రాష్ట్రంలోకూడా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చినప్పుడు అసెంబ్లీలో మొదట తెలుగుదేశం కూడా స్వాగతించి మద్దతును ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపి తెలుగుదేశం కూటమి పార్టీలు విషప్రచారం చేశాయన్నారు. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా.. మోసాలకు ఎలాంటి ఆస్కారం లేని మిగతా 2లో

కొమ్మనాపల్లిలో డయేరియా విజృంభణ

- మహిళ మృతి
- మరో 40 మందికి అస్వస్థత

ఉత్తరాంధ్రలో ఈదురుగాలుల బీభత్సం

- పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- అక్కుపల్లి వద్ద సముద్రం కల్లోలం

లోపలి పేజీల్లో..

'కృష్ణా'లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆరుగురు దుర్మరణం
- మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

గండి ధర్మావర ప్రసాద్

చింతా లోవరాజు

మాగాపు నాగరాజు

పెసంగి కనకరాజు

రేవు నాగభూషణం

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, పెడన, బంటుమిల్లి

కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, బాధితుల బంధువుల కథనం ప్రకారం... కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడికి చెందిన మేస్త్రీ మేడిశెట్టి మహేష్‌కుమార్ కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి చెరువులో చేపల వేటకు 9 మంది కార్మికులను తీసుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం తాళ్లరేవు నుంచి అశోక్ లేలాండ్ దోస్తు మినీ వ్యాన్‌లో గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో బయలుదేరారు. శుక్రవారం తెల్లవారుజామున 4.45 గంటలకు కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి 216పై కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద ట్రాక్టర్‌ను ఓవర్ టేక్ చేసే క్రమంలో దానిని ఢీకొని అదుపు తప్పింది. ఆ తర్వాత అదే సమయంలో పాండిచ్చేరి నుంచి భీమవరానికి చేప పిల్లల సీడ్‌తో వెళ్తున్న కంటైనర్‌ను బలంగా ఢీకొంది. ఈ ఘటనలో కరప మండలం గొర్రిపూడికి చెందిన మినీ వ్యాన్ డ్రైవర్ గండి ధర్మా వర ప్రసాద్ (27), తమిళనాడు రాష్ట్రం సెయ్యగుప్తం గ్రామానికి చెందిన టాటా కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ జయరామన్ (42), డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనిపాడు మండలం గద్దనపల్లి గ్రామానికి చెందిన మాగాపు నాగరాజు (32), చింతా లోవరాజు (27) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఉప్పలగుప్త మండలం ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (25), పెసంగి కనకరాజు (34) ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. తీవ్రంగా గాయపడిన మేస్త్రీ మేడిశెట్టి మహేష్‌కుమార్, కార్మికులు రేవు గణేశ్వరరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం గద్దన్నపల్లికి చెందిన చింతా దుర్గాప్రసాద్, ఎస్ యానాంకు చెందిన మల్లాది శ్రీకాంత్, సంగాని నాగేంద్రబాబు... మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనా స్థలాన్ని కృష్ణా జిల్లా ఎస్‌పి నయీం అద్నాన్ పరిశీలించారు.

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా : మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఎస్‌పి నయీం అద్నాన్ పరామర్శిం చారు. మృతుల కుటుంబాలను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం తరపున చెల్లిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ ప్రమాదంపై ఎంపి వల్లభనేని బాలశౌరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చి పెద్దయెత్తున యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తానని విద్యాశాఖ, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్‌టిజి శాఖల మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు అని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో కేజి నుంచి పిజి వరకూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తానని హామీ ఇచ్చానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న తనకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి గతంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చానని వివరించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించానని తెలిపారు. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇప్పుడు మరింత సమర్ధవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

9/77 చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దళిత, గిరిజన, బలహీన తరగతులకిచ్చే అసైన్డ్ భూములకు రక్షణగా ఉన్న అసైన్డ్ చట్ట సవరణను రద్దు చేసి, 9/77 చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని ప్రభుత్వానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజునే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేయడాన్ని హర్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 33 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్లో 15 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైందని గత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఆ భూములను అనర్హులకు కట్టబెట్టడానికే వైసిపి ప్రభుత్వం 20 ఏళ్ల తర్వాత అసైన్డ్ భూములను అమ్ముకోవచ్చని పరోక్షంగా ఆక్రమణదారులకు రెగ్యులర్ చేయడానికి అసైన్డ్ చట్టాన్ని సవరించిందని తెలిపారు. ఇది పేదలకు తీవ్ర నష్టం కావడంతో వైసిపి ప్రభుత్వం చేసిన అసైన్డ్ చట్ట సవరణను రద్దు చేయాలని కొత్త ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం పేర్కొంది.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దుపై న్యాయవాద మండలి హర్షం

ప్రజాశక్తి-అమరావతి

ఎపి భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ హర్షం వ్యక్తం చేసింది. ఆ చట్టాన్ని రద్దు చేయాలని గతంలో చేసిన వినతిని అధికారంలోకి రాగానే సిఎం చంద్రబాబు అమలు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. బార్ కౌన్సిల్ 2023 డిసెంబర్లో తీర్మానం చేసిందని కౌన్సిల్ ఛైర్మన్ ఎన్ ద్వారకనాథరెడ్డి గుర్తు చేశారు. ఈ చట్టం వల్ల న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

టిటిడి ఇఒగా శ్యామలరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒగా శ్యామలరావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు జిఓ నెంబరు 1074ను శుక్రవారం విడుదల చేసింది. శ్యామలరావు ప్రస్తుతం హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు టిటిడి ఇఒగా అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎవి ధర్మారెడ్డిని ప్రభుత్వం రిలీవ్ చేసింది.

అంశాలవారీగా కేంద్రానికి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు ఈ చట్టంవల్ల వస్తాయన్నారు. పత్రాల విషయంలో తప్పులు జరిగితే సదరు వ్యక్తికి ప్రభుత్వమే పరిహారం ఇచ్చేలా రూపొందించిన చట్టానికి మద్దతు పలికిన టిడిపి ఇప్పుడు రద్దు చేస్తామని అంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసిపిని నమ్ముకుని కొన్ని కోట్ల కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. లక్షలమంది కార్యకర్తలు, కొన్ని వేలమంది నాయకులు పార్టీలో ఉన్నారన్నారు. గడచిన ఎన్నికలతో పోలిస్తే మనకు 10 శాతం ఓట్లు తగ్గాయని రానున్న రోజుల్లో ప్రజల విశ్వాసాన్ని పెంచేలా ప్రతి పార్లమెంట్ సభ్యులు పని చేయాలన్నారు.

సీనియర్ల సేవలు వినియోగించుకుంటా

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రివర్గంలో చోటు దక్కని సీనియర్ల సేవలు వేరే రూపంలో ప్రభుత్వానికి వినియోగించుకుంటామని, తగు గుర్తింపు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పలువురు సీనియర్ ప్రజా ప్రతినిధులు, మంత్రులు ఆయనను కలిశారు. యనమల రామకృష్ణుడు, ధూళిపాళ్ల నరేంద్ర, నక్కా ఆనందబాబు తదితరులు సిఎంకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తొలిరోజు అధికారుల సమీక్షలు ఉన్నందున కలవలేకపోయామని చంద్రబాబు చెప్పారు. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ కూడా కలిశారు. తనను కలిసిన సీనియర్లతో మంత్రివర్గాన్ని ఎలా ఏర్పాటు చేశాం, వారి అవసరాలు తదితరాలపై చంద్రబాబు వారికి వివరించారు. అదే సమయంలో సీనియర్లను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోబోమని, వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే బాధ్యతలు తీసుకున్న మంత్రులు కూడా సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. పాలనలో ఎక్కడా విమర్శలు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఆరుద్ర కుమార్తె

ఆరుద్ర కుమార్తెకు సిఎం అభయం

కాకినాడకు చెందిన వైసిపి నాయకుల భాదితులు ఆరుద్ర కుమార్తెకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభయం ఇచ్చారు. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయానికి కుమార్తె సాయిలక్ష్మిచంద్రతో కలిసి వచ్చిన ఆరుద్రకు చంద్రబాబు తక్షణం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేసియాను ప్రకటించడంతోపాటు ప్రతినెలా రూ.10 వేల పెన్షన్ ప్రకటించారు.

తన కుమార్తె సాయిలక్ష్మిచంద్ర వైద్య ఖర్చుల కోసం అమలాపురంలోని సొంత స్థలాన్ని ఆమె విక్రయానికి పెట్టగా, వైసిపి నాయకులు అడ్డుకున్నారు. ఈ అంశాన్ని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నివేదించేందుకు తాడేపల్లికి వచ్చినా.. సిఎంను కలిసేందుకు అవకాశం కల్పించకపోవడంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గత ప్రభుత్వం ఆరుద్ర స్థలం సమస్యను పరిష్కరించకపోవడంతో ఇపుడు ఆమె చంద్రబాబును కలిశారు. ఆరుద్ర సమస్యను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు.

సమిష్టి కృషితో సమ్మిళిత అభివృద్ధి

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రివర్గం సమిష్టి కృషితో సమ్మిళిత అభివృద్ధిని సాధించేందుకు కృషి చేద్దామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రివర్గ విస్తరణ అనంతరం ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. శక్తిమంతమైన, సంపన్న ఆంధ్రప్రదేశ్‌ను సాకారం చేసేందుకు మీతో కలిసి సన్నిహితంగా పనిచేసేందుకు సహకరించినందుకు సిఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత చంద్రబాబు ట్వీట్ చేస్తూ.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. మంత్రివర్గంలోని నా సహచరులందరూ కలిసి రాష్ట్ర ప్రజలకు సేవ చేద్దామని, ఒక శకానికి నాంది పలుకుదామని పేర్కొన్నారు.

సిఎం ఆలోచనలకు ఆచరణ రూపం

- సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి
- కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన విషయాలను ప్రతిఒక్కరికీ చేరేలా అందరం సమన్వయంతో పనిచేయాలని సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ, గృహ నిర్మాణశాఖ మంత్రిగా శుక్రవారం రాత్రి వెలగపూడి సచివాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయనను పలువురు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రచార విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధి వంటి

సమాచార, పౌర సంబంధాలశాఖ పనితీరు ఎంతో కీలకమైందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పేద, బడుగు, బలహీన తరగతుల ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వినూత్న విధానాలను అవలంభించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ దిశలో ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో సమాచార, పౌర సంబంధాలశాఖ అదనపు సంచాలకులు స్వర్ణలత, సంయుక్త సంచాలకులు కిరణ్‌కుమార్, టి కస్తూరిభాయి, చీఫ్ ఇంజినీరు మధుసూదనరావు, సివి కృష్ణారెడ్డి, డిడి పూర్ణచంద్రరావు తదితరులు ఉన్నారు.

ఉత్తరాంధ్రలో ఈదురుగాలుల బీభత్సం

- పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- అక్కుపల్లి వద్ద సముద్రం కల్లోలం

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉత్తరాంధ్రలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. పలుచోట్ల హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, చెట్లు కూలిపోయాయి. వజ్రపుకొత్తూరు మండలంలో సముద్రం కల్లోలంగా మారింది. అలలు ఎగసిపడుతున్నాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలవాలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పిడుగుపాటుకు ఇద్దరు మరణించారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల వర్షం కురిసింది. విజయనగరం జిల్లా వంగర మండలం మద్దివలస గ్రామానికి చెందిన వీరపిండి సీతారాం (33) పశువులను మేత కోసం తీసుకువెళ్తుండగా ఆయనకు సమీపంలో పిడుగుపడింది. దీంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామానికి చెందిన కొల్లి నాగబాబు (30) తన మేనల్లుడు పెంటకోట దేవకిరణ్‌తో కలిసి ఏలేశ్వరంలో పని ముగించుకుని ఇంటికి వస్తుండగా వర్షం పడడంతో నెల్లిమెట్ల గ్రామ శివారులో ఓ చెట్టుకిందకు చేరారు. ఈ సమయంలో చెట్టుపై పిడుగుపడడంతో నాగబాబు అక్కడికక్కడే మరణించారు. దేవకిరణ్ గాయపడడంతో పిహెచ్‌సికి తరలించారు. కితలంగిలో పిడుగుపాటుకు ఓ గిరిజనుడు అస్వస్థతకు గురయ్యారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలంలోనూ, అనకాపల్లి జిల్లాలోనూ పలుచోట్ల వర్షం కురిసింది.

శ్రీకాకుళం జిల్లాలోని పలు మండలాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. టెక్కలి మండలం తొలుసూరుపల్లిలో విద్యుత్ స్తంభం, చెట్టు నేలకొరిగాయి. వజ్రపుకొత్తూరు మండలంలోని అక్కుపల్లిలో సముద్రం కల్లోలంగా మారింది. అలల తాకిడి పెరిగి సముద్రపు నీరు ముందుకు వచ్చిందని మత్స్యకారులు తెలిపారు.

ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు

రాయలసీమ నుంచి మధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైఎస్‌ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, వైఎస్‌ఆర్, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయం సందర్శన

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని శుక్రవారం ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారులు నవజ్యోతి మిశ్రా, మండా జావలి, అల్ఫన్స్, మనోజ్‌రామ్‌నాథ్, పాటిల్ దేవరాజ్, రోహిత్‌కుమార్ చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ అవలంభిస్తున్న సాంకేతికత గురించి మేనేజింగ్ డైరెక్టరు రోణంకి కూర్మనాథ్ వివరించారు. తుపానులు, వరదలు, వడగాడ్పులు, భారీ వర్షాలు, పిడుగుపాటు హెచ్చరిక సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి పంపించే కార్యాచరణ గురించి వివరించారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో 24/7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలిపారు. విపత్తుల సమయంలో నిరంతరం పర్యవేక్షిస్తూ అలర్ట్స్ పంపే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. కామన్ అలెర్ట్ ప్రొటోకాల్, ఎపి అలెర్ట్ ద్వారా ప్రజలకు హెచ్చరిక మెసేజ్‌లు పంపించే విధానాన్ని ఎమ్‌డి చూపించారు.

కేబినెట్‌లో కొత్త మద్యం పాలసీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్త మద్యం పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల18న జరగనున్న కేబినెట్ సమావేశంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నారు. మద్యం విక్రయాల ద్వారా ప్రస్తుతం వస్తున్న ఆదాయం ఏమాత్రం తగ్గకుండా నూతన విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు అధికారయంత్రాంగానికి జారీ అయ్యాయి. గత ప్రభుత్వ హయంలో ఊరు పేరులోని బ్రాండ్‌లతో కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నారని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు విమర్శించిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం రాగానే నకిలీ బ్రాండ్‌లను రద్దుమద చేసి నాణ్యమైన బ్రాండ్‌లను తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు తాజాగా ఆదేశాలు జారీ అయ్యాయి. వైసిపి హయాంలో రూ 1,24,312 కోట్ల మద్యాన్ని అమ్మారు. రాష్ట్ర ఖజానాకు 2023-24 రూ 16వేల కోట్ల ఆదాయం సమకూరింది. ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఈ ఆదాయాన్ని ఏమాత్రం తగ్గించకుండా కొత్త విదానాన్ని తయారు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పథకాలకు కొత్త పేర్లు

- పింఛన్ల పేరుతో మార్పు ప్రారంభం
- ఉన్నతాధికారులతో సిఎం పేషీ మంతనాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాలకు పేర్లు మార్పు ప్రారంభమైంది. సామాజిక పింఛన్ల పథకాన్ని ఎన్‌టిఆర్ భరోసాగా మార్చడంతో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. కొద్ది రోజుల్లోనే ఇతర పథకాలకు కూడా పేర్ల మార్పు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టిఆర్ పేరు సాధ్యమైనన్ని ఎక్కువ పథకాలకు పెట్టాలని ఇప్పటికే నిర్ణయించినట్లు సమాచారం. దీనివల్ల కూటమి లోని భాగస్వామ్య పార్టీల నుండి కూడా అభ్యంతరాలు ఉండవని భావిస్తున్నారు వైఎస్‌ఆర్ చేయూత, జగనన్న అమ్మ ఒడి, జగనన్న ఇళ్లు, వైఎస్‌ఆర్ ఆసరా, వైఎస్‌ఆర్ కాపు నేస్తం, వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ ఈబిసి నేస్తం, వైఎస్‌ఆర్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవెన, వైఎస్‌ఆర్ వాహనమిత్ర, వైఎస్‌ఆర్ లా నేస్తం, వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం, వైఎస్‌ఆర్ రైతు భరోసా, వైఎస్‌ఆర్ జలకళ, వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ తదితర పథకాల పేర్లు మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలోనే సిఎంఒ కార్యాలయం జారీ చేయనున్నారు. వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును మళ్లీ పునరుద్ధరించనున్నారని సమాచారం.

విమల విద్యాలయాన్ని కొనసాగిస్తాం

- స్టీల్‌ప్లాంట్ యాజమాన్య ప్రతినిధుల హామీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉక్కునగరంలోని విశాఖ విమల విద్యాలయాన్ని తెరవాలంటూ తలపెట్టిన పోరాటం ఫలించింది. స్టీల్ యాజమాన్యం నిధులు సమకూర్చకపోవడంతో విమల విద్యాలయం గురువారం తెరుచుకోలేదు. ఈ నేపథ్యంలో సిపిఎం, సిఐటియు, ఇతర సంఘాల ఆధ్వర్యాన విద్యార్థుల తలిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పోరాటం చేస్తున్న నేతలకూ, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికీ, స్కూల్ నిర్వహిస్తున్న మిషనరీ సంస్థ ప్రతినిధులకూ మధ్య శుక్రవారం చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ స్కూల్ మూసివేయకుండా గతంలో మాదిరి కొనసాగించాలని, స్టీల్‌ప్లాంట్ గ్రాంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజులు పెంచకూడదని, అధ్యాపకులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలకు ప్లాంట్ యాజమాన్య ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. స్కూల్‌ను కొనసాగిస్తామని, ఫీజులు పెంచబోమని హామీ ఇచ్చారు. పర్మినెంట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి వారితో చర్చిస్తామని తెలిపారు. స్కూల్‌కి ఇచ్చే గ్రాంట్ విషయమై సిఎమ్‌డితో చర్చిస్తామని అన్నారు. స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్, చైతన్య కాలేజీ తదితర సంస్థలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని గంగారావు వారి దృష్టికి తీసుకెళ్లగా వాటిపైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చర్చల్లో ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డి.ఆదినారాయణ, ఎన్.రామారావు, ఎం రాజశేఖర్, లెనిన్, దీప్తి, తెలుగు యువత నాయకులు మొల్లి పెంటిరాజు, బిజెపి నాయకులు కరణం నర్సింగరావు పాల్గొన్నారు. విమల విద్యాలయం కొనసాగింపు కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉద్యోగులకు గంగారావు ధన్యవాదాలు తెలిపారు.

చర్చల్లో మాట్లాడుతున్న సిపిఎం కార్పొరేటర్ గంగారావు

రక్తదాతలను అభినందిస్తున్న డాక్టర్ సుధాకర్

ఉక్కు కోసం నాడు రక్త తర్పణం.. నేడు రక్తదానం

- డాక్టర్ పివి సుధాకర్

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం నాడు పలువురు రక్త తర్పణం చేశారని, నేడు అదే ప్లాంట్‌ను ప్రయివేటీకరణ బారి నుంచి కాపాడుకునేందుకు కార్మికులు రక్తదానం చేస్తున్నారని ఆంధ్ర మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్, ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ మెడికల్ డీన్ డాక్టర్ పివి.సుధాకర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఉక్కు నగరంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాక్షేత్రం (సిడబ్ల్యుసి-1)లో స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రక్తదానం చేద్దాం' పేరిట శుక్రవారం ఏడో వార్షిక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ అవతరించడానికి ఆనాడు 32 మంది ప్రాణత్యాగం చేశారని, ఆ పోరాట కాలంలో తమ కుటుంబ సభ్యులూ భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. నేడు ప్లాంట్‌ను ప్రయివేటీకరణ బారి నుంచి రక్షించుకునేందుకు ఏడు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ కార్మికులు ముందుకెళ్లడం అభినందనీయమని అన్నారు. ఉక్కు పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ జనరల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలలో రక్తదానంపై అవగాహన కల్పిస్తున్న స్టీల్ సిఐటియు కార్యకర్తలు ఆదర్శనీయులన్నారు. రక్తదాన శిబిరాన్ని సందర్శించిన వారిలో స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి అతుల్‌భట్, పలువురు డైరెక్టర్లు, సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ ఆసిఫ్ అహ్మద్, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, ఉక్కు కార్మిక సంఘాల నాయకులు, పలువురు స్టీల్‌ప్లాంట్ ఉన్నతాధికారులు ఉన్నారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి.దాస్, యు.రామస్వామి పాల్గొన్నారు.

సుందరయ్య సస్పెన్షన్ ఎత్తివేత పట్ల ఎస్‌డబ్ల్యుఎఫ్ హర్షం

- సంఘీభావంగా నిలిచిన సంఘాలకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఎన్నికల నిబంధనావళి పేరుతో ఆర్‌టిసి ఉద్యోగులపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయడం పట్ల ఎపిపిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగుల సమస్యలపై ఏలూరులో జరిగిన ఉద్యోగుల రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారనే కారణంతో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్యను అకారణంగా సస్పెండ్ చేశారని ఎస్‌డబ్ల్యుఎఫ్ పేర్కొంది. ఆయనతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 154 మంది ఆర్‌టిసి ఉద్యోగులను అకారణంగా సస్పెండ్ చేశారని తెలిపింది. ఈ అక్రమ సస్పెన్షన్‌లకు నిరసనగా ఎస్‌డబ్ల్యుఎఫ్ జరిపిన పోరాటానికి సంఘీభావం తెలిపిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు ఇతర ఉద్యోగ కార్మిక సంఘాలకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

డిప్యూటీ సిఎంగా పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

వారిలో సీనియర్లపై కేసులు నమోదు చేశారు. వీరిలో పవన్ కల్యాణ్, పొంగూరు నారాయణను గత ప్రభుత్వం ఎక్కువగా ఇబ్బంది పెట్టింది. కేసులు నమోదు చేసింది. గత ప్రభుత్వ హయాంలో చట్టసభలో గట్టిగా నిలబడిన వారిలో అచ్చెన్నాయుడుతోపాటు నిమ్మల రామానాయుడు, డోల బాలవీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాదు, గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు. హోమ్‌శాఖ మంత్రి వంగలపూడి అనితను సోషల్ మీడియాలో విపరీతంగా వ్యక్తిగత ట్రోల్‌కు గురయ్యారు. గత ఎన్నికల్లో వైసిపి తరుపున గెలిచి ముఖ్యమంత్రి తీరుతో విసిగిపోయి చివర్లో వైసిపిని వీడిన ఆనం రామనారాయణరెడ్డి, కొలుసు పార్థసారథి టిడిపిలో చేరి ఎమ్మెల్యేలుగా గెలిచారు. వారికీ మంత్రి పదవులు దక్కాయి.

మంత్రులు వారికి కేటాయించిన శాఖలు

1. నారాచంద్రబాబునాయుడు	ముఖ్యమంత్రి, సాధారణ పరిపాలన, లా అర్డ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, ఇతరులకు కేటాయించబడని శాఖలు.
2. కొణిదెల పవన్ కల్యాణ్	ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ
3. నారా లోకేష్	మావన వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్‌టిజి
4. కింజరాపు అచ్చెన్నాయుడు	వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ
5. కొల్లు రవీంద్ర	మైనింగ్, జియాలజీ, ఎక్సైజ్
6. నాదెండ్ల మనోహర్	పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు
7. పొంగూరు నారాయణ	మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి
8. వంగలపూడి అనిత	హోం, ప్రకృతి విపత్తులు
9. సత్యకుమార్‌యాదవ్	ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్యవిద్య
10. నిమ్మల రామానాయుడు	జలవనరుల విభాగం
11. నశ్యం మహ్మద్ ఫరూఖ్	లా అండ్ జస్టిస్, మైనారిటీ సంక్షేమం
12. ఆనం రామనారాయణరెడ్డి	దేవాదాయ
13. పయ్యావుల కేశవ్	ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్యపన్నులు, శాసనసభా వ్యవహారాలు
14. అనగాని సత్యప్రసాదు	రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు
15. కొలుసు పార్థసారథి	హౌసింగ్, సమాచార పౌర సంబంధాలు
16. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి	సాంఘిక సంక్షేమ, వికలాంగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, సచివాలయాలు, వలంటీర్లు
17. గొట్టిపాటి రవికుమార్	విద్యుత్
18. కందుల దుర్గేష్	పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ
19. గుమ్మడి సంధ్యారాణి	మహిళా, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం
20. బి.సి.జనార్ధనరెడ్డి	రోడ్లు భవనాలు, సదుపాయాలు, పెట్టుబడులు
21. టి.జి.భరత్	పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్
22. ఎస్.సవిత	బిసి సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం, హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్
23. వాసంశెట్టి సుభాష్	లేబర్, ఫ్యాక్టరీస్, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్
24. కొండపల్లి శ్రీనివాస్	ఎంఎస్‌ఎంఇ, సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ ఎంపవర్‌మెంట్ మరియు సంబంధాలు
25. మండిపల్లి రాంప్రసాదరెడ్డి	రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్

ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు పట్ల ఎపి రైతు సంఘం హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేయడాన్ని ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆహ్వానిస్తూ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రైతుల్లో తీవ్రమైన ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టులో రైతులకు మేలు చేసే అంశాల కంటే నష్టం కలిగించే అంశాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, గతేడాది రాష్ట్రంలో ఏర్పడ్డ కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు, పంటల పెట్టుబడుల కోసం ఆందోళనలో ఉన్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు పంట పెట్టుబడుల కోసం రైతులకు రూ.20 వేలు పంట పెట్టుబడి సహాయాన్ని రైతులకు అందించాలని, అవసరమైన మేరకు నాణ్యమైన విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా అందించి రైతులను ఆదుకోవాలని ఎపిరైతు సంఘం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఈతకు వెళ్లి.. ఇద్దరు విద్యార్థులు మృతి

ప్రజాశక్తి-దర్శి (ప్రకాశం జిల్లా)

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన ప్రకాశం జిల్లా దర్శిలో శుక్రవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దర్శి మండలం లంకోజినపల్లి పంచాయతీలోని లోదగిరి కాలనీకి చెందిన బొందల నవీన్ (16), కొనకనమిట్ల మండలం వద్దిమడుగు గ్రామానికి చెందిన వసంతపురం చందు (16) ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యనభ్యసించారు. గురువారం ఇద్దరూ బయటకు వెళ్లారు. తర్వాత వీరిద్దరూ కనిపించకపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గ్రామంలో అన్ని చోట్ల వెతికారు.

శుక్రవారం ఉదయం దర్శిలోని ఎన్‌ఎపి చెరువులో నీవన్, చందు మృతదేహాలు కనిపించాయి. ఇద్దరూ ఈతకు వెళ్లి మృతి చెంది ఉండవచ్చని ఎఎస్ఐ రాంబాబు తెలిపారు. విద్యార్థుల మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు అప్పగించినట్లు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొమ్మనాపల్లిలో డయేరియా విజృంభణ

- మహిళ మృతి
- మరో 40 మందికి అస్వస్థత
- ఆలస్యంగా వెలుగులోకి

బాధితుడిని పరామర్శిస్తున్న తుని ఎమ్మెల్యే యనమల దివ్య

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా తొండంగి మండలం కొమ్మనాపల్లి గ్రామంలో డయేరియా ప్రబలింది. గ్రామంలో 41 మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వారిలో ఒక మహిళ మృతి చెందారు. ఈ నెల 12న ఇద్దరు, 13న 13 మంది, 14న 26 మంది డయేరియా బారిన పడ్డారు. వీరిలో రెండు రోజుల క్రితం దొడ్డి నాగమణి (35) మృతి చెందారు. దీంతో, గ్రామస్తుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. డయేరియాకు కలుషిత తాగునీరే కారణమని వారు చెబుతున్నారు. తాగునీటి ట్యాంక్‌ను కొన్ని నెలల నుంచి శుభ్రం చేయలేదని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ పైపు లైన్లు పగిలిపోయానని, దీనివల్ల నీరు కలుషితం అవుతోందని తెలిపారు. వైద్య అధికారులు గ్రామంలోని సచివాలయంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 15 మందిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. మరికొంతమందికి ఇంటి వద్దనే చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో డిఎం అండ్ హెచ్ఒ జె.నరసింహనాయక్ పర్యటించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య క్యాంపులో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. డయేరియా ప్రబలడానికి కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంక్‌ను శుభ్రపర్చి తాగునీటిని క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి 50 ఇళ్లను ఒక ఎఎన్ఎం, ఒక ఆశా వర్కర్‌తో సర్వే చేస్తున్నామని డిఎం అండ్ హెచ్ఒ తెలిపారు. తాగునీటి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించామని చెప్పారు. డిప్యూటీ డిఎం హెచ్ఒ డాక్టర్ సరిత, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ పర్యవేక్షణలో వైద్యసేవలందిస్తున్నామన్నారు. అన్ని మందులూ అందుబాటులో ఉంచామని తెలిపారు. డయేరియా పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చేంతవరకూ వైద్య సేవలు కొనసాగించాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఈ గ్రామాన్ని సందర్శించి రోగులను పరామర్శించారు. డయేరియా బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, తాగునీరు కలుషితం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

లే ఆఫ్ ఎత్తేసే వరకు పోరాటం

- జిందాల్ జెఎసి నాయకుల ఆధ్వర్యాన పాదయాత్ర, రాస్తారోకో

అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి- కొత్తవలస (విజయనగరం)

జిందాల్ పరిశ్రమలో లే ఆఫ్ ఎత్తివేసి కార్మికులందరికీ భేషరతుగా పని కల్పించాలని జిందాల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. విజయనగరంలో జిందాల్ గేటు నుంచి నిమ్మలపాలెం, అడ్డుపాలెం, తుమ్మకాపల్లి మీదుగా కొత్తవలస జంక్షన్ వరకు జెఎసి ఆధ్వర్యాన శుక్రవారం కార్మికులు పాదయాత్ర చేశారు. అనంతరం కొత్తవలస అంబేద్కర్ జంక్షన్లో రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఫెర్రో ఎల్లాయిస్ వర్కర్స్ కో ఆర్డినేషన్ కమిటీ (సిఐటియు) రాష్ట్ర కన్వీనర్ టివి రమణ, వైఎస్ఆర్ టియుసి నాయకులు నెక్కల నాయుడుబాబు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొని, చివరికి జిందాల్ యాజమాన్యం బయటికి నెట్టిందన్నారు. కార్మికులు వేతనాలు, అలవెన్స్‌లు పెంచాలని కోరలేదని తెలిపారు. కంపెనీలో ముడిసరుకు కొరత సాకుగా చూపి, యాజమాన్యం కంపెనీని అర్ధాంతరంగా లే ఆఫ్ ప్రకటించడాన్ని తప్పుపట్టారు. విశాఖపట్నం డిసిఎల్, విజయనగరం ఎసిఎల్ వద్ద జరిగిన చర్చల్లో అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలు యాజమాన్యం పాటించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా జిందాల్ యాజమాన్యం దిగిరావాలని, లేని పక్షంలో ప్రజలను చైతన్య పరచి, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాడి అప్పారావు, నమ్మి చినబాబు, బాలిబోయిన ఈశ్వరరావు, బొట్ట రాము, టిఎన్‌టియుసి నాయకులు పిల్లా అప్పలరాజు, సలాది భీమయ్య, వైఎస్ఆర్ టియుసి నాయకుడు లగుడు వామాలు, భూసాల అప్పారావు, జిడి నాయుడు, బి వెంకటరావు కార్మికులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛను పెంపుపై ఎన్‌పిఆర్‌డి హర్షం

ప్రజాశక్తి - విజయవాడ

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛనును రూ.3000 నుంచి రూ.6000కు పెంచడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వికలాంగుల ఇతర సమస్యలనూ నూతన ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వికలాంగుల చట్టం - 2016ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళాభివృద్ధికి తోడ్పడాలి

- మంత్రి సవితతో వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి సవితకు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సూచించారు. మంత్రి పదవి చేపట్టిన తరువాత తొలిసారి టిడిపి కార్యాలయానికి వచ్చి వర్ల రామయ్యను ఆమె మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గురుతరమైన బాధ్యతను అప్పగించారని, మంత్రిగా రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని వర్ల కోరారు. మహిళలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని, మహిళా లోకానికి మంచి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్ పాల్గొన్నారు.

ఫారం-ఎ

బహిరంగ ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్‌సాల్వెన్సీ రిసొల్యూషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)

శ్రీ రవిచంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణ దాతలు శ్రద్ధవహించుట కొరకు

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటర్ పేరు	శ్రీ రవిచంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటర్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	28-04-2010
3.	ఇన్‌కార్పొరేటెడ్/ రిజిస్టర్డు చేసిన ఏదైతే కార్పొరేట్ డెటర్ క్రింది సంస్థ	కంపెనీల రిజిస్ట్రార్- విజయవాడ
4.	కార్పొరేట్ డెటర్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నం./ పరిమిత చెల్లింపుల గుర్తింపు నం.	U17120AP2010PTC068160
5.	కార్పొరేట్ డెటర్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిల్ ఆఫీసు (ఏవేని) యొక్క చిరునామా	ఫ్లాట్ నం.2, సాయి ప్రకాశ్ అపార్టుమెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్, 1వ లేన్, విద్యానగర్, గుంటూరు, ఆం.ప్ర. ఇండియా, 522007.
6.	ఇన్‌సాల్వెన్సీ రిసల్యూషన్ ప్రాసెస్ ప్రారంభపు అంచనా తేది	10.06.2024 (ఇమెయిల్ ద్వారా గౌరవ ఎన్‌సిఎల్‌టి వారి ఆదేశం స్వీకరణ తేది 12.06.2024)
7.	ఇన్‌సాల్వెన్సీ రిసల్యూషన్ ప్రాసెస్ ముగింపు అంచనా తేది	07.12.2024 (తేది 10.06.2024 నాటి గౌరవ ఎన్‌సిఎల్‌టి వారి ఆదేశం ఆధారంగా)
8.	ఇంటెరిమ్ రిసల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబరు	కల్వకోట వెంకట్ నర్సింగ రావు IBBI/IPA-001/IP/P-01361/2018-2019/12130 ఎఎఫ్ఎ వాలిడ్ తేది: 28.09.2024 వరకు
9.	బోర్డుతో రిజిస్టరైనట్లుగా ఇంటెరిమ్ రిసల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నం.103, బాలాజీ విశ్వం విహార్ అపార్టుమెంట్, మధురానగర్, రామంతాపూర్, హైదరాబాద్-500 013, టి.ఎస్. మొబైల్: 9550142087, ఇ-మెయిల్: kvnrassociates@gmail.com
10.	ఇంటెరిమ్ రిసల్యూషన్ ప్రొఫెషనల్ తో సంప్రదించుట కొరకు వినియోగించు చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నం.103, బాలాజీ విశ్వం విహార్ అపార్టుమెంట్, మధురానగర్, రామంతాపూర్, హైదరాబాద్-500 013, టి.ఎస్. మొబైల్: 9550142087, ఇ-మెయిల్: cirp.sriravichandratextiles@gmail.com
11.	క్లెయింలను దాఖలుచేయుట కొరకు చివరి తేది	26-06-2024
12.	ఇటెరిం రిసల్యూషన్ ప్రొఫెషనల్ ద్వారా అసెర్టైన్డ్, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రింద ఏదేని రుణదాతల తరగతులు	కార్పొరేట్ డెటర్ యొక్క ఖాతా పుస్తకాల ప్రాతిపదికన గుర్తించబడుతుంది.
13.	ఒక తరగిలో రుణధాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	ప్రస్తుతం వర్తించబడదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు అందుబాటులో:	వెబ్‌లింక్: https://ibbi.gov.in/home/downloads భౌతిక చిరునామా: వర్తించబడదు.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, వారు (ఆర్డర్ తేది 12.06.2024న స్వీకరించబడిన ప్రాతిపదికన) ఆధారంగా 10.06.2024న శ్రీ రవిచంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఒక కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిసల్యూషన్ ప్రాసెస్ ప్రారంభించవలసిదిగా ఆదేశించడమైనది.

శ్రీ రవిచంద్ర టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణధాతలును ఎంట్రి నం.10 పై పేర్కొన్న చిరునామా వద్ద ఇంటెరిం రిసొల్యూషన్ ప్రొఫెషనల్‌కు 26.06.2024న లేదా ముందుగా రుజువుతో వారి క్లెయింలను దాఖలుచేయవలసిందిగా ఇందుమూలంగా కోరబడుచున్నది.

ఆర్థిక రుణధాతలు రుజువుతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా మాత్రమే దాఖలుచేయవలెను. ఇతర రుణధాతలందరూ స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా రుజువుతో క్లెయింలను దాఖలుచేయవచ్చును.

ఎంట్రీ నం.12 పై జాబితాగా ఒక తరగతికి చెందిన ఆర్థిక రుణధాత, ఫారం సిఎలో తరగతిలో తరగతి (ప్రత్యేక తరగతి) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు ఎంట్రీ నం.13 పై జాబితాగా ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ తోసహా వారి నుండి అధీకృత ప్రతినిధికి దాని అవకాశం సూచించవలెను.

అబద్ధపు లేదా తప్పు త్రోవ పట్టించు రుజువులు దాఖలుచేసినట్లైతే, జరిమానాకు బాధ్యులగుదురు.

ఇంటెరిం రిసల్యూషన్ ప్రొఫెషల్ పేరు& సంతకం
సం/- వెంకట్ నర్సింగ రావు కల్వకోట
IBBI/IPA-001/IP/P-01361/2018-2019/12130
తేది& ప్రదేశం: 15.06.2024, హైదరాబాద్.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

పర్స సత్యనారాయణ శతజయంతి, ప్రపంచ రక్తదాన దినోత్సవంలో వక్తలు

గూడురులో సిఐటియు కార్యాలయంలో రక్తదానం చేస్తున్న ఆటో కార్మికుడు

ప్రజాశక్తి-యంత్రాంగం

పర్స సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల ముగింపు, ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పలు జిల్లాల్లో శుక్రవారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రక్తదానం.. ప్రాణదానంతో సమానమని తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు మాత్రమే కాకుండా సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కెజి గోవిందరెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. నంద్యాలలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ, ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ లింగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. విజయనగరం రోటరీ బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలు రంగాలకు చెందిన కార్మికులు రక్తదానం చేశారు. సిఐటియు, మెడికల్ రిప్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ బి.గౌరీశంకర్, కార్మిక శాఖ అధికారి ఎన్.సుబ్రమణ్యం, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

తిరుపతిలో 38 మంది, సత్యవేడు, శ్రీకాళహస్తిల్లో 12, గూడూరులో 10, సూళ్లూరుపేట, నాయుడుపేటల్లో 25 మంది కలిపి మొత్తం 85 మంది రక్తదానం చేశారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో స్విమ్స్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టరేట్, మున్సిపల్ ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు వంద మందికిపైగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఎన్‌టిఆర్ భరోసాగా పేరు మార్పు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం (సామాజిక భద్రత పెన్షన్) పేరు ఇకపై ఎన్‌టిఆర్ భరోసాగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్‌శాఖ జిఓ నెంబరు 43ని శుక్రవారం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీలకు పంపిణీ చేస్తున్న పింఛన్ల మొత్తం అమౌంటును ప్రభుత్వం అమాంతం పెంచింది.

సామాజిక భద్రత పెన్షన్‌లు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారు. పెన్షన్ పెంపు ఏప్రిల్ నుంచి అని ప్రభుత్వం పేర్కొనడంతో ఆ మూడు నెలల కాలానికి నెలకు రూ.వెయ్యి చొప్పున కలిపి జులై ఒకటిన ఒక్కొక్కరికి రూ.7 వేలు అందించనున్నారు. పింఛన్ పెంపు వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, చర్మకారులు మత్స్యకారులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్స్, డప్పు కళాకారులు, హెచ్ఐవి బాధితులు, కళాకారులకు ఈ పెంపు వర్తించనుంది. అదే విధంగా వికలాంగులకు ఇప్పటి వరకు ఇస్తున్న రూ.3 వేల పెన్షన్‌ను ఒకేసారి రూ.6 వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన వారికి, వీల్ ఛైర్‌లో ఉన్నవారికి అందే రూ.5 వేల పింఛన్‌ను రూ.15 వేలకు పెంచారు. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధి గ్రస్తులకు పింఛన్ కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.5 వేలను రూ.10 వేలకు పెంచారు. కుష్టు కారణంగా వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేల పింఛన్ ప్రభుత్వం ఇవ్వనుంది.

న్యాయస్థానంలో తేల్చుకుంటా

- మాజీ ఎమ్మెల్సీ రఘురాజు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తన భార్య పార్టీ మారారన్న పేరుతో ఎమ్మెల్సీ పదవి నుంచి తనను సస్పెండ్ చేయడం అన్యాయమని మాజీ ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు అన్నారు. దీనిపై న్యాయస్థానంలో తేల్చుకుంటానని చెప్పారు. శుక్రవారం ఓ హోటల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డానని చెప్పి ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయడం సరికాదన్నారు. తాను వైసిపిలోనే ఉన్నానని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడలేదని చెప్పారు. పార్టీ నాయకత్వం అడిగిన దానికి సమాధానం చెప్పానని, అయినా సస్పెండ్ చేయడం తగదన్నారు. పార్టీ ఎటువంటి సమాచారమూ ఇవ్వకపోవడంతో ఎన్నికల ప్రచారంలో తాను పాల్గొనలేదని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

చేనేతల అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర మంత్రికి మంత్రి సత్యకుమార్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ధర్మవరాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యంగా చేనేతల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర టెక్స్‌టైల్స్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌ను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సత్యకుమార్ యాదవ్‌ను కేంద్ర మంత్రి శుక్రవారం ఫోన్‌లో అభినందించారు.

ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో చేనేతలు తనపై ఎంతో నమ్మకంతో అండగా నిలిచి తనను గెలిపించారన్నారు. ధర్మవరంలో మార్కెటింగ్ వ్యవస్థ, టెక్స్‌టైల్స్ పార్కు, మెగా క్లస్టర్ మంజూరు చేసి, పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారిని దర్శించుకున్న ఎంఎల్ఎ రఘురామ కృష్ణంరాజు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని శుక్రవారం ఉదయం పలువురు ప్రముఖులు విఐపి విరామ దర్శన సమయంలో దర్శించుకున్నారు. వారిలో ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యేలు రఘురామ కృష్ణంరాజు, కూన రవికుమార్, తెలంగాణ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రాష్ట్రానికి చెందిన ఎంపి, ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి భారీ విజయం సాధించడంతో శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నామని, నూతన పరిపాలనలో ఆర్థిక ఇబ్బందులన్నీ తొలగిపోవాలని అన్నారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ ఎపిలో ఐదేళ్ల రాక్షస పాలనపోయి రామరాజ్యం వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో పరదాల పాలన పోయిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. 56 వేల మంది పింఛనుదారులకు 4 వేల పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. ఇరు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు.

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	74300408	తిన్నలూరి హరికృష్ణ	19-06-23	57000	0189-గుంటూరు	25-06-2024 3.30 PM
2	74256267	గుబ్బల సతీష్	05-06-23	129300	0426-కాకినాడ	25-06-2024 3.30 PM
3	74381138	రహమతుల్లా MD	19-07-23	270000	0742-కర్నూలు	24-06-2024 3.30 PM
4	74041364	గోడి రవికుమార్ రెడ్డి	07-03-23	194000	0742-కర్నూలు	24-06-2024 3.30 PM
5	74540064	అత్తర్ మహమ్మద్ ఫరూక్	16-09-23	297000	0995-నంద్యాల	25-06-2024 3.30 PM
6	74053077	వెంకటనాగరాజు చుక్కబొట్ల	14-03-23	23000	1034-నరసరావుపేట	26-06-2024 3.30 PM
7	73594926	గోటూరు వెంకటశివ	01-07-22	24000	1243-డాబా గార్డెన్ - వైజాగ్	24-06-2024 3.30 PM
8	74103112	భోగతి సాయి ప్రత్యూష	06-04-23	205000	1622-తాడిపత్రి	24-06-2024 3.30 PM
9	74033628	షేక్ హుస్సేన్	03-03-23	235000	1624-పిడుగురాళ్ల	24-06-2024 3.30 PM
10	74018473	వరికల్లు నాగ తేజస్వి	24-02-23	162000	1624-పిడుగురాళ్ల	24-06-2024 3.30 PM
11	74112859	షేక్ హుస్సేన్	11-04-23	118000	1624-పిడుగురాళ్ల	24-06-2024 3.30 PM
12	74146921	అంబవరం ప్రతాప్ రెడ్డి (నామినీ - పి వి లక్ష్మీదేవి)	26-04-23	214500	2275-బద్వేల్	24-06-2024 3.30 PM
13	74062929	పి బాబు	17-03-23	32500	2384-పుత్తూరు	25-06-2024 3.30 PM
14	73846454	గంగుల రాజేష్	03-12-22	230000	2389-తుని	25-06-2024 3.30 PM
15	73408302	కాంతవరపు కోటేశ్వరరావు	07-02-22	134000	2397-సత్తెనపల్లి	26-06-2024 3.30 PM
16	74155060	షేక్ అయాషా	29-04-23	24400	2477-తెనాలి	26-06-2024 3.30 PM
17	74091283	కోణంకి కిషోర్	30-03-23	70000	2513-కావలి	26-06-2024 3.30 PM
18	74515439	శ్రీవత్సం మురళి (నామినీ SM పద్మావతి)	07-09-23	90000	2703-KT రోడ్డు-తిరుపతి	24-06-2024 3.30 PM
19	74601911	ఇంగిలాల శామ్యూల్	11-10-23	83000	2703-KT రోడ్డు-తిరుపతి	24-06-2024 3.30 PM
20	75054128	రవికాంత్ వి.వి.ఎస్	29-02-24	116100	2813-గాజువాక- వైజాగ్	24-06-2024 3.30 PM
21	73599493	శారద మాలి	04-07-22	60000	2813-గాజువాక- వైజాగ్	24-06-2024 3.30 PM
22	74218553	అమిత్ కుమార్	23-05-23	19976	2813-గాజువాక- వైజాగ్	24-06-2024 3.30 PM
23	73923965	రాజమండ్రి హనుమంతు	10-01-23	18000	2813-గాజువాక- వైజాగ్	24-06-2024 3.30 PM
24	74877583	మన్నవ లతవేణి (నామినీ-పరిపూర్ణానంద స్వామి)	02-02-24	500000	3034-జంగారెడ్డిగూడెం	24-06-2024 3.30 PM
25	74063261	పెరుమాళ్ల మురళి	17-03-23	75000	3297-అద్దంకి	25-06-2024 3.30 PM
26	74866321	హరీష్ జి	29-01-24	62000	3347-పలమనేరు	25-06-2024 3.30 PM
27	74056545	ఎస్ విజయ భాస్కర్	15-03-23	26700	3347-పలమనేరు	25-06-2024 3.30 PM
28	74283819	సి జీవగన్	14-06-23	182000	3955-టాడా	26-06-2024 3.30 PM
29	74038287	కొసరాజు శ్రీనివాసరావు	06-03-23	20500	4891-పోరంకి-విజయవాడ	24-06-2024 3.30 PM
30	74252520	గుబ్బల సతీష్	03-06-23	77800	6333-అశోక్ నగర్ కాకినాడ	25-06-2024 3.30 PM
31	74503699	దంపెట్ల సమర సాయి	04-09-23	163000	6507-జమ్మలమడుగు	25-06-2024 3.30 PM
32	74035668	దువ్వు సరోజిని	04-03-23	45500	7051-చీపురుపల్లి	26-06-2024 3.30 PM
33	75008370	జాడా వినోద్‌కుమార్	12-02-24	240000	7333-ఆమదాలవలస	25-06-2024 3.30 PM
34	74556924	అరుగుల మేరీ సునీలత	25-09-23	579000	7369-RK బీచ్-వైజాగ్	24-06-2024 3.30 PM
35	74054535	బొత్రా రామ్మోహన్‌రెడ్డి	14-03-23	24000	7382-విద్యా నగర్-గుంటూరు	25-06-2024 3.30 PM
36	75044193	తన్నీరు శ్రీహరి	26-02-24	445000	8202-అరండల్‌పేట -గుంటూరు	25-06-2024 3.30 PM
37	74032872	ఏటుకూరి సారి కుమార్	03-03-23	19000	8202-అరండల్‌పేట-గుంటూరు	25-06-2024 3.30 PM
38	75062714	సుసర్ల రవిప్రకాష్	04-03-24	101000	8219-మోరంపూడి జెఎన్ రాజమండ్రి	26-06-2024 3.30 PM
39	74576289	మందకుర్తి భాస్కరరావు	03-10-23	17000	9292-అచ్యుతాపురం	24-06-2024 3.30 PM
40	74594204	గణాచారి సునీల్ కుమార్	09-10-23	86700	9396-నూనెపల్లి	25-06-2024 3.30 PM
41	74385620	శివాల శివరామక్రిష్	20-07-23	25000	9604-పెందుర్తి	25-06-2024 3.30 PM
42	73792062	ఎ తులసి	05-11-22	82100	9614-రేణిగుంట రోడ్-తిరుపతి	24-06-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-06-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

వలస కార్మిక విషాదం!

బుధవారం తెల్లవారుజామున కువైట్ లోని ఒక అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 50 మంది వలస కార్మికుల మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం. వారిలో ముగ్గురు రాష్ట్ర వాసులతో సహా 45 మంది భారతీయులు కావడం మరింత విషాదకరం. కువైట్‌లోని మంగాఫ్ ప్రాంతంలోని ఆరు అంతస్తుల భవనంలో చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో గాఢ నిద్రలో ఉండగానే 43 మంది మంటల్లో సజీవ దహనమవ్వగా మరో ఏడుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడ్డ మరో 50 మందిలో ఎంతమంది ఏమవుతారో ఎవరికీ తెలియని పరిస్థితి. దినదిన గండమే! మృతదేహాలు గుర్తు పట్టలేని విధంగా వున్నందున డిఎన్‌ఎ పరీక్షలు నిర్వహించి మరణించినవారిని గుర్తిస్తున్నారు. ఆ భవనంలో సుమారు 200 మంది నివాసం ఉంటున్నారు. కువైట్‌లో అతి పెద్ద భవన నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఎన్‌బిటిసి గ్రూపు (యజమాని భారతీయుడే) ఈ భవనాన్ని అద్దెకు తీసుకుని వలస కార్మికులకు అందులో వసతి కల్పించింది. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి అందులో జనం నివసిస్తున్నారనీ, అసలు ఆ భవనం ఫైర్ సేఫ్టీ నియమాలకు అనుగుణంగా లేదనీ అధికారులు ఇప్పుడు చెబుతున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన భవన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని గంభీర ప్రకటనలు చేస్తున్నారు. ఇన్నాళ్లూ ఏం చేశారు? అంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా? చిన్న తప్పునకైనా తీవ్రమైన శిక్షలుంటాయని చెప్పబడే గల్ఫ్‌లోనూ పెద్ద తేడా లేదు. ఏది ఏమైనా పోయిన ప్రాణాలను ఎవరూ వెనక్కు తేలేరు కదా! ఆయా కుటుంబాల బాధామయ పరిస్థితి వర్ణనాతీతం.

ప్రమాదంలో గాయపడిన భారతీయులకు అందుతున్న సహాయాన్ని పర్యవేక్షించడానికి, మృతదేహాలను త్వరగా స్వదేశానికి రప్పించడానికి విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ కువైట్ వెళ్లారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరపున మరణించిన వారి కుటుంబాలకు సాయం చేయడానికై కువైట్‌కు బయలుదేరిన వీణా జార్జికి కేంద్ర ప్రభుత్వం పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడం దురదృష్టకరం. దీంతో ఆమె ఎయిర్‌పోర్టు నుండి వెనుతిరగాల్సివచ్చింది. గురువారం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులపై సమీక్షించారు. గ్లోబల్ కాంటాక్ట్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు. మృతి చెందినవారి కుటుంబాలకు, గాయపడిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు కొన్ని సంస్థలు, దాతృత్వం కలిగినవారూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

కోటి మందికి పైగా భారతీయ వలస కార్మికులు గల్ఫ్‌లో జీవిస్తున్నారు. కువైట్ జనాభాలో భారతీయులు 21 శాతం (10 లక్షలు), దాని శ్రామిక శక్తిలో 30 శాతం (సుమారు తొమ్మిది లక్షలు)గా ఉంటారు. అభివృద్ధి చెందిన సంపన్న దేశాలకూ నిపుణులుగా వెళ్తున్నవారి సంఖ్య కూడా ఎక్కువే. వివిధ దేశాల్లో శ్రామికులుగా ఆ దేశాల అభివృద్ధిలోనూ మనవారి పాత్ర చాలా ముఖ్యమైనదే! ఏటా పది వేల కోట్ల డాలర్లు (సుమారు 8.4 లక్షల కోట్ల రూపాయలు) మన దేశానికి విదేశాల నుండి రెమిటెన్సెస్ రూపంలో చేరుతున్నది. ప్రపంచంలోనే ఇది అత్యధికం. లక్షల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్న వలస కార్మికుల భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టడంలేదు. వారి ఉద్యోగ భద్రత, వేతనాల చెల్లింపు, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాల్లో ఆయా ప్రభుత్వాలు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు భరోసా ఇచ్చే పరిస్థితి లేదు. అలాగే అక్కడి భారత రాయబార కార్యాలయాలు కూడా వారి సంక్షేమం, భద్రతకు సంబంధించిన పర్యవేక్షణ స్వల్పంగానే ఉంటోంది. మొత్తంగా చూస్తే గరిష్ట లాభాలు (ప్రాఫిట్ మాగ్జిమైజేషన్) పోగేసుకోవడానికి బడా కార్పొరేట్లు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వలస కార్మికులు సమిధలవుతున్నారు. ప్రమాదాల్లోనో లేక సహజంగానే మరణించినా వారిని చివరిసారి చూసుకునే అవకాశం కూడా దక్కని దుస్థితి కలుగుతోంది. ఈ అనుభవం తరువాతనైనా భారత ప్రభుత్వం వలస కార్మికుల భద్రత పట్ల పటిష్ట చర్యలు చేపట్టాలి. అందునా శారీరక శ్రమ చేసే సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికుల విషయంలో మరింత శ్రద్ధ వహించాలి. ఏ దేశంలోనైనా నివసిస్తున్న వారందరి సంక్షేమం, భద్రత అక్కడి ప్రభుత్వానిదే. ఆ బాధ్యత తప్పక నిర్వహించాలి.

సందర్భం

నేడు శ్రీశ్రీ వర్ధంతి



కన్నీళ్లు కారిస్తే కాదు...
చెమట చుక్క చిందిస్తేనే
చరిత్ర రాయగలవని తెలుసుకో.
- శ్రీశ్రీ

జననం : 30.4.1910
మరణం : 15.6.1983

దక్షిణాదిన బిజెపి విస్తరణను అడ్డుకోవాలి

వ్యాఖ్య

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు చూస్తే మొత్తంమీద బిజెపికి ఎదురుదెబ్బ తగిలిందని నిస్సందేహంగా చెప్పొచ్చు. అది కేవలం 240 స్థానాలు మాత్రమే తెచ్చుకోగలిగింది. 2014, 2019 ఎన్నికలలో వచ్చిన ఫలితాలను చేరుకోలేకపోయింది. నరేంద్ర మోడీ ఇప్పుడు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) మిశ్రమ ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సిన స్థితి. మెజార్టీ కోసం తెలుగుదేశం, జనతా దళ్ (యునైటెడ్) వంటి పార్టీలపై ఆధారపడవలసిన స్థితి. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి తీవ్రంగా నష్టపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలోనూ దెబ్బతిన్నది. ఏమైనా ఫలితాలను అంచనా వేసేప్పుడు బిజెపి కొత్తగా లబ్ధి పొందిన విషయాన్ని కూడా విస్మరించకూడదు. ఒడిషాలో బిజెపి మున్నెన్నడూ లేని విజయాలు సాధించింది. 21 లోక్‌సభ స్థానాలలో 20 తెచ్చుకోవడమే గాక మొట్టమొదటి సారిగా శాసనసభ లోనూ సంపూర్ణమైన ఆధిక్యత సాధించింది. దక్షిణ భారత రాష్ట్రాలలో బిజెపి క్రమానుగతంగా ముందుకుపోతున్న స్థితి ప్రత్యేకంగా ఆందోళన చెందాల్సిన అంశం.

సీట్ల వారీగా చూసినప్పుడు బిజెపి ఈ ప్రాంతంలో పెద్ద పురోగతి సాధించినట్టు కనిపించకపోవచ్చు. ఎందుకంటే అయిదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి దానికి 2019లో 29 సీట్లు వస్తే ఇప్పుడు 2024 లోనూ ఆ సంఖ్య పెరిగింది లేదు. కానీ రాష్ట్రాల వారీ పరిస్థితులు, ఓట్ల వాటా బాగా లోతుగా విశ్లేషిస్తే ఒక్కో రాష్ట్రంలో ఓట్ల వాటా పెంచుకోవడంలో అది లాభపడిన తీరు భిన్నంగా కనిపిస్తుంది.

> **సీట్ల వారీగా చూసినప్పుడు బిజెపి ఈ ప్రాంతంలో పెద్ద పురోగతి సాధించినట్టు కనిపించకపోవచ్చు. ఎందుకంటే అయిదు దక్షిణాది రాష్ట్రాలలో కలిపి దానికి 2019లో 29 సీట్లు వస్తే ఇప్పుడు 2024 లోనూ ఆ సంఖ్య పెరిగింది లేదు. కానీ రాష్ట్రాల వారీ పరిస్థితులు, ఓట్ల వాటా బాగా లోతుగా విశ్లేషిస్తే ఒక్కో రాష్ట్రంలో ఓట్ల వాటా పెంచుకోవడంలో అది లాభపడిన తీరు భిన్నంగా కనిపిస్తుంది.**

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

రాష్ట్రాలలో ఫలితాల తీరు

తెలంగాణలో బిజెపికి 2019లో నాలుగు సీట్లు, 19.45 శాతం ఓట్లు రాగా 2024 ఎన్నికలలో ఆ సంఖ్య రెట్టింపై 8 సీట్లు గెలవగలిగింది. ఓట్ల వాటా కూడా గణనీయంగా 35.19 శాతానికి పెరిగింది. బిఆర్‌ఎస్ ఓట్ల వాటా దారుణంగా పడిపోవడం బిజెపికే మేలు చేసింది. కర్ణాటకను తీసుకుంటే బిజెపికి కొంత బలం పోగొట్టుకున్నది. 2019 ఎన్నికలలో అది 25 సీట్లు 51.38 శాతం ఓట్లు తెచ్చుకుంటే ఇప్పుడు 17 సీట్లకు పరిమితమై 46.09 శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకోగలిగింది. అయితే జత కలిసిన జనతాదళ్ (ఎస్) 5.64 శాతం ఓట్లు తెచ్చుకోవడంతో మొత్తం ఎన్‌డిఎ ఓట్ల శాతం 51.73గా వుంది. ఈ కలయిక వల్ల సీట్ల తగ్గుదలను కూడా నిలవరించగలిగింది. ఇక కేరళలోనైతే బిజెపి త్రిసూర్ సీటు గెలిచి మొదటిసారి ఒక లోక్‌సభ స్థానం పొందగలిగింది. ఓట్లలో దాని వాటా కూడా 2019లో 12.9 శాతం వుంటే ఇప్పుడు 16.67 శాతానికి పెరిగింది. మొత్తం ఎన్‌డిఎ వాటా 19.2 శాతానికి అంటే కేరళలో ఎన్నడూ రానంత అధికంగా పెరిగింది. ఈ ఫలితం ఇస్తున్న హెచ్చరికను వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంది.

తమిళనాడులో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నో గొప్పలు చెప్పుకున్నప్పటికీ బిజెపి ఒక్క సీటు కూడా తెచ్చుకోలేకపోయింది. 2019లో అన్నాడిఎంకెతో కలసి పోటీ చేసిన ఆ పార్టీ ఈ సారి పిఎంకె వంటి కొన్ని చిన్న పార్టీలతో అన్నాడిఎంకె చీలిక వర్గాలతో కలసి విడిగా పోటీ చేసింది. 2019లో అయిదు సీట్లకు పోటీ చేసిన బిజెపి ఓట్ల శాతం 3.66 శాతం అయితే ఇప్పుడు 11.24 శాతానికి పెరిగింది. పది నియోజక వర్గాలలో బిజెపి రెండవ స్థానంలో రావడం గమనించవలసి వుంది. అంటే కొన్ని సీట్లలో అది ఎఐడిఎంకె ఓట్లను తెచ్చుకోగలిగిందని అర్థమవుతుంది. ఇక బిజెపి చాలా బలహీనంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పొత్తు వల్ల లాభపడింది. 2019లో కేవలం 0.96 శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్న ఆ పార్టీ ఇప్పుడు మూడు పార్లమెంటు సీట్లు, 11.29 శాతం ఓట్లు తెచ్చుకోగలిగింది. 2024లో దానికి ఓట్ల పరంగా 2.83 శాతంతో తక్కువగానే తెచ్చుకున్న ఎనిమిది అసెంబ్లీ సీట్లు పొందగలిగింది. చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఆ పార్టీ మంత్రి చేరారు. టిడిపి భుజం పైకెక్కి బిజెపి విస్తరించాలని ఆశపడుతున్నది.

విస్తరణను నిరోధించాలి

అయిదు దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి సాధించిన ఫలితాలపై ఈ క్లుప్త చిత్రం ఒక విషయం వెల్లడిస్తున్నది. గతంలో అది కర్ణాటకలో రెండు దశాబ్దాల కిందటే బిజెపి బలమైన పునాది ఏర్పర్చుకుంది. మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో కూడా నెమ్మదిగా అప్పుడప్పుడూ ఆగుతూనైనా బిజెపి ముందుకు సాగుతున్నది. దీన్నిబట్టి స్పష్టమయ్యేదేమంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కూటమి తాము పోగొట్టుకున్న జాగాలను మళ్లీ కొత్తగా సమకూర్చుకోగల సత్తా పోగొట్టుకోలేదు.

మోడీ నాయకత్వంలో కొత్త మంత్రివర్గం కూర్పును బట్టి చూస్తే హోం, రక్షణ, ఆర్థికం, విదేశీ వ్యవహారాలతో పాటు కీలక శాఖలన్నీ బిజెపినే అట్టిపెట్టుకుంది. అటు ప్రభుత్వ యంత్రాంగం ద్వారానూ ఇటు తమ సంస్థాగత వనరులతోనూ బిజెపి ఆరెస్సెస్ కూటమి తన పట్టు విస్తరించుకోవడానికి, పెంచుకోవడానికి పని చేస్తుంది. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు అఖిల భారత స్థాయిలోనూ రాష్ట్రాల వారీగానూ హిందూత్వ భావజాలాన్ని, రాజకీయ కార్యకలాపాలను నిరోధించడానికి తగిన విధానాలు, పద్ధతులు రూపొందించుకోవలసి వుంటుంది.

> **మోడీ నాయకత్వంలో కొత్త మంత్రివర్గం కూర్పును బట్టి చూస్తే హోం, రక్షణ, ఆర్థికం, విదేశీ వ్యవహారాలతో పాటు కీలక శాఖలన్నీ బిజెపినే అట్టిపెట్టుకుంది. అటు ప్రభుత్వ యంత్రాంగం ద్వారానూ ఇటు తమ సంస్థాగత వనరులతోనూ బిజెపి ఆరెస్సెస్ కూటమి తన పట్టు విస్తరించుకోవడానికి, పెంచుకోవడానికి పని చేస్తుంది. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు అఖిల భారత స్థాయిలోనూ రాష్ట్రాల వారీగానూ హిందూత్వ భావజాలాన్ని, రాజకీయ కార్యకలాపాలను నిరోధించడానికి తగిన విధానాలు, పద్ధతులు రూపొందించుకోవలసి వుంటుంది.**

(జూన్12 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

అవకతవకల నీట్ - దేశ భవితపై వేటు

దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష, ఆశావహ విద్యార్థులకు వేటుగా మారడం కడు శోచనీయం. అవకతవకల విధానంగా మారి, లక్షలాది విద్యార్థుల భవితను డోలాయమానంలో పడవెయ్యడం ఖండనీయం. ఈ దుస్థితికి కేంద్రం బాధ్యత వహించాలి. ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్య కళాశాలల్లో ప్రవేశానికై ఈ పరీక్ష రాస్తుంటారు. ఒక సీటు పొందడానికి పాతిక మంది పోటీ పడుతుంటారు. వారి కుటుంబాలు ఈ పరీక్షకు సన్నద్ధం చెయ్యడం కోసం లక్షల రూపాయల్ని వెచ్చిస్తుంటారు. వైద్య విద్య అభ్యసించడం అన్నది మెజారిటీ విద్యార్థుల, వారి తల్లిదండ్రుల కల. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఈ పరీక్ష స్థాయికి తమ పిల్లలు చేరడానికే అప్పులపాలవుతుంటారు. ఇంకోవైపు కోచింగ్ సెంటర్లలో విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి. ఆత్మహత్యల దాకా వెళ్ళే పరిస్థితి. ఇంతమంది ప్రతిష్టాత్మకంగా భావించే, ఇంత పోటీ ఉన్న ఈ ప్రవేశ పరీక్షను కేంద్రం ఎంత పకడ్బందీగా జరపాలి? అర్హులైన విద్యార్థులు నష్టపోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి? దురదృష్టం. ఆ రకమైన నిబద్ధత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇరవై నాలుగు లక్షల మంది విద్యార్థులు లక్ష పైబడి ఉన్న సీట్ల కోసం ఈ ఏడు నీట్ రాశారు. అందులో ఒకే సెంటర్‌లో ఎనిమిది మందికి వంద శాతం మార్కులు వచ్చాయి. ఒకే సెంటర్‌లో సీరియల్‌గా నెంబర్లు ఉన్న ఆరుగురికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. కొంతమందికి ఎలా చూసినా వీలుకాని మార్కులు-అంటే అయితే రెండు లేదా నాలుగు రావాల్సిన చోట మూడు రావడం లాగా అన్నమాట - వచ్చాయి. వీటిపై కోర్టుకి వెళ్తే, ప్రభుత్వం సమాధానం ఏమిటంటే కొన్ని చోట్ల గ్రేస్ మార్కులు కలపాల్సి వచ్చింది. అలా కలిసిన వారు 1563 మంది. వారి గ్రేస్ మార్కులు తీసివేసి లెక్కిస్తాం, కావాలంటే మరలా వారికి వెంటనే పరీక్ష పెట్టి అవకాశం కల్పిస్తాం. ఎంత అన్యాయం! కోర్టుకి వెళ్ళలేక పోయిన విద్యార్థుల సంగతి ఏమిటి? న్యాయంగా రావాల్సిన ర్యాంక్ తారుమారై నష్టపోయిన వారు వేలల్లో ఉండే అవకాశం లేదా? ఇంత అవకతవకలతో నిర్వహించే వారికి పడాల్సిన శిక్ష ఏమిటి? లక్షలాది విద్యార్థుల, వారి కుటుంబాల భవిష్యత్‌తో అలసత్వంతోనో, అవినీతి వల్లనో ఆడుకొనే అవకాశం ఎవరికీ ఉండకూడదు. ఇది దేశ గౌరవాన్ని భంగపరిచే ఉదంతం. న్యాయస్థానం తీర్పు, జరిగిన తీవ్ర అన్యాయాన్ని సరిదిద్దుతుందని ఆశ. ప్రభుత్వం ఇలాంటి తప్పిదాలు జరగకుండా శ్రద్ధ చూపాలని, పటిష్ట విధానాన్ని పాటించాలని ఆకాంక్ష.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ.

అప్రెంటిస్ విధానం వద్దు

గత ప్రభుత్వం 6100 బోధనా స్థానాల కోసం జారీ చేసిన ఎ.పి డిఎస్సీ నోటిఫికేషన్-2024లో చాలా లోపాలు ఉన్నాయి. ఈ నిర్ణయాలు నిరుద్యోగుల్లో గణనీయమైన ఆందోళనలు కలిగించాయి. తక్కువ పోస్టులతో టీచర్స్ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల బోధన, శిక్షణ కాలంలో కేవలం నామమాత్రపు భృతిని మాత్రమే పొందేలా గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల వలన అనేకమంది నిరుద్యోగుల ఆశయాలకు అన్యాయం జరిగింది. అనేక ఉపాధ్యాయ ఉద్యమాలు, పోరాటాలు ద్వారా సాధించుకున్న హక్కు ఈ "అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయడం". ఈ విషయాన్ని విస్మరించిన గత ప్రభుత్వం టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో అప్రెంటిస్ విధానాన్ని తెర మీదకు తెచ్చి షాక్ ఇచ్చింది. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఈ షరతులను పున:సమీక్షించి, గత నోటిఫికేషన్ అప్రెంటిస్ నిబంధనలను రద్దు చేసి, ఈ అభ్యర్థుల గౌరవాన్ని, హక్కులను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉంది. అంతేకాకుండా, మెగా డిఎస్సీ ద్వారా ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడాలి. మాతృభాషలోనే బోధన ద్వారా ప్రాథమిక విద్యారంగాన్ని బలపరచాలి. ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూళ్లలో ప్రిన్సిపాళ్ల పాత్ర విస్తృత అనుభవం, నైపుణ్యాలను డిమాండ్ చేస్తుంది. కనుక ఈ ప్రిన్సిపాళ్ల స్థానాలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 164 ఎ.పి మోడల్ పాఠశాలల్లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ల ఖాళీలు ప్రభుత్వ మేనేజ్‌మెంట్ ద్వారా డిఎస్సీ-2024లో చేర్చాలి. ప్రస్తుతం పాఠశాల విద్యా విభాగం పరిధిలో ఈ మోడల్ పాఠశాలలు ఉన్నాయి.

- బడగల సురేష్,
అరసవల్లి, శ్రీకాకుళం జిల్లా.

జనరల్ బోగీలు పెంచరే...

నిత్యం దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రయాణీకులు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఉంది. సీట్లు తక్కువగా ఉండటం, స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, సర్వసాధారణం అయిపోయింది. అదే సమయంలో, దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే అనేక రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీల కుదింపు వేగంగా జరుగుతోంది. స్లీపర్ బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. స్లీపర్ స్థానంలో ఏసీ బోగీల సంఖ్యను పెంచుతున్నారు. విశాఖ, గోదావరి, ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల తరహాలో, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో స్లీపర్ క్లాస్ బోగీలకు కోత పడుతోంది. ఫలితంగా సీటు లేదా బెర్త్ రిజర్వేషన్ దొరక్క ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. ఎంత ముందుగా ప్రయాణం కోసం రిజర్వు చేయించుకోవాలని ఆశించినా సెలవులు, పండుగల సందర్భాల్లో టికెట్లు దొరకట్లేదు. ఫలితంగా జనరల్ టికెట్ తీసుకుని ప్రయాణించేవారు నిల్చోవడానికి కూడా ఖాళీ దొరక్క స్లీపర్ క్లాసు బోగీల్లో ఎక్కేస్తున్నారు. ఇది రిజర్వేషన్ లేని వారితో పాటు, రిజర్వేషన్ ఉన్న ప్రయాణీకులకు కూడా ఇబ్బందిగా మారుతోంది. జనరల్ బోగీలతో సమానంగా ఇప్పుడు రిజర్వుడు స్లీపర్ క్లాస్ బోగీలు కిక్కిరిసిపోతున్నాయి. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. వేసవిలో దూర ప్రయాణాలకు వెళ్లేవారి సమస్య ఇంకా తీవ్రంగా ఉంది. ఇప్పటికైనా రైల్వే మంత్రిత్వ శాఖవారు సామాన్య ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాధారణ, స్లీపర్ క్లాస్ బోగీలను పెంచాలి.

- అప్పన్న గొనప,
విశాఖపట్నం.

పార్లమెంట్‌లో పెరగని మహిళా ప్రాతినిధ్యం

విమర్శ

పి. సతీష్

మహిళలను జాతి నిర్మాతలుగా మలచడానికి, నారీ శక్తిని గౌరవించడానికి ప్రధాని మోడీ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లో ఆమోదించారని, గత ఏడాది సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిపోయే ప్రచారం జరిగింది. పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం పార్లమెంటు, శాసనసభ ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అనేది...2026లో జాతీయ జనాభా గణన పూర్తయి, పార్లమెంటు స్థానాల పునర్వ్యవస్థీకరణ (డి-లిమిటేషన్) పూర్తయిన పిదప అమలులోకి వస్తుంది. అంటే 2029లో మాత్రమే అది అమలులోకి వచ్చే అవకాశం ఉంది. ఏదైనా కారణాల వల్ల ఈ డెడ్‌లైన్ మిస్ అయితే 2034లో జరగబోయే ఎన్నికల వరకు మహిళా రిజర్వేషన్ అమలయ్యే పరిస్థితి లేదని మనం అర్థం చేసుకోవాలి.

ఇటీవల జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటి మాదిరిగానే మహిళా సభ్యుల ప్రాతినిధ్యం తీసికట్టుగానే ఉంది. ఇంకా చెప్పాలంటే తగ్గింది. 74 మంది మహిళలు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఇది మొత్తం పార్లమెంట్ సభ్యుల్లో 13.6 శాతం మాత్రమే. 2019లో 78 మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఇది 14.4 శాతంగా ఉంది. గత ఎన్నికల్లో 726 మంది మహిళలు పోటీ చేయగా, 2024 ఎన్నికల్లో పోటీ చేసినవారి సంఖ్య 797కి పెరిగింది. అయినా ఎన్నికయిన మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గడం గమనార్హం.

ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విషయం మనకు తెలిసిందే. రాష్ట్రాలలో శాసనసభలకు జరిగే ఎన్నికల సందర్భంగా, మహిళలకు ప్రత్యేకంగా కొన్ని సంక్షేమ పథకాలను కూడా రాజకీయ పార్టీలు ప్రకటిస్తూ ఉంటాయి. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల లాగే, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అనేక పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో ప్రత్యేక పథకాలను పొందుపరిచాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిషా ఎన్నికలలో పాలక, ప్రతిపక్ష పార్టీలు మహిళలే కేంద్ర బిందువుగా అనేక పథకాలు తీసుకువచ్చాయి. వీటన్నింటి ప్రభావం ఎన్నికల్లో ఉంటుందని, ఓట్లు వేయడానికి మహిళా ఓటర్లు పోటెత్తుతారని అందరూ భావించారు. కానీ విపరీతమైన ఎండ తీవ్రత, ఓటింగ్ పట్ల నిరాసక్తత వంటి కారణాలతో ఓటింగ్ శాతం తగ్గింది.

2019లో దేశవ్యాప్తంగా 67.01 శాతం పురుషులు ఓట్లేయగా, 67.18 శాతం మహిళలు ఓట్లేశారు. ఈ ఎన్నికలలో 65.08 శాతం పురుషులు ఓట్లేస్తే, 65.78 శాతం మాత్రమే మహిళా ఓటింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు ఓట్లేసినప్పటికీ, గతంతో పోలిస్తే దాదాపు 2 శాతం మహిళా ఓటింగ్ తక్కువ నమోదవడం గమనార్హం. అస్సాం, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మాత్రం 80 శాతం పైబడి మహిళా ఓటింగ్ నమోదైంది.

2023లో ప్రపంచ వ్యాప్తంగా 52 దేశాల్లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపియు) సమాచారం మేరకు ప్రపంచ వ్యాప్తంగా 27.6 శాతం మహిళలు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందారు. ఈ విషయంలో 185 ప్రపంచ దేశాల్లో భారత్ స్థానం 143గా ఉంది. ఈ ఏడాది ఎన్నికలు జరగడానికి ముందు మన దేశ పరిస్థితి ఇది. ఈ ఎన్నికల తర్వాత, మన దేశ స్థానం ఇంకా దిగజారే ప్రమాదం ఉంది. ఫిన్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, న్యూజిలాండ్, స్వీడన్ దేశాలు ఎప్పుడో మహిళా సమానత్వాన్ని సాధించాయి. అక్కడి ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు మహిళలే.

మన పార్లమెంట్‌లో మహిళల భాగస్వామ్యం అంతంత మాత్రంగా ఉంటే, అనేక దేశాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ మధ్యే మెక్సికోలో మొట్టమొదటి సారిగా ఓ మహిళ అధ్యక్ష పీఠానికి ఎన్నికయ్యారు. అధ్యక్ష స్థానం కోసం పోటీ పడిన ఇద్దరు అభ్యర్థులూ మహిళలే కావడం విశేషం. ఇదేదో ఒక రోజులో జరిగింది కాదు. మెక్సికో కూడా లిబరల్ దేశమేమీ కాదు. అక్కడ కూడా ఛాందసవాద శక్తులు, గుత్త పెట్టుబడిదారీ శక్తులు వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని అడ్డుకుంటూనే ఉన్నాయి. అయితే, వీటిపై పురోగామి శక్తులు, ఫెమినిస్టులు దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూనే ఉన్నారు. దాని ఫలితమే ప్రస్తుతం మెక్సికోలో కొన్ని సానుకూల పరిణామాలు చోటు చేసుకున్నాయి.

మన దేశంలో పార్లమెంటరీ రంగంలోనే కాదు...నిర్ణయాత్మక రంగాలలోనూ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. దేశం అనుకున్న రీతిలో అభివృద్ధి చెందడానికి ఇది ప్రధాన అవరోధంగా ఉంది. 1947లో దేశ మొత్తం అక్షరాస్యత కేవలం 12 శాతం ఉండగా నాడు మహిళల్లో అక్షరాస్యులు 6 శాతం మాత్రమే. ప్రస్తుతం మొత్తం అక్షరాస్యత 77.7 శాతం ఉండగా మహిళలది 70.3 శాతంగా నమోదైంది. పురుషులతో పోలిస్తే మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. 1957లో కేరళలో నంబూద్రిపాద్ నేతృత్వంలోని వామపక్ష ప్రభుత్వం భూ సంస్కరణలు అమలు చేసింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ప్రభుత్వం కూడా భారీగా భూ సంస్కరణలు అమలు చేసింది. మిగులు భూమిని పేద ప్రజలకు ఇవ్వబడింది. తినడానికి ఆహారం, చదువుకోవడానికి విద్య ప్రజలకు లభించింది. అందుకే మానవాభివృద్ధిలో మొదటి స్థానం కేరళ రాష్ట్రానిది. 100 శాతం అక్షరాస్యత సాధించబడింది. ఈ నిర్ణయాల వల్ల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మహిళల స్థితిగతులు గణనీయంగా పెరిగాయి.

> **ఇటీవల జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పటివలే మహిళా సభ్యుల ప్రాతినిధ్యం తీసికట్టుగానే ఉంది. 74 మంది మహిళలు ఎంపీలుగా ఎన్నికయ్యారు. ఇది మొత్తం పార్లమెంట్ సభ్యుల్లో 13.6 శాతం మాత్రమే. 2019లో 78 మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఇది 14.4 శాతంగా ఉంది. గత ఎన్నికల్లో 726 మంది మహిళలు పోటీ చేయగా, 2024 ఎన్నికల్లో పోటీ చేసినవారి సంఖ్య 797కి పెరిగింది. అయినా ఎన్నికయిన మహిళా పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గడం గమనార్హం. అన్ని పార్టీలూ మహిళలను నిలబెడితేనే మహిళా ప్రాతినిధ్యం సాధ్యం. కనుక, పార్లమెంట్‌లో, చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి.**



1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా మహిళలకు అన్ని స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు. తర్వాత 2002లో పట్టణ స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, త్రిపుర, కేరళ రాష్ట్రాల్లో పంచాయతీల్లోనూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఫలితంగా వారి ప్రాతినిధ్యం గణనీయంగా పెరిగింది.

మరోవైపు చూస్తే...చదువు, అవకాశాల్లో ఆడపిల్లల పట్ల వివక్ష, భ్రూణ హత్యలు, అత్యాచారాలు దేశంలో ఏదో మూలన నిత్యం జరుగుతూనే ఉన్నాయి. స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా పోరాటం తప్పడం లేదు. అసంఘటిత రంగాలలో మహిళలు వారి కనీస సదుపాయాల కోసం నిత్యం పోరాటం చేయాల్సి వస్తుంది. మణిపూర్‌లో కుకీ ప్రజలపై జరిగిన దాడులు, మహిళలపై జరిగిన అత్యాచారాల ఘటనలపై విచారం వ్యక్తం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని, సుప్రీంకోర్టు హెచ్చరిక చేసేవరకు కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మన దేశంలో పురుషాధిక్య ధోరణి, లైంగిక అణచివేత పోవాలంటే చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి. దీనితో పాటుగా రాజకీయాల తీరుతెన్నులు మారాలి.

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులలో 93 శాతం మంది కోటీశ్వరులని, అనేకమంది ఎంపీలకు నేర చరిత్ర ఉందని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ తెలియచేస్తోంది. ధనమయ, నేరమయ రాజకీయాలు రూపుమాపకుండా పురోగామి, మహిళాభ్యుదయ రాజకీయాలు సాధ్యమా అనేదే ప్రశ్న? దురదృష్టవశాత్తు మహిళాభ్యుదయంలో ముందంజలో ఉన్న కేరళ రాష్ట్రం నుంచి ఒక్క మహిళా పార్లమెంట్ సభ్యులు కూడా ఎన్నిక కాలేదు.

అన్ని పార్టీలూ మహిళలను నిలబెడితేనే మహిళా ప్రాతినిధ్యం సాధ్యం. కనుక పార్లమెంట్‌లో, చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచే మహిళా చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రజల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలతో ముందుకు వచ్చే వామపక్ష, అభ్యుదయ శక్తులను ప్రజలు ఆదరించాలి. మతవాద, చాందసవాద రాజకీయ శక్తులను ఓడించాలి. అన్ని రకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే, ప్రత్యామ్నాయ శక్తుల రాజకీయ ప్రాబల్యం పెరిగితేనే నిజమైన మహిళాభ్యున్నతి, మహిళా సాధికారత సాధ్యం అవుతుంది.

/ వ్యాసకర్త ఎఐఐఇఎ ఉపాధ్యక్షులు, సెల్: 944797900 /

గుజరాత్‌లో మత వివక్ష

- ముస్లిం మహిళ పట్ల స్థానికుల అభ్యంతరం
- ప్రభుత్వ పథకం కింద ఇల్లు కేటాయించొద్దని డిమాండ్
- ఆమె రాకతో ముప్పు ఏర్పడుతుందని ఆందోళన
- జిల్లా కలెక్టర్‌కు లేఖ.. వడోదరలో ఘటన



వివాదానికి కారణమైన ప్రభుత్వం కేటాయించిన కాలనీ

గాంధీనగర్ : ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలోని ఒక ప్రభుత్వ పథకంలో మత వివక్ష చర్చకు దారి తీస్తున్నది. ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖలో ఉద్యోగం చేస్తున్న ఒక ముస్లిం మహిళ(44)కు ముఖ్యమంత్రి ఆవాస్ యోజన కింద హర్నిలోని వడోదర మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) తక్కువ ఆదాయ వర్గాలకు చెందిన గృహ సముదాయంలో నివాసం కేటాయించింది. తన మైనర్ కొడుకుతో కలిసి కొత్త ఇంటికి వెళ్లచ్చని సదరు మహిళ సంతోషపడింది. 462 యూనిట్లతో కూడిన ఆ హౌసింగ్ కాంప్లెక్స్‌లో ఆమె రాక పట్ల వ్యతిరేకత వ్యక్తమైంది. ఆమె ఆ కొత్త ఇంటిలోకి వెళ్లకముందే కాంప్లెక్స్‌లోని 33 మంది నివాసితులు ఆమె మతం పేరును కారణంగా పేర్కొంటూ అభ్యంతరం తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదును పంపారు. ఆమె రాక ముప్పును, ఇబ్బందిని కలిగిస్తుందని పేర్కొన్నారు. కాగా, ఈ కాంప్లెక్స్‌లో ఇల్లు కేటాయించబడినవారిలో ఆమె ఒక్కరే ముస్లిం వ్యక్తి అని అధికారులు చెప్తున్నారు. ఈ ఘటనపై స్పందించటానికి వడోదర మున్సిపల్ కమిషనర్ దిలీప్ రాణా, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అర్పిత్ సాగర్‌తో సహా మరికొందరు ముఖ్య అధికారులు ఎవరూ ముందుకు రాకపోవటం గమనార్హం.

బాధిత ముస్లిం మహిళ మాట్లాడుతూ.. 2020లో ఇక్కడి స్థానికులు తన ఇంటి కేటాయింపు చెల్లదని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) లేఖ రాసినప్పుడు నిరసనలు ప్రారంభమయ్యాయి. అయితే, హర్ని పోలీస్ స్టేషన్ సంబంధిత అన్ని పార్టీల వాంగ్మూలాలను నమోదు చేసి, ఫిర్యాదును ముగించింది. ఇదే అంశంపై ఇటీవల జూన్ 10వ తేదీన నిరసన చేపట్టారు. "నేను వడోదరలోని అన్ని వర్గాలు నివసించే పరిసర ప్రాంతాల్లో పెరిగాను. నా కొడుకు అందరినీ కలుపుకొని పోయే పరిసరాల్లో ఎదగాలని నేను ఎప్పుడూ కోరుకున్నాను. కానీ, నా కలలు చెదిరిపోయాయి. నేను ఎదుర్కొంటున్న వ్యతిరేకతకు పరిష్కారం లేదు. నా కొడుకు ఇప్పుడు 12వ తరగతి చదువుతున్నాడు. జరిగే విషయాలను అర్థం చేసుకునేంత వయస్సులో ఉన్నాడు. వివక్ష అతనిని మానసికంగా ప్రభావితం చేస్తుంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

హిందువుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో వేరొక వర్గానికి చెందినవారికి ఇంటిని కేటాయిస్తే ప్రశాంత జీవితానికి భంగం కలుగుతుందని ఇక్కడి స్థానికులు అధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. వేరే మతాలకు చెందినవారికి ఇక్కడ ఇల్లు కేటాయించటాన్ని తాము ఇష్టపడమని వివరించారు. హౌసింగ్ కాలనీలోని అనేక కుటుంబాలు మాంసాహారులు అయినప్పటికీ, వేరే మతం వారు రావటం ఇక్కడి నివాసితులలో ఆందోళనను రేకెత్తించిందని మరికొందరు అన్నారు.

వయనాడ్ నుండి ప్రియాంక గాంధీ పోటీ ..!

న్యూఢిల్లీ : కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సీనియర్ కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్, యుపిలోని రాయ్‌బరేలీ స్థానాల నుండి విజయం సాధించారు. నిబంధనల ప్రకారం.. ఫలితాలు వెలువడిన అనంతరం 14 రోజుల్లోపు ఓ అభ్యర్థి మరో స్థానానికి రాజీనామా చేయాల్సి వుంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ సీటుని వదులుకోనున్నట్లు ఆ నేత తెలిపారు.ఇటీవల వయనాడ్ పర్యటన సమయంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏ నియోజకవర్గాన్ని వదులుకోవాలనే డైలమాలో ఉన్నట్లు ప్రకటించారు. తన నిర్ణయం నియోజకవర్గ ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ నియోజకవర్గం నుండి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని సీనియర్ నేత స్పష్టం చేశారు. రెండేళ్ల క్రితమే రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నుండి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని, ఆ విషయాన్ని ఎవరికీ చెప్పలేదని అన్నారు. రెండు సీట్లలో ఒకదానిని వీడే విషయంలో కూడా త్వరలో పార్టీ ప్రకటన విడుదల చేస్తుందని చెప్పారు.

శిల్పా శెట్టి - రాజ్ కుంద్ర దంపతులపై చీటింగ్ కేసు

ముంబయి : బాలీవుడ్ హీరోయిన్ శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రాపై చీటింగ్ కేసు నమోదైంది. ముంబయి కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ దంపతులపై బిట్ కాయిన్ ఫ్రాడ్, మనీలాండరింగ్ వంటి కేసులు నమోదైన సంగతి విదితమే. గత నవంబర్ 2022లో పోర్నోగ్రఫీ కేసులో రాజ్ కుంద్రా జైలు శిక్ష అనుభవించారు. తాజాగా ... గోల్డ్ స్కీమ్ (బోగస్ బంగారం పథకం)తో శిల్పా రాజ్ కుంద్రా తమను మోసం చేశారంటూ ఓ వ్యాపారవేత్త కోర్టును ఆశ్రయించారు. వారు స్థాపించిన సత్యుగ్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తాను మోసపోయానని, శిల్పా శెట్టి దంపతులపై చర్యలు తీసుకోవాలని సదరు వ్యాపారి కోరారు. శిల్పాశెట్టి-కుంద్రా దంపతులు, వారు స్థాపించిన సత్యుగ్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని ఇద్దరు డైరెక్టర్లు, ఈ ఉద్యోగి కలిసి మోసానికి పాల్పడినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నట్లు జడ్జి ధ్రువీకరించారు. వ్యాపారి చేసిన ఫిర్యాదును స్పందించిన ముంబయి అదనపు సెషన్స్ న్యాయమూర్తి ఎన్‌పి మెహతా.. శిల్పా శెట్టి దంపతులపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కేసులో పూర్తి స్థాయిలో విచారణ జరపాలని జడ్జి పేర్కొన్నారు.

అక్రమ బెట్టింగ్ కేసులో ముంబయి, పూణెలో సోదాలు

ముంబయి : మహారాష్ట్రలోని పూణె, ముంబయిల్లోని 19 ప్రాంతాల్లో ఈ నెల 12న సోదాలు చేపట్టినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ముంబయి జోనల్ కార్యాలయం శుక్రవారం తెలిపింది. ఐపిఎల్, లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌ల దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. నగదు, బ్యాంక్ పెట్టుబడులు, నకిలీ ఖాతాలు, ఖరీదైన వాచీలు సహా సుమారు రూ. 8 కోట్ల చరాస్తులను సీజ్ చేసినట్లు తెలిపింది. పలు డిజిటల్ పరికరాలు, డిజిటల్ డివైజ్‌లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వయాకామ్ 18 మీడియా ఫిర్యాదు మేరకు ముంబయిలోని నోడల్ సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్లు తెలిపింది.

యుపిలో కార్పొరేట్, మతతత్వ శక్తులకు గుణపాఠం

- వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు ఉత్తరప్రదేశ్‌లో ప్రజలు, సామాజిక శక్తులు తగిన గుణపాఠం చెప్పాయని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఎఐఎడబ్ల్యుయు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 80 పార్లమెంటు స్థానాలున్న యుపిలో 43 స్థానాల్లో ఇండియా బ్లాక్ గెలిచింది, బిజెపి ఎన్‌డిఏ కూటమి 37 స్థానాలకు పరిమితం చేయడం దేశవ్యాప్తంగా అభ్యుదయ, ప్రజాస్వామిక శక్తులకు గొప్ప స్ఫూర్తినిచ్చిందని అన్నారు. కార్పొరేట్ కమ్యూనల్ శక్తులకు యుపిలో సీట్లు తగ్గడంలో గ్రామీణ పేదలు, కార్మిక కర్షకులతో పాటు సామాజిక తరగతులు ముఖ్య భూమిక పోషించారని అన్నారు. రాముడు పేరుతో ముస్లిం మైనారిటీల, కుల ఇంజనీరింగ్‌తో ప్రజలను చీల్చడానికి, మోడీ ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడినా ప్రజలు వారికి కర్ర కాల్చి వాత పెట్టారని విమర్శించారు. ఎన్నికలకు ముందుగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యల్లో భాగంగా మోడీ రామాలయాన్ని ప్రారంభించారని అన్నారు. రామాలయం నిర్మాణం జరిగిన చోట ఫైజాబాద్‌లో జనరల్ ఎంపి స్థానంలో ఒక దళితుడు ఎంపీగా గెలవడం అనేది అసాధారణ విషయమని అన్నారు. ఆయన నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా, మతోన్మాదాన్ని ప్రజలు తిప్పికొట్టేలా ఉండటం అభిప్రాయం. ఉన్మాదం కాదు, ఉపాధి కావాలని, కార్పొరేట్ కొమ్ము కాయటం కాదు, కష్టజీవుల, వ్యవసాయ కార్మికుల జీవనం మార్చండని వాదన ముందుకు రావడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. బిజెపి పరోక్షంగా సహకరించుకున్న బిఎస్‌పిని ప్రజలు ఈసారి తిరస్కరించారని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు బ్రిజిలాల్ భారతి, యుపి రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపా కింద అరుంధతీ రాయ్ విచారణకు ఎల్‌జి అనుమతి

న్యూఢిల్లీ : 2010 కేసులో ఉపా కింద ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్, జమ్ముకాశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్‌ను విచారించడానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా శుక్రవారం అనుమతి ఇచ్చారు. 2010 అక్టోబర్‌లో న్యూఢిల్లీలో 'ఆజాదీ - ది ఓన్లీ వే' పేరుతో జరిగిన కార్యక్రమంలో అరుంధతీరాయ్, కాశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్ కాశ్మీర్ వేర్పాటువాదానికి అనుకూలంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారంటూ కేసు నమోదయింది. ఈ కేసులో ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద విచారణ చేయడానికి గత ఏడాదిలోనే లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి ఇచ్చారు.

ఎఫ్.నం. 17(20)/2021-పిఎల్/ఎన్‌జిటి
భారత ప్రభుత్వం
పర్యావరణం, అటవీ& వాతావరణ మార్పు ప్రణాళిక & లా డివిజన్ యొక్క మంత్రిత్వశాఖ
ఎన్‌జిటి సెల్
లెవల్-1, జల్ వింగ్, ఇందిరా పర్యావరణ్ భవన్, జోర్ బాగ్ రోడ్, న్యూఢిల్లీ-03

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) లో జ్యుడిషియల్ & ఎక్స్‌పెర్ట్ మెంబర్స్ ప్రతి ఒక్కరికి ఐదు (5) ఖాళీల పోస్టులను భర్తీచేయుట కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.
అర్హతలు, ఆఫీసు నియమాలు, వయో పరిమితి, సర్వీస్ యొక్క నియమాలు మొ॥నవి మినిస్ట్రీస్ వెబ్‌సైట్ www.moef.gov.in పై అందుబాటులో ఉంటాయి.. ప్రకటనతో దరఖాస్తు ఫారం యొక్క వివరాలు, మంత్రిత్వశాఖ వారి వెబ్‌సైట్ https://parivesh.nic.in/newupgrade/#/legal-loginవద్ద అందుబాటులో ఉంటాయి.
మంత్రిత్వశాఖలో దరఖాస్తు సమర్పించుట కొరకు చివరి తేది: ప్రచురణ తేది నుండి 12.7.2024 (24:00గం.లు అర్ధరాత్రి). ఎంక్లోజర్స్‌తోపాటు దరఖాస్తులన్నీ లింకు అనగా., https://parivesh.nic.in/newupgrade/#/legal-loginవద్ద ఆన్‌లైన్ దాఖలుచేయవలెను ఏదేని ఇతర విధానాలలో దరఖాస్తు దాఖలుచేసినట్లైతే, వాయిదా తేది& సమయం దాటిన తరువాత స్వీకరించబడిన ఏదేని దరఖాస్తును మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసుకోదు మరియు ప్రాసెస్ చేయదు,

CBC 13101/11/0002/2425

సత్యజిత్ రాయ్ ఫిల్మ్ & టెలివిజన్ ఇనిస్టిట్యూట్
(ఐ& బి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం క్రింది ఒక అకాడెమిక్ ఇనిస్టిట్యూట్)
ఈ.ఎం. బైపాస్ రోడ్, పోస్టు ఆఫీసు: పంచసాయర్, కోల్‌కత-700094.

ఉద్యోగ ప్రకటన

సమాచార మరియు ప్రసార మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం పరిధిలో ఒక ఆటొనామస్ సంస్థగా సత్యజిత్ రాయ్ ఫిల్మ్& టెలివిజన్ ఇనిస్టిట్యూట్, కోల్‌కత లో డిప్యూటేషన్ (షార్ట్ టర్మ్ కాంట్రాక్టు)/కాంట్రాక్టు ప్రాతిపదికన **డైరెక్టర్** పోస్టు నియామకం కొరకు భారతీయుల నుండి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

1. **పే స్కేల్:** పే లెవల్-14 (రూ.144200- రూ.218200/-) 7వ సిపిసి ప్రకారం (ప్రి-రివైజ్డ్ పిబి అనగా., రూ.37,400- రూ.67,000/- + గ్రేడ్ పే రూ.10,000/-).
2. **వయో పరిమితి:** డిప్యూటేషన్ పై (షార్ట్ టర్మ్ కాంట్రాక్టుతోసహా) నియామకం కొరకు గరిష్ట వయో పరిమితి 56సం॥లకు మించి ఉండరాదు మరియు కాంట్రాక్టు విషయంలో, కాంట్రాక్టు కాలవ్యవధి 3 (మూడు) సం॥లు, ఏదైతే 6 సం॥లు లేదా 60 సం॥ల వయసు ఏది తక్కువో అప్పటి వరకు పొడిగించబడవచ్చును.
3. **విద్యా & ఇతర అర్హతలు మరియు ఇతర వివరాల కొరకు:** www.srfti.ac.inలాగాన్ అవ్వండి.
4. **దరఖాస్తుల స్వీకరణ కొరకు చివరి తేది:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 45 రోజుల్లోగా.

గమనిక: ఎంప్లాయిమెంట్ న్యూస్ మరియు ఇతర వార్తాపత్రికల్లో 28.10.2023 & 20.01.2024న ప్రచురించబడిన గత ప్రకటన పై సదరు పోస్టు కొరకు ఇప్పటికే దరఖాస్తుచేయు అట్టి ఎవరైనా, తిరిగి దరఖాస్తుచేయనవసరంలేదు.

CBC 22107/12/0007/2425
రిజిస్ట్రార్

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
VISTAAR FINANCE
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59 & 60-23,22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎం, 2వ స్టేజి, బెంగళూరు-560076. వెబ్‌సైట్:. www.vistaarfinance.com

డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందుమూలంగా **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్)** ద్వారా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ రుణగ్రహీతలు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** నుండి ఆస్తిపై రుణం పొందియున్నారు మరియు వారి రుణం యొక్క నెలవారీ వాయిదాలు సరిగా చెల్లించుటలో విఫలం చెందారు మరియు వారి రుణ ఖాతా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. రుణగ్రహీతలు రుణంకు గాను హామీగా స్థిరాస్తిని హామీగా తాకట్టుపెట్టారు, వివరాలు, ఏవైతే ఇందు దిగువ వివరించబడినవి. రుణం యొక్క వివరాలు మరియు బకాయి మొత్తాలు మరియు **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** వారికి సదరు తేదీ నాటికి రుణగ్రహీతలచే చెల్లించాల్సిన మొత్తాలు ఇందు దిగువ పేర్కొనుట జరిగింది. రుణగ్రహీతలు అదే విధంగా సర్వజనులకు ఇందుమూలంగా తెలియజేయబడునది ఏమనగా, ఒకవేళ రుణగ్రహీత ఈ నోటీసు యొక్క 60 (అరవై) రోజుల్లోగా ఏవేని తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోపాటు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ది సార్ఫసీ యాక్ట్) యొక్క నియమాల క్రింద దిగువ రుణగ్రహీతలపై **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు చర్యలు తీసుకొనుట ప్రారంభిస్తారు. క్రింది సంతకందారు ఆస్తిని స్వాధీనంచేసుకొనుటతోపాటు దానిని విక్రయించు అధికారాలుతోసహా షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఆస్తులపై ఏదేని ఒక లేదా అన్నీ చర్యలు వినియోగిస్తారు. ఇందు దిగువ వివరించిన ఆస్తితో ఏ లావాదేవీలు జరుపరాదని సర్వజనులకు సలహా ఇవ్వబడుతుంది.

ఖాతా నం	రుణగ్రహీతల& సహ-రుణగ్రహీతల పేరు	పూర్తి రుణ బకాయి మొత్తాలు (రూ)లలో	తేది నాటికి పూర్తి రుణ బకాయి
0258SBM L00136	శ్రీ/శ్రీమతి జాఫర్ అలి షేక్, 2. శ్రీ/శ్రీమతి పప్పుల వేణు.	Rs. 27,03,907.47/-	09-05-2024

సెక్యూర్డ్ అసెట్ వివరణ: ఐటెం నం.1: కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమల్లూరు మండలం, కానూరు గ్రామపంచాయతీ, కానూరు గ్రామం, (సరస్వతి ఎంక్లేవ్) వద్ద సర్వే నం.3/6, డోర్ నం.20-304, విస్తీర్ణం 30చ.గ.లు మరియు 750చ.అ.ల ప్లింత్ ఏరియా, 60అ.ల ఉమ్మడి ఏరియా, 80అ.ల కార్ పార్కింగ్ మరియు ఫ్లాట్ యొక్క ఫిక్షర్స్ అన్నీ, పూర్తి విస్తీర్ణం 321-22చ.గలకుగాను 30చ.గ.ల విడదీయలేని భాగం గల స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు: తూర్పు:** 40.0" వెడల్పు దారి, **దక్షిణం:** 16.6"అ.ల వెడల్పు దారి, **పడమర:** మల్లిపెద్ది జానయ్య సైటు, **ఉత్తరం:** బోయిన వేంకటేశ్వర్లు & ఇతరుల సైటు.
ఐటెం నం.2: పటమట (ఆర్.ఓ) యొక్క సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో సర్వే నం.3/6, డోర్ నం. 20-304, (సరస్వతి ఎంక్లేవ్) కానూరు గ్రామం, కానూరు గ్రామపంచాయతీ, పెనమనలూరు మండలం, కృష్ణా జిల్లా లోగల) ఫ్లాట్ యొక్క ఫిక్షర్స్ అన్నీ మరియు 80 అ,ల కార్‌పార్కింగ్, 60అ.ల ఉమ్మడి ఏరియా, 750చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 30చ.గ.ల విస్తీర్ణపు సరస్వతి ఎంక్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, నం. జి.ఎఫ్-1 గల నివాస ఫ్లాట్. **సరిహద్దులు: తూర్పు:** మెట్లు, లిఫ్టు& ఉమ్మడి కారిడార్ మరియు పార్కింగ్ ఏరియా, **దక్షిణం:** 16.6" వెడల్పు దారి, **పడమర:** మల్లిపెద్ది జానయ్య ఆస్తి, **ఉత్తరం:** ఉమ్మడి గోడ.

ప్రదేశం: కానూరు
తేది: 15.06.2024
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హామీచూపిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్ట్‌ల ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్‌చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఇఎఆర్‌సి అసైనర్‌లోకి అడుగుడినాది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగిస్తుంది. ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, దీని సామర్థ్యం మేరకు, సార్ఫసీ యాక్ట్ యొక్క 13(4) క్రింద మరియు దాని క్రింది రూల్స్ క్రింద దిగువ హామీ చూపిన సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొన్నది. ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారులకు 30 రోజుల ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన హామీచూపిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ పేరున తాకట్టుపెట్టబడినవి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఎఒ) ద్వారా భౌతిక స్వాధీనంచేసుకొబడి, రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించిన ఏవేని సొమ్ము కొరకు తీసివేసిన తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా ఇఎఆర్‌సికి అందు పేర్కొనబడిన దిగువ బాకీయున్న మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన **విక్రయించబడుతుంది.** ప్రతి ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ ఇందు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు:

రుణ ఖాతా నం.లు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/ తాకట్టుదారు పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు& ఐఎఫ్ఎస్‌సి కోడ్	12.06.2024 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో
650004906763 and 650014053103	1) మెసర్స్ సుప్రీమ్ ఏజెన్సీస్ ("రుణగ్రహీత"), 2) మెసర్స్ రాఘవేంద్ర అగ్రో ప్రాడక్ట్స్ ("రుణగ్రహీత"), 3) శ్రీ మిట్టపల్లి ఆదినారాయణ గుప్త ("హామీదారు"), 4) శ్రీ మిట్టపల్లి మణిలాల్ ("హామీదారు"), 5) శ్రీ పాండు రంగారావు ("హామీదారు"), 6) శ్రీ కొలిపాక శ్యామ్ సుందర్‌లాల్ ("హామీదారు"), 7) శ్రీమతి అమర వెంకట ఘూన్సి ("హామీదారు"), 8) శ్రీ అమర వెంకట రాజేశ్ ("హామీదారు"), 9) శ్రీ అమర రాకేశ్ బాను ("హామీదారు"), 10(శ్రీ వెంకట శ్రీమణి దీప్తి ("హామీదారు").	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 353	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 000405123431 ఐసిఐసి0000004 నారిమన్ పాయింట్	Rs. 37,35,12,398.9

	ఆస్తి వివరణ	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది& సమయం	స్వాధీనం విధానం
ఆస్తి నం.1	గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఏదైతే టౌన్ సర్వే (గుంటూరు సిటీ, మల్లికార్జునపేట్, 5వ లేన్) గుంటూరు గ్రామం, డోర్ నం. 186, ఆస్తి డోర్ నం.7-17-369/7, అసెస్మెంట్ నం. 12513 దాబా ఇంటి సైటు. **సరిహద్దులు: తూర్పు:** సిహెచ్. సుందర రావు ఆస్తి, **దక్షిణం:** 50అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్, **పడమర:** కోట శివా ఆస్తి, **ఉత్తరం:** బుక్య జమలా ఆస్తి. ఈ సరిహద్దుల్లో అన్ని ఇతర వసరతులతో ఆర్‌సిసి దాబా ఇంటితోపాటు 567చ.గ.లు లేదా 457.06చ.మీ.ల విస్తీర్ణపు సైటు.	Rs. 2,05,00,000/- (రూపాయలు రెండు కోట్ల ఐదు లక్షలు మాత్రమే)	Rs. 20,50,000/- (రూపాయలు ఇరువై లక్షల యాభై వేలు మాత్రమే)	18.07.2024 At 11:00AM	లాంఛనప్రాయ స్వాధీనం
ఆస్తి నం.2	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడు గ్రామంలో డోర్ నం.365, డోర్ నం.364/ఎ, రెండు నంబర్ల ల్యాండ్ క్యాటగెరెసెస్ ఏదైతే విస్తీర్ణం ఎక.5.01 సెంట్లుకుగాను ఎక.2.80సెంట్ల విస్తీర్ణంలో షీటెడ్ షెడ్, ఆర్‌సిసి భవనముతో పంచాయత్ డోర్ నం. 1-6, అసెస్మెంట్ నం. 1 మరియు ఆస్తి సరిహద్దులు: తూర్పు: కాకాని శంకర రావు ఆస్తి, దక్షిణం: మేక సాంబిరెడ్డి ఆస్తి, తిరిగి తూర్పు: డిట్టో, దక్షిణం: డిట్టో, పడమర: ప్రత్తిపాడు నుండి గుంటూరు పోవు రోడ్డు, ఉత్తరం: బాపతు రమణా రెడ్డి, వజ్రాల సాంబి రెడ్డి ఆస్తి. ఈ సరిహద్దుల్లో ఎక.2.80సెంట్ల ల్యాండ్ మరియు షీటెడ్ షెడ్‌లో ఆర్‌సిసి భవనము అన్ని వసతులతో.	Rs. 9,06,00,000/- (రూపాయలు తొమ్మిది కోట్ల ఆరు లక్షలు మాత్రమే)	Rs. 90,60,000/- (రూపాయలు తొంభై లక్షల అరవై వేలు మాత్రమే)	18.07.2024 At 11:30AM	లాంఛనప్రాయ స్వాధీనం

వేలం ప్రక్రియకు చెందిన ముఖ్యమైన సమాచారం:

1	డ్రాఫ్టులన్నీ కూడా ముంబయి వద్ద చెల్లుబడునట్టుగా పై పేర్కొన్న ట్రస్ట్ పేరున తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి ముందు 1 రోజున స్వీకరించబడును
3	బిడ్స్ సమర్పించుట కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నం.లతో సంప్రదించాల్సిన వ్యక్తుల పేర్లు	18002666540
6	ఆస్తి పరిశించు తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి యొక్క వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.

ప్రదేశం: ముంబయి
తేది: 12.06.2024
సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

Edelweiss
Asset Reconstruction

SBFC ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: యూనిట్ నెం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, విలేజ్ చాకల, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి(ఈస్ట్), ముంబయి-400059.

డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయం పొందియున్నారు. మేము, తెలియజేయునది ఏమనగా ఆర్థిక సహాయం పొందినప్పటికీ, బకాయి తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీతలు/తాకట్టుదారులు వివిధ డిఫాల్ట్ చెందియున్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం **ఎస్‌బిఎఫ్‌సి** పుస్తకాల్లో దిగువ పేర్కొన్న సంబంధిత తేదీలలో ఖాతాను నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినది. పరిణామంగా, **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసుల స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసుల్లో పేర్కొన్న మొత్తం కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ మరియు చెల్లించు తేదినాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోసహా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీతలు/ తాకట్టుదారులను కోరుతూ దిగువ పేర్కొన్న తేదీలపై డిమాండ్ నోటీసు జారీచేయబడినవి.
నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు జారీచేబయడినవి మరియు అవి చేరకుండానే వెనుదిరిగినవి మరియు కాబట్టి, వారికి దీని గురించి బహిరంగ ప్రకటన రూపంలో తెలియజేస్తున్నాం.

రుణగ్రహీత పేరు/చిరునామా నోటీసు& ఎన్‌పిఏ తేది	రుణం మరియు బాకీపడిన మొత్తం	సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరణ
1) **ఎస్ఎం జ్యువెలరీ వర్క్స్**, డోర్ నెం.16-29-01, మద్దివారి కాంప్లెక్స్, ష్రాఫ్ బజార్, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522201. 2) **షేక్ షబ్బీర్, తండ్రి బాబాన్న**, 14-66-39/4, చింతల మాలపల్లి మోరిస్ పేట, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202. 3) **షేక్ బాబాన్న**, 4) **షేక్ నాసిరున్**, 5) **షేక్ మహబుబీ**, 14-66-39/4, చింతల మాలపల్లి మోరిస్ పేట, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202. **నోటీసు తేది: 21 మే 2024. ఎన్‌పిఏ తేది: 5 మే 2024**	రుణ ఖాతా నెం. 4021060000139508-సి(పిఆర్01076758) రుణ మొత్తం: రూ.16,66,071/- రుణ ఖాతా నెం.4021060000154707-సి (పిఆర్01093401) రుణ మొత్తం: రూ.8,48,342/- **బాకీపడిన మొత్తాలు: 22 మే, 2024** నాటికి **రూ.26,64,106/-** (రూపాయిలు ఇరవై ఆరు లక్షల అరవై నాలుగు వేల ఒకవందల ఆరు మాత్రమే) ప్లస్ **23 మే, 2024** తేదీ నుండి వర్తించని వడ్డీ.	డోర్ నెం.14-66-39/2, ఉపవిభజన టి.ఎస్.నెం.444/2, వార్డ్ నెం.2, బ్లాక్ నెం.14, అసెస్‌మెంట్ నెం.1028006857, చిన్న కెనాల్ రోడ్, మోరిస్‌పేట్, తెనాలి మునిసిపాలిటీ, గుంటూరు జిల్లా-522201, తెనాలి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాసిత బిల్డింగ్‌తోసహా 80చ.గ.లు లేదా 66.89చ.మీ.ల నివాసిత సైట్ యొక్క విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా ఉంది: **ఉత్తరం:** మునిసిపల్ బజార్, **దక్షిణం:** షేక్ చంద్ బికి చెందిన ఇల్లు, **తూర్పు:** పిడబ్ల్యుడి కెనాల్, **పడమర:** పునుగు వీరారెడ్డికి చెందిన ఇల్లు.

పై పేర్కొన్న పరిస్థితుల్లో, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోపు తదుపరి మరియు వర్తించు చార్జీలతో పైన పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించమనీ పై పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుతున్నది విఫలం చెందినచో, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు అందులోని వర్తించు రూల్స్ క్రింద రుణగ్రహీతలు & తాకట్టుదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనం తీసుకొనుటతోపాటుగా సెక్యూర్డు ఆసెట్స్ పై ఈ నోటీసు 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడును. సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డు క్రెడిటర్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా నోటీసులో సూచించిన అతని సెక్యూర్డు అసెట్స్‌లో బదిలీ, లీజు లేదా ఇతరత్రా రూపంలో రుణగ్రహీత బదిలీ చేయలేరని దయచేసి గమనించగలరు.

తేది: 15 జూన్, 2024, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
JM FINANCIAL
కార్పొరేట్ గుర్తింపు నెంబర్: U67190MH2007PLC74287
రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెచ్ మరాథె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025
T: +91 22 6630 3030 I F: +911 22 6630 3223 I www. Jmfinancialarc.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవగల దిసెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది) వారు జెఎంఎఫ్ఎఆర్‌సి(జెఎం) (ఇకమీదట అసైనీగా పేర్కొబడును) వారిపేరున తేది.29 మార్చ్, 2023నాటి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ('ది అసైన్‌మెంట్ అగ్రిమెంట్) ఆధారంగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్‌అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("SARFAESI చట్టం")లోని సెక్షన్ 5(1)(బి) ప్రకారం అన్ని హక్కులు, టైటిల్ మరియు దానిపై వడ్డీతోసహా దానికోసం క్రియేట్‌చేసిన అంతర్లీన సెక్యూరిటి ఇంట్రెస్ట్‌తోసహా (దిగువ పేర్కొన్న రుణాలతోపాటుగా) పూల్ ఆఫ్ లోన్‌ను అప్పగించింది. దిగువ సంతకందారు (జెఎం) అసైనీ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరుచట్టం) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్13(2) ప్రకారం బకాయిలను తిరిగిచెల్లించాలని కోరుతూ రుణగ్రహీత(లు) ("సదరు రుణగ్రహీతలు") డిమాండ్ నోటీసు జారీ చేశారు, వారి వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి. పైన పేర్కొన్న దానికి అనుగుణంగా, ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, రుణగ్రహీత(లు) జెఎం వారికి చెల్లించాల్సిన బకాయిని ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగిచెల్లించాల్సి ఉంటుంది. చెల్లించాల్సినబకాయిల మొత్తాలు దిగువ చూపబడినవి, సదరు మొత్తాన్ని భవిష్యవడ్డీతో పాటుగా కలుపుకొని డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా దిగువ పేర్కొన్న తేదీ/లకు అనుగుణంగా బకాయి చెల్లింపు తేదీనాటికి లెక్కించి తిరిగిచెల్లించవలెను. సదరు మొత్తాన్ని రుణ ఒప్పందంలోని డాక్యుమెంట్లు/వ్రైటింగ్ అనుగుణంగా ఒకవేళ రుణగ్రహీత(ల) ద్వారా జారీచేయబడి ఉన్నట్టయితే దీనిలోని నిబంధనలకు అనుగుణంగా తిరిగిచెల్లించాల్సి ఉంటుంది. రుణాల బకాయికి సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు సంబంధించిన ఆస్తులు జెఎం వద్ద తనఖాపెట్టబడినవి.

రుణగ్రహీత(లు)/హామీదారు(ల) యొక్క పేరు	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదీతో మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి)
(విజయవాడ బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 02400005819) సింహాచలం తాతపూడి (రుణగ్రహీత) మంగ తాతపూడి (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.273763/-(రూ.రెండు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల అరవై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (28-02-2021)	ఫిట్ నెం ఎఫ్ ఎఫ్ 1, శ్రీ లక్ష్మీ సాయి టవర్స్ ఫస్ట్ ఫ్లోర్, డి నెం 6-64, ఆర్ఎస్ నెం 88/1 కొల్లాఫార్మ్ రోడ్, ఎన్ఆర్.దేవి ప్లాజా ప్రసాదంపాడు కృష్ణా ఆంధ్రప్రదేశ్ :- 521108
(గుంటూరు బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 10600001098) సత్యవతి గంజి (రుణగ్రహీత) వెంకట సురేష్ కుమార్ గుడ్డంటి (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.3741807/-(రూ.ముప్పై ఏడు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల ఏడు మాత్రమే) ఎన్‌పిఎ (03-02-2020)%	ఫ్లాట్ నెం 205, బి లోటస్ బ్లాక్, 2వ అంతస్తు, డోర్ నెం.272,273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ శ్యామలా నగర్ దగ్గర 11 వ లైన్ ఎక్స్‌టెన్ గుంటూరు నగరం గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ :- 522005
(విజయవాడ బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 02400005958) సైదా జన్ షేక్ (రుణగ్రహీత) జబీనా పర్వీంద్ షేక్ (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.3870953/-(రూ.ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల యాభై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (03-11-2019)	ఫ్లాట్ నెం 108, 1వ అంతస్తు, రోజ్- బ్లాక్-ఎ, డోర్ నెం.272,273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ శ్యామల నగర్ దగ్గర 11 వ లైన్ ఎక్స్‌టెన్ గుంటూరు నగరం గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ :- 522006
(గుంటూరు బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 10600001225) వసంత లక్ష్మి అన్నపురెడ్డి (రుణగ్రహీత) అన్నపురెడ్డి వేమా రెడ్డి (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.7362086/-(రూ.డెబ్బై మూడు లక్షల అరవై రెండు వేల ఎనభై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ (04-10-2019)	ఫ్లాట్ నెం.జి1, బి బ్లాక్ (లోటస్), గ్రౌండ్ ఫ్లోర్ డోర్ నెం.272,273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ శ్యామలా నగర్ దగ్గర 11వ లైన్ ఎక్స్‌టెన్ గుంటూరు నగరం గుంటూరు ఆంధ్రప్రదేశ్ :- 522004
(గుంటూరు బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 10600001370) దుర్గారావు బత్తుల (రుణగ్రహీత) బత్తుల ఏడుకొండల రావు (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.4102247/-(రూ.నలభై ఒక లక్ష రెండు వేల రెండు వందల నలభై ఏడు మాత్రమే) ఎన్‌పిఎ (04-10-2019)	ఫ్లాట్ నెం.జి7, బి బ్లాక్ (లోటస్), గ్రౌండ్ ఫ్లోర్ డోర్.నెం.272,273, లక్ష్మీ నిలయం, స్కైలార్క్ శ్యామలా నగర్ దగ్గర 11వ లైన్ ఎక్స్‌టెన్ గుంటూరు నగరం గుంటూరు ఆంధ్రప్రదేశ్ :- 522006
(గుంటూరు బ్రాంచ్ యొక్క ఎల్‌సి నెం. 10600001546) రమేష్ మిట్నాల (రుణగ్రహీత) ఆంజనేయులు మిట్నాల (సహ రుణగ్రహీత 1) రాహేలమ్మ మిట్నాల (సహ రుణగ్రహీత 2)	28-05-2024/రూ.1526500/- (రూ.పదిహేను లక్షల ఇరవై ఆరు వేల ఐదు వందలు మాత్రమే) ఎన్‌పిఎ (04-07-2019)	హౌస్ ఎఎస్ఎస్‌టి నెం.1613, డోర్ నెం.94/డి, శారదమ్మ నగర్, హొసన్న మందిర్ దగ్గర, ఇస్సాపాలెం గ్రామం, ఎడిజె నర్సరావుపేట నర్సరావుపేట మండలం, గుంటూరు జిల్లా గుంటూరు ఆంధ్రప్రదేశ్ :-522601
(విజయవాడ బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 02400006997) శేఖర్బాబు కొక్కిలగడ్డ (రుణగ్రహీత) సంజయ గీత కొక్కిలగడ్డ (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.5238250/-(రూ.యాభై రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల యాభై మాత్రమే) ఎన్‌పిఎ (04-04-2020)	ఫ్లాట్ నెం 306, మూడవ అంతస్తు, కెవిఆర్ ప్రైమ్ మణిపాల్ హాస్పిటల్ వెనుక వైపు పెట్రోల్ బంక్ దగ్గర, తాడేపల్లి తాడేపల్లి, గుంటూరు జిల్లా. గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ :- 522501
(విజయవాడ బ్రాంచ్ యొక్క ఎల్‌సి నం. 02400007007) శేఖర్ బాబు యలమంచిలి (రుణగ్రహీత) సత్య శ్రీ యలమంచిలి (సహ రుణగ్రహీత 1)	28-05-2024/రూ.3054020/-(రూ.ముప్పై లక్షల యాభై నాలుగు వేల ఇరవై మాత్రమే) ఎన్‌పిఎ (09-09-2019)	డోర్ నెం 7-144 దగ్గర, ఫ్లాట్ నెం 305, మొదటి ఫ్లోర్, బృందావనం రెసిడెన్సీ, పాత మసీదు దగ్గర హమీద్ వీధి, విజయవాడ రూర్ నిడమనూరు, కృష్ణా జిల్లా. కృష్ణా ఆంధ్రప్రదేశ్:-521104

పైన పేర్కొన్న విధంగా జెఎం వారికి సంబంధిత రుణగ్రహీతలు బకాయిలను తిరిగిచెల్లించడంలో విఫలమైనట్టయితే, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తింపదగిన నిబంధనలకు ప్రకారం జెఎం వారు సదరు సెక్యూరిటీ ఆస్తులకు సంబంధించి అనుగుణంగా ముందుకెళ్తారని తెలియజేయనైనది. ఈక్రమంలో పూర్తి రిస్క్, అయ్యే వ్యయప్రయాసలను రుణగ్రహీతలే భరించాల్సి ఉంటుంది. సంబంధిత రుణగ్రహీతలు పైన పేర్కొన్న సంబంధిత చట్టం ప్రకారం ఆస్తులను ఇతరుల పేరిట బదలాయించడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరేఇతర మార్గాల ద్వారా లావాదేవీలకు పాల్పడటం నిషేధించబడింది, ఎలాంటి కార్యకలాపాలను చేపట్టాలని భావించినా జెఎం వారి నుంచి లిఖిత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. పైన పేర్కొన్న యాక్ట్‌లోని నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినా, అతిక్రమించినా సదరు చట్టంలోని నిబంధనల మేరకు వారంతా శిక్షించబడతారు మరియు/లేదా జరిమానా విధించబడతారని తెలియజేయనైనది.

తేది: 15.06.2024
ప్రదేశం: కృష్ణా /గుంటూరు / ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి)
జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు: డి 76-8-10/1, ఎఫ్.నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/సహ- దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది, దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు & చిరునామా: 1) వందన పెయింటింగ్ వర్క్స్, డోర్ నెం.51-2-20, విఎంసి కమ్యూనిటీహాల్ దగ్గర, హరిజనవాడ, గుణదల, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, **2) తలుపూరి దుర్గారావు,** డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, **3) తలుపూరి వెంకటలక్ష్మి,** డోర్ నెం.6-130/3, ఫ్లాట్‌నెం.టిఎఫ్2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్, **4) తలుపూరి దుర్గారావు,** పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, విజయవాడ, కృష్ణా జిల్లా-520004, ఆంధ్రప్రదేశ్, **5) తలుపూరి వెంకటలక్ష్మి,** పాత నెం.10-134, కొత్త డోర్ నెం.6-130/3, ఫ్లాట్ నెం.టిఎఫ్-2, జిఎన్ఆర్ రెసిడెన్సీ, బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, కృష్ణా జిల్లా, విజయవాడ-521108, ఆంధ్రప్రదేశ్. **ఖాతా నెంలు: 6029910-13277234.**
పూర్తి బాకీపడిన మొత్తం: 14 జూన్, 2024 నాటికి **రూ.37,89,804/- (రూపాయలు ముప్పైఏడు లక్షల ఎనభైతొమ్మిది వేల ఎనిమిది వందల నాలుగు మాత్రమే), రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినవి:-నిల్**
స్థిరాస్తి వివరాలు: సెక్యూరిటిల షెడ్యూలు-1: బిఎంపిఎస్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521108లోని జిఎన్ఆర్ రెసిడెన్సీ, మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టి-2 కలిగిన 158.0చ.గ.ల పూర్తి విస్తీర్ణంనకుగాన 20.00చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నెం.69/10లోని ఆస్తి, ఇకమీదట "సదరు ఆస్తులుగా" పేర్కొనదును, ఈ డీడ్ యొక్క దీని షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించబడింది, **యజమాని శ్రీ.తలుపూరి దుర్గారావు తండ్రి వెంటకరావు,** తాకట్టుదారులు. **స్థలానికి సరిహద్దులు: ఉత్తరం:** జిఎన్ఆర్ టవర్స్, **దక్షిణం:** 30.00చ.అ.ల వెడల్పు పంచాయత్ బజార్, **తూర్పు:** 12.00అ.ల వెడల్పు బజార్, **పడమర:** గాయత్రీ టవర్స్ ప్రహారి గోడ. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం& తేది సమయం	ఈఎండి చివరి తేది & సమయం
Rs.21,00,361 /-	Rs.2,10,036/-	Rs.1,00,000/-	04-07-2024 ఉ.11గం.ల నుండి మ.12 గం.లు	03-07-2024న సా.06.00గం.ల వరకు.

టెండర్ మరియు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:

1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.vehicleduniya.com ద్వారా వేలం అమ్మకం అనునవి **"ఆన్‌లైన్ ఇ-వేలం"** బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.vehicleduniya.com (యూజర్ ఐడి&పాస్‌వర్డ్‌ను https://www.vehicleduniya.com లో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/ చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది (వెబ్ పోర్టల్: https://www.vehicleduniya.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) నింపిన తర్వాత & తగినసంతకం చేయడం కూడాఅవసరం. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రాలను సమర్పించడం, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై శిక్షణ/డెమన్‌స్ట్రేషన్ మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **ఆర్ఎఫ్‌సి వెహికల్ దునియా ప్రైవేట్ లిమిటెడ్, 1వ అంతస్తు సరస్వతి ఛాయా దీనదయాళ్ చౌక్, జబల్‌పూర్, ఎంపి 482002- మెయిల్ ఐడి:** www.vehicleduniya.com, సంప్రదింపు వ్యక్తి పేరు/మెయిల్ ఐడి మరియు సంప్రదింపు నెం: **1) యోగేష్ కుమార్**/ yogesh@vehicleduniya.com, **ఫోన్ నెం.9109689799, 2) అలోక్ కుమార్**/ auction@vehicleduniya.com, **ఫోన్: 9311958539.** ఆసక్తిగల బిడ్డరుదారులు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కోసం/ఆమె కోసం వేలం వేస్తున్నట్లు వ్రాతపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తికి అనుమతి లేదు.
3) ఆసక్తిగల బిడ్డరుదారులు మేనేజర్, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012** నుండి టెండర్ ఫారాలను పొందవచ్చు. **వేలం వేదిక: నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012**
4) ఆసక్తిగల బిడ్డరుదారులు టెండర్ రూపంలో **అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారికి సూచించిన సీల్డ్ ఎన్‌వలప్‌లలో, రిజర్వ్ ధరలో 10% ధరావత్తును టెండర్-కమ్-వేలం అమ్మకం కోసం **03-07-2024 సా.6.00గంటలకు** లేదా అంతకు ముందు "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" వారి పేరున తీసిన పే ఆర్డర్ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు తమ బిడ్లను మాత్రమే సమర్పించాలి.
5) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలు, కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం.76-8-10/1, ఎఫ్.నెం.4, భవానీ టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన భవానిపురం, విజయవాడ-520012. ఎండి. జమల్లుద్దీన్ (891959570), & కెకె రమేష్ (7680993609), రాఘవేంద్ర (9848102103) & మహ్మద్ ఖాసిం (7386748107) & చింతపల్లి సతీష్ (9000249815)** వారిని సంప్రదించండి. ఆస్తులు **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడును.
6) సీల్డ్ టెండర్లు ఉద్దేశించిన బిడ్డరుదారులసమక్షంలో **04-07-2024న ఉ.10.30గం.లకు** తెరవబడతాయి. టెండర్-కమ్-వేలం అమ్మకం దీని ద్వారా తెలియజేయబడుతుంది. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా ఇది ఉంటుంది, అయితే,అధీకృత అధికారి తనస్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్ కోటా కోరుకునే ఆసక్తిగల బిడ్డర్లలో బహిరంగవేలం నిర్వహించవచ్చు, అటువంటి సంఘటన, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి అమ్మకం ఇవ్వబడుతుంది. అయితే, ఈ అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది.
7) విజయవంతమైన బిడ్డర్‌దారు అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన ధరావత్తుతో సహా) వెంటనే అదే రోజున చెల్లించాలి లేదా అమ్మకం పూర్తయిన తర్వాత వచ్చే పనిదినం తరువాత కాకుండా మరియు నిర్ధారణ తేదీ నుండి 15 రోజుల్లోపు 75% బకాయి మొత్తం చెల్లించాలి. అమ్మకం, విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. దానిని ఎట్టి పరిస్థితుల్లో తిరిగిచెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ అయితే, పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడుతుంది మరియు అమ్మకాన్ని పూర్తి చేయడానికి అర్హులు.
8) అమ్మకపు ధృవీకరణ పత్రం అధీకృత అధికారి జారీ చేయబడుతుంది విజయవంతమైన కొనుగోలుదారు వారి పేరున ఇక్కడ నిర్దేశించిన సమయ పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే.
9) విజయవంతమైన కొనుగోలుదారుడు చట్టం ప్రకారం వర్తించే విధంగా స్టాంప్, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వేయన్స్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి.
10) విజయవంతమైన బిడ్డరుదారు ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జీఎస్టీ ఏదైనా చెల్లించాలి.
11) టెండర్ లేదా బిడ్ ఏదైనా లేదా అన్ని ఆఫర్లను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు ఏ కారణాలను తెలుపకుండానే వేలంను నిలిపివేయు/వాయిదా వేయు/ రద్దుచేయు మరియు అమ్మకపు ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు ఉంది మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకంలోని ఏదైనా నిబంధనలు మరియు షరతులు మార్చుటకు అధికారం కూడా ఉంది.

ప్రదేశం: విజయవాడ, తేది: 15-06-2024
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

- ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - కోవూరు/ సంగం

నెల్లూరు జిల్లాలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఆగి ఉన్న కంటైనర్‌ను మినీ లారీ ఢీకొనడంతో ఒకరు, గేదెలను ఢీకొని పేపర్ వ్యాన్ బోల్తాపడడంతో ఇద్దరు మరణించారు. పోలీసుల వివరాల మేరకు..చిత్తూరు నుంచి మామిడి కాయల లోడుతో గుంటూరుకు వెళ్తున్న టాటాఏస్ .. కోవూరు చౌదరి పెట్రోల్ బంకువద్ద రహదారి పక్కన ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మరణించారు. క్లీనర్‌కు స్వల్పగాయాలయ్యాయి. లారీ ముందు భాగం నుజ్జునుజ్జయిపోవడంతో క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను అతికష్టం మీద పోలీసులు బయటకు తీశారు. డ్రైవర్ మొగిలి సతీష్ (30) పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలున్నారు.

నెల్లూరు నుంచి సీతారామపురం మండలానికి వెళ్తున్న ఓ పేపర్ వ్యాన్‌కు సంగం మండలం దువ్వూరు వద్ద గేదెలు అడ్డువచ్చాయి. వాటిని ఢీకొట్టి అదుపుతప్పి వ్యాన్ బోల్తాపడింది. వ్యాన్‌లో ఉన్న ప్రయాణికుల్లో నాగరాజు (48) అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ శ్రీనివాసులు (50)ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో మృతి చెందారు. ఓ మహిళకు, చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి. నాగరాజుది సంగం మండలం ఎస్‌విఆర్ పురం గ్రామంగా, డ్రైవర్ శ్రీనివాసులుది వెంకటేశ్వరపురంగా పోలీసులు గుర్తించారు.

32 కిలోల గంజాయి స్వాధీనం

- ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

అక్రమంగా తరలిస్తున్న 32 కిలోల గంజాయిని పల్నాడు జిల్లా పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు.. తెలంగాణ సరిహద్దు నాగార్జునసాగర్ బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. కారులోని ముగ్గురు వ్యక్తులు బోర్డర్ చెక్‌పోస్టు వద్ద పోలీసులను చూసి కారును వదిలేసి పరిగెత్తారు. వారిని వెంటపడి పోలీసులు పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా 19 ప్యాకెట్లలో ఉన్న 32 కిలోల గంజాయిని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. కారును సీజ్‌చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం, సీతపల్లికి చెందిన మడకం రాంబాబు, రంపచోడవరం మండలం తాటివాకు చెందిన బొరగ రాజేశ్వరి, రాజమహేంద్రవరానికి చెందిన చొలంగి చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. సరుకును కర్ణాటక సరిహద్దులోని రాజరెడ్డి, సురేంద్రరెడ్డికి అందజేసేందుకు వెళుతున్నట్లు పట్టబడిన వారు తెలిపారు. మరో ఐదుగురికి సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరుపరుస్తామని, మిగతా వారినీ త్వరలో పట్టుకుంటామని సిఐ సురేష్ చెప్పారు.

కవితతో కెటిఆర్ ములాఖత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో: ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సోదరుడు, మాజీ మంత్రి కెటిఆర్ ములాఖత్ అయ్యారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కెటిఆర్ తిహార్ జైలుకు చేరుకున్నారు. అనంతరం జైలు నిబంధనల ప్రకారం దాదాపు దాదాపు 20 నిమిషాల పాటు కవితతో ముచ్చటించారు. దాదాపు రెండు నెలల తర్వాత కవితను కెటిఆర్ కలిశారు. ఈ సందర్భంగా న్యాయపర అంశాలపై చర్చించారు. ఇప్పటికే హైకోర్టులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు అయినందున, ఆ తీర్పు ప్రతికూలంగా వస్తే చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అయితే ఈ సందర్భంగా కవిత పూర్తి ధీమాగా కన్పించారని తెలిసింది.
తాను మానసికంగా పూర్తి ధైర్యంగా ఉన్నానని, తన గురించి ఆందోళన వద్దని చెప్పారు. అయితే ఈ అక్రమ కేసును ఎదుర్కొనే దిశలో న్యాయ సలహాలు, సూచనలు అందించాలని అన్న కేటీఆర్ ను కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ఎగుమతుల్లో 9% పెరుగుదల

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది మేలో భారత ఎగుమతులు 9.1 శాతం పెరిగి 38.13 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ భత్వల్ తెలిపారు. కాగా.. దిగుమతులు 7.7 శాతం పెరిగి 61.91 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్‌లో ఎగుమతులు 1.07 శాతం పెరిగి 35 బిలియన్లుగా, దిగుమతులు 10.25 శాతం పెరిగి 54.1 బిలియన్ డాలర్లు చోటు చేసుకున్నాయి. 2023-24లో భారత ఎగుమతులు 3.1 శాతం తగ్గి 437 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గడిచిన, ఏప్రిల్, మేలో ఎగుమతులు పెరగడం సానుకూలాంశమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. 2024 ఏప్రిల్-మేలో 5.1 శాతం వృద్ధితో 73.12 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. మలేషియా, నెదర్లాండ్, బ్రిటన్, యుఎఇ, అమెరికా దేశాలకు చేసిన ఎగుమతుల్లో పెరుగుదల నమోదయ్యింది.

సంక్షేమ హాస్టళ్లపై నిర్లక్ష్యం!

- ప్రాణ నష్టం జరిగితేనే స్పందిస్తారా?
- శిథిలావస్థకు చేరిన ఎస్‌సి, బిసి వసతి గృహాలు
- బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న విద్యార్థులు

విరిగిన ఫిల్లర్లతో ఉన్న బిసి హాస్టల్ వసతి గృహం

ప్రజాశక్తి- కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇంతవరకు ఉన్నతాధికారులు హాస్టళ్ల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలల్లేవని, సమస్యల వలయంలో చిక్కి కొట్టుమిట్టాడుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో మంతినివలసకు ఎదురుగా ఎస్‌సి, బిసి వసతి గృహ భవనాలున్నాయి. ఈ హాస్టళ్లలో 6 నుంచి 10వ తరగతి వరకు సుమారు వంద మంది వరకూ విద్యార్థులు వసతి పొందుతున్నారు. హాస్టల్ భవనం గది పైకప్పు పెచ్చులూడి పడడంతో వర్షం వచ్చిన ప్రతిసారి కూలుపోతుందేమోనని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. రెండు నెలల సెలవుల్లో ఈ సంక్షేమ హాస్టళ్లకు కనీసం పైకప్పే మరమ్మతు చేసుంటే కొంతవరకు విద్యార్థులకు భయాందోళన పోయేది. హాస్టల్ భవనాలకు సున్నం, రంగులు వేయకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంతో భవనం శిథిలావస్థకు చేరుకుంది. రాత్రి వేళల్లో విద్యార్థులు నిద్రించినప్పుడు భవనం కూలినా, పైకప్పు పెచ్చులూడి పడినా విద్యార్థులు గాయాలపాలు కాకతప్పదు. నాడు-నేడులో నిధులు మంజూరై ఐదేళ్లు కావస్తున్నా కనీసం టెంకాయ కొట్టే పరిస్థితి ఈ సంక్షేమ హాస్టళ్లకు లేదు. దీంతో, ఎక్కడ వేసిన గొంగలు అక్కడేలా ఉంది.

కన్నెత్తి చూడని అధికారులు

నియోజవర్గ కేంద్రానికి అధికార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా అధికారులు తరచూ కురుపాం వచ్చి వెళ్తున్నారు. ఇంతవరకు ఆ హాస్టళ్లపై కన్నెత్తి చూపలేదు. వేసవి సెలవులు ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సరికి హాస్టళ్లకు అధికారుల పర్యవేక్షణ కరువై విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని హీనస్థితిలో ఉన్నారు.

పారిశుధ్య పనులు చేసే వారు కూడా లేరు

హాస్టళ్లలో మరుగుదొడ్ల సమస్య వేధిస్తోంది. దీంతో, బిసి హాస్టల్ విద్యార్థులు కూడా ఎస్‌సి హాస్టల్ విద్యార్థుల మరుగుదొడ్లను ఉపయోగిస్తున్నారు. తాగునీటి ఎద్దడి ఉన్నా సమస్యను పరిష్కరించే వారే కరవయ్యారు. పరిసరాలను శుభ్రం చేయడం, గదులను పరిశుభ్రంగా ఉంచడం వంటి పనులు విద్యార్థులే చేసుకుంటున్నారు. కనీసం పారిశుధ్య పనులు చేసే వారిని కేటాయించకపోవడమేమిటని విద్యార్థి సంఘాల నాయకులు నిలదీస్తున్నారు. ఇదేమని అడిగితే నిధుల్లేవని, బిల్లులు రావడం లేదని అధికారులు తప్పించుకుంటున్నారని విద్యార్థులు తెలిపారు. ఎస్‌సి, బిసి విద్యార్థుల సంక్షేమానికి గతంలో కోట్లాది రూపాయలు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం లోటు ఎలా ఏర్పడిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఎస్‌సి, బిసి హాస్టళ్లపై నిర్లక్ష్యం వీడి మెరుగైన సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వసతి గృహ భవనం మరమ్మతులు చేపట్టాలి

ఎస్‌సి, బిసి వసతి గృహం భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. విద్యార్థుల స్నానాలకు, తాగడానికి నీటి సౌకర్యం కల్పించి పరిసరాలను పరిశుభ్ర చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి. రెగ్యులర్ వార్డెన్‌ను నియమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి హాస్టళ్ల బలోపేతానికి చర్యలు చేపట్టాలి. త్వరలోనే హాస్టల్ విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.

-కె.రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు

డబుల్ పవర్‌తో కొత్త విక్స్ మాత్ర

న్యూఢిల్లీ : దాదాపు రెండు దశాబ్దాల అనంతరం విక్స్ కాఫ్ డ్రాప్స్ తొలి సారిగా 'డబుల్ పవర్ ట్రాన్స్‌ఫర్మేషన్'ను విడుదల చేసినట్లు తెలిపింది. నేచురా, విక్స్ స్టీమ్ పాడ్స్, విక్స్ రోల్ ఆన్ అనంతరం గత 15 నెలల్లో భారతదేశం కోసం విక్స్ 4వ ఆవిష్కరణ అని పిఅండ్‌జి ఇండియా ప్రతినిధి సాహిల్ సేథీ తెలిపారు. కొన్ని దశాబ్దాల అనంతరం విక్స్ డబుల్ పవర్ కాఫ్ డ్రాప్స్‌ను విడుదల చేస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

కల్కి 2898ఎడితో సియాట్ భాగస్వామ్యం

హైదరాబాద్ : ప్రభాస్ నటించిన కల్కి 2898 ఎడితో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ టైర్ల కంపెనీ సియాట్ స్పెషాలిటీ ప్రకటించింది. ఎఐ వాహనం కోసం ఫ్యూచరిస్టిక్ టైర్ల ఆవిష్కరణకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. సినిమాలో కనిపించే రోబోటిక్ వాహనం 'బుజ్జి' కోసం అత్యాధునిక టైర్లను అభివృద్ధి చేయడానికి, ఆవిష్కరించడానికి ఆ చిత్రంతో భాగస్వామ్యం చేసుకున్నట్లు తెలిపింది.

ఇది తమ అత్యాధునిక సాంకేతికతకు నిదర్శనమని.. మొబిలిటీ భవిష్యత్తును ముందుకు నడపడానికి దోహదం చేయనుందని సియాట్ స్పెషాలిటీ ఆర్అండ్‌డి హెడ్ ద్యుతిమాన్ ఛటర్జీ తెలిపారు. ఈ ప్రాజెక్టు తమ ప్రమాణాలను మరింత పెంచనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నీట్ లీక్‌పై కేంద్రం మౌనం

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- బీహార్‌లో పేపర్లు దగ్ధం, గుజరాత్‌లో రూ.2.30 కోట్ల చెక్కు రికవరీ...
- పరీక్షా కేంద్రాల ఎంపికకూ లంచాలు
- పరీక్షా పే చర్చా అంటూ మోడీ డాంభికాలు

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)పరీక్ష పేపర్ లీక్ దుమారం రేపుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లెక్కలేనన్ని ఉద్యోగ నియామక పరీక్షలు లీకైతే.. వాటిని రద్దు చేసి చేతులు దులుపుకున్నారు. ఇప్పటికీ వ్యాపం లాంటి కుంభకోణంలో మిస్టరీలు.. అంతుచిక్కని హత్యలెన్నో.. తాజాగా నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినా ఎన్‌టిఎ నోరువిప్పటం లేదు. జి దేశాల సదస్సు అంటూ ఇటలీ పర్యటనకు ముందే జమ్మూకాశ్మీర్‌పై సమీక్ష నిర్వహించిన ప్రధాని.. నీట్‌పై ఎందుకు నోరు విప్పడం లేదని విద్యార్థిలోకం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

న్యూఢిల్లీ : నీట్ పేపర్ లీక్ కేసులో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) తీరు రోజురోజుకీ వివాదాస్పదమవుతోంది. నీట్‌ను సక్రమంగా నిర్వహించామని కేంద్రం ముందు తప్పించుకునే ప్రయత్నం చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపణలన్నింటినీ ఖండించారు. నీట్-యూజీలో పేపర్ లీకేజీ ఆరోపణలను తోసిపుచ్చిన ఆయన, 'దీనికి ఎలాంటి ఆధారాల్లేవు. పేపర్ లీకేజీకి ఎలాంటి సాక్ష్యాల్లేవు. ఎన్‌టిఎపై అవినీతి ఆరోపణలు నిరాధారమైనవి. ఇది చాలా విశ్వసనీయమైన సంస్థ " అని క్లీన్‌చిట్ ఇచ్చారు. కానీ, నీట్ పేపర్ లీక్ వ్యవహారం తీగలాగితే డొంక కదిలినట్టు ఒకటొకటిగా బయటకు వస్తోంది. మొదట పాట్నా.., ఇప్పుడు గోద్రాలో పోలీసుల విచారణలో విస్తుగొలిపే విషయాలు వెలుగుచూస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ కేసులో ఓ టీచర్ సహా ఐదుగురిని గోద్రా పోలీసులు అరెస్ట్ చేశారు.

గోద్రా ఎగ్జామ్ సెంటర్‌లోనే..

నీట్ యూజీ పరీక్షను మే 5న దేశవ్యాప్తంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు. పరీక్ష రోజు, గుజరాత్‌లోని పంచమహల్ జిల్లా కలెక్టర్‌కు పరీక్షా కేంద్రం వద్ద గందరగోళంపై సమాచారం వచ్చింది. పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న అసిస్టెంట్ సూపరింటెండెంట్ తుషార్ భట్ మొబైల్ ఫోన్ నుంచి 30 మంది అభ్యర్థుల పేర్లు, మొబైల్ నంబర్లు లభ్యమయ్యాయి. ఈ 30 మంది అభ్యర్థులకు పరీక్ష ప్రారంభానికి ముందు వీలైనంత వరకు మాత్రమే ప్రయత్నించాలని, మిగిలిన షీట్‌లను ఖాళీగా ఉంచాలని తుషార్‌భట్ చెప్పారు. మిగిలిన సమాధానాలను ఓఎంఆర్ షీట్‌లో తుషార్ పూరించినట్టు సమాచారం.

ముగ్గురు ప్రధాన నిందితులతో సహా..

గోద్రాలో ముగ్గురు ప్రధాన నిందితులు సహ ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు తుషార్ భట్ ఫోన్ నుంచి పేపర్‌లీక్ సమాచారమిచ్చి విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇది తెలిసిన వెంటనే పరీక్ష రోజునే తుషార్ భట్ సహా ఐదుగురు నిందితులు, ఇద్దరు ప్రధానోపాధ్యాయులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. వారందరి బెయిల్ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. 30 మంది అభ్యర్థుల తల్లిదండ్రులను కూడా పోలీసులు విచారించారు.

కోట్లల్లో డీల్..

నీట్ పేపర్ లీక్ వెనుక రూ.2.30 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. ఇందులో పాత్రధారులు వెలుగులోకి రాగా...సూత్రధారులెవరన్న దానిపై ఇంకా మిస్టరీ కొనసాగుతోంది. బిజెపి నేతల హస్తం లేకుండా పేపర్ లీక్ అసాధ్యమన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాయ్ ఓవర్సీస్ యజమాని పరశురామ్ రాయ్‌కు మెడికల్ అడ్మిషన్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులు చెక్కులు, డబ్బులు అందజేశారు. పరశురామ్ రాయ్ చెక్కుల ద్వారా రూ.2.30 కోట్ల ఆర్థిక లావాదేవీలు నడిపినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో ఎనిమిది బ్లాంక్ చెక్కులు, రూ.2.30 కోట్ల విలువైన చెక్కులు, ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు కూడా వెలుగులోకి వచ్చాయి. అనుమానిత విద్యార్థులు, తల్లిదండ్రుల వాంగ్మూలాలను కూడా పోలీసులు తీసుకుంటున్నారు. నిందితుల మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకుని ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు. డబ్బులు తీసుకుని విద్యార్థులందరినీ నీట్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యేలా చేయాలన్న కుట్రే ఇదని పంచమహల్ ఎస్పీ హిమాన్షు సోలంకి తెలిపారు.

ఢిల్లీ హైకోర్టు సహా ఏడు హైకోర్టుల్లో నీట్ పరీక్ష కేసులపై దాఖలైన పిటిషన్లను బదిలీ చేయాలని జూన్ 14న ఎన్‌టిఎ సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేసింది. వీటిలో ఒక పిటిషన్‌లో నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై సిబిఐ విచారణకు డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌లో, పెద్ద ఎత్తున పేపర్ లీక్‌ల సంఘటనలను ఉటంకిస్తూ, కావాల్సిన పరీక్షా కేంద్రాన్ని ఎంచుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాల గురించి కూడా ప్రస్తావించి మరీ దండుకున్నట్టు తేలింది.

ఆ మూడు రాష్ట్రాల విద్యార్థులు కోరుకున్నట్టుగా..

ఉదాహరణకు ఒడిశా, జార్ఖండ్, గుజరాత్ వంటి రాష్ట్రాల విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యేందుకు గుజరాత్‌లోని గోద్రాలో ప్రత్యేక కేంద్రాన్ని ఎంచుకున్నారు. గోద్రాలోని ప్రత్యేక కేంద్రమైన జై జల్ రామ్ స్కూల్‌ను తమ కేంద్రంగా ఎంచుకోవడానికి రూ.10 లక్షలు లంచం ఇచ్చారు.

ఎన్‌టిఎ సహకారం అందిస్తుందా..?

పోలీసులు ఎన్‌టిఎ నుంచి అవసరమైన సమాచారం కోరారు. ఈ విద్యార్థులకు ఈ పరీక్షా కేంద్రాన్ని ఎలా కేటాయించారని ఎన్‌టిఎ అధికారులను అడిగారు? అసలు మొత్తం ప్రక్రియ ఏమిటి? సిబ్బందిని ఎలా కేటాయించారు? సిబ్బంది ఎంపిక ప్రక్రియ ఏమిటి? అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం ఎన్టీఏ నుంచి ఇంకా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రాగానే ఎంపికలోనే స్కామా లేక పరీక్షలోనే స్కామ్ జరిగిందా అనేది తేలిపోనుంది.

బీహార్‌లో కాలిన పేపర్లు లభ్యం

తాము స్వాధీనం చేసుకున్న పేపర్లు లీకైన కాగితాలా? కాదా? అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదని, దీనికి సంబంధించి ఎన్‌టిఎ ఎటువంటి సమాధానం ఇవ్వలేదని బీహార్ పోలీసులు అంటున్నారు. మధ్యప్రదేశ్, గుజరాత్ నుంచి బీహార్‌కు పేపర్ వచ్చినట్టు విచారణలో తేలింది. మూలాలను విశ్వసిస్తే, రవాణా సమయంలో పేపర్ లీక్ అయింది. వీటితో పాటు బీహార్ పోలీసులు లీకైన ప్రశ్న పత్రాలు కాలిపోయినట్టు కూడా గుర్తించారు. పేపర్ లీక్ కేసులో 13 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో కొందరు అభ్యర్థుల బంధువులు, బ్రోకర్లు కూడా ఉన్నారు. నీట్ పేపర్ లీక్ కేసులో పలువురు నిందితులు పోలీసుల వద్ద నేరం ఒప్పుకున్నారు.

విద్యార్థులు హెచ్చరిస్తున్నా..

నీట్ పరీక్షలో మొదటి నుంచి అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. పేపర్ లీక్‌పై విద్యార్థులు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించినా పరీక్ష ఆపలేదు. ఇప్పుడు గ్రేస్ మార్కులు వచ్చిన 1563 మంది విద్యార్థులకు జూన్ 23న మళ్లీ పరీక్షలు నిర్వహించాలని ఎన్‌టిఎ నిర్ణయించడంతో విద్యార్థుల ఆగ్రహం మరింత పెరుగుతోంది. ఎన్‌టిఎ తన తప్పును దాచుకునేందుకే ఇలా చేసిందని, దీని వల్ల 23 లక్షల మంది విద్యార్థులకు న్యాయం జరగబోదన్నారు.

నీట్ స్కామ్‌కు ముగింపు పలకాలి : స్టాలిన్

నీట్ కుంభకోణానికి ముగింపు పలకాలని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె నాయకులు ఎంకె స్టాలిన్ డిమాండ్ చేశారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యాన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "ఎవరూ మన దగ్గర దోచుకోలేని ఏకైక ఆస్తి చదువు.. కానీ అందులోనూ నీట్ లాంటి మోసాలు ఉన్నాయి. అందుకే దీన్ని వ్యతిరేకిస్తున్నాం. నీట్‌లో అక్రమాలు జరుగుతున్నాయని తమిళనాడు ముందుగా చెప్పింది.. ఇప్పుడు దేశం మొత్తం దీనిని సమర్థిస్తోంది. ఎటువంటి ఆర్థిక, రాజకీయ పరిస్థితులు విద్యార్థుల చదువుకు అడ్డంకి కాకూడదు" అని అన్నారు.

విద్యార్థులకు న్యాయం చేస్తాం : ధరేంద్ర ప్రధాన్

విద్యార్థులకు న్యాయం చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హామీ ఇచ్చారు. "నీట్ అభ్యర్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్యార్థులు దేనికోసం ఆందోళనలు చేపడుతున్నారో వాటిని న్యాయంగా పరిష్కరిస్తామని నేను వారికి హామీ ఇస్తున్నాను. ఏ విద్యార్థికీ నష్టం జరగదు. ఏ విద్యార్థి కెరీర్ ప్రమాదంలో పడదు" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

నేడు ఎఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరీలో భర్తీ చేయనున్న డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులకు ఎఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను శనివారం నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి అనిత తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్సిటీలోని స్టాటిస్టిక్స్ విభాగం, విజయవాడ నలంద డిగ్రీ కళాశాల, విశాఖపట్నంలోని ఎమ్ఎస్ఆర్ఎస్ సిద్ధార్థ కళాశాలలో పరీక్షను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి 12:30 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. బిటెక్ ప్లస్ ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ విధానంలో అడ్మిషన్ల కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పరీక్షకు సకాలంలో దరఖాస్తు చేసుకోలేని వారు నేరుగా తమ ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్‌ను ఆయా పరీక్ష కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి సంబంధిత అధికారి అనుమతి తీసుకొని పరీక్షకు హాజరు కావచ్చని సూచించారు. డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 120 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో 120, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 30, సివిల్ ఇంజనీరింగ్‌లో 30, ట్రిపుల్‌ఇలో 30, డాటా సైన్స్‌లో 60, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్‌లో 60, సైబర్ సెక్యూరిటీలో 60, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్‌లో 40, బ్యాచిలర్ ప్లానింగ్‌లో 40 సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలను పరిగణలోకి తీసుకొని గడిచిన ఏడాది నుంచి ఎఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాలలో ఉపాధి అవకాశాలు ఉండటంతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కువైట్ బాధితుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. రాష్ట్రానికి చెందిన ముగ్గురు కార్మికులకు ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. కాగా, మొత్తం 45 మంది భారతీయులు ఈ ప్రమాదంలో మరణించగా, వారి మృతదేహాలు శుక్రవారం స్వదేశానికి చేరుకున్నాయి. మృతుల్లో శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన తమ్మడ లోకనాథం, తూర్పుగోదావరి జిల్లా కొండవల్లికి చెందిన మల్లేటి సత్యనారాయణ, అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరుడు ఉన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A. 412 OF 2023

Between :
M/s Axis Bank Limited, Rep by its Authorized Officer Mr.Chokkakula varun prajnavardha Office at No. 43-9-141, 4th Floor, Sri Gayatri Towers, Srikanya Main Road, Dondaparthy Vishakhapatnam - 530016 **.....Applicant Bank**

And

To
1. **M/s.MAA Brahmani Textiles,** Rep by its Prop. Goswami Ranchod Bharti, R/o. D.No.12/11/27, RR Apparao Street, Vijayawada District, Andhra Pradesh - 520001
2 **Mr. Goswami Ranchod Bharti** S/o Goswami Pira Bharti, R/o. D.No. 12/11/27, RR Apparao Street, Beside Rajakumari Street, Vijayawada, NTR District Andhra Pradesh - 520001 **..Defendants**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO.D.1 & D2 BY WAY OF PAPER PUBLICATION

1. M/s.MAA Brahmani Textiles, Rep. by its prop. Goswami Ranchod Bharti, R/o. D.no.12/11/27, RR Apparao Street Vijawada NTR District, Andhra pradesh - 520001
2. MR.Goswami Ranchod Bharti, S/o. Goswami Pira Bharti R/o. D.No.12/11/27, RR Apparao Street, Beside Rajkumari Street, Vijayawada, NTR District Andhra Pradesh - 520001
1. Whereas the applicant bank has instituted an application U/s 19 of the recovery of Debts due to banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M. or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28/06/2024,** you are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 31st day of May, 2024
Signature of the Officer Authorized to Issue Summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A 362 OF 2024

Between:
M/s.AXIS BANK LIMITED, Rep. by it's Authorized Officer Mr.Chokkakula Varun Prajnnvardhan, Office at No. 43-9-141, 4th Floor, Sri Gayatri Towers, Srikanya Main Road, Dondaparthy,Visakhapatnam-530016. **...Applicant Bank**
1) **M/s.Sri Venkateswara Agencies,** Rep. by its Prop. Kothamasu Naga Manikanta Krishna, D.No.16-9, Gudivada Road, Bapulapadu, Krishna District, Andhra Pradesh-522110.
2) **Mr.Kothamasu Naga Manikanta Krishna,** S/o. Kothamasu Madhusudan Rao, R/o. D.No.2-55, Chinaboyinapalu, Main Road, Musunuru Mandal, Krishna District, Andhra Pradesh-521207. **... Defendants**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO.D.1 & D.2 BY WAY OF PAPER PUBLICATION

D.1. M/s.Sri Venkateswara Agencies, Rep. by its Prop. Kothamasu Naga Manikanta Krishna, D.No.16-9, Gudivada Road, Bapulapadu, Krishna District, Andhra Pradesh-522110.
D.2. Mr. Kothamasu Naga Manikanta Krishna, S/o. Kothamasu Madhusudan Rao, R/o. D.No.2-55, Chinboyinapalu, Main Road, Musunuru Mandal, Krishna District, Andhra Pradesh-521207.
1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2024,** you are directed to collect the copy of the application and annexture on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of the Tribunal on this the 31st Day of May, 2024.
Signature of the Officer, Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A 382 OF 2024

Between:
M/s. AXIS BANK LIMITED, Rep. by it's Authorised Officer Mr.Chokkakula Varun Prajnavardhan, Office at No. 43-9-141,4th Floor, Sri Gayatri Towers, Sri Kanya Main Road, Dondaparthy,Visakhapatnam-530016. **...Applicant Bank**

AND

To,
1) M/s.SL COTTON TRADERS, Rep. by its Prop. Thumati Sri Lakshmi, Plot No. 201, Dandamudi Enclave, O Lane, Chaitanyapuri, Guntur Dist-522007.
2) Mr.VATTURU SURESH, W/o. Narakunka Veera Vara Prasad, R/o. Plot No.201, Dandamudi Enclave, O Lane, Chaitanyapuri, Guntur Dist-524240. Andhra Pradesh. **...Defendants**

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS No. D1 & D2 BY WAY OF PAPER PUBLICATION

D.1. M/s. SL COTTON TRADERS, Rep. by its Prop. Thumati Sri Lakshmi, Plot No. 201, Dandamudi Enclave, O Lane, Chaitanyapuri, Guntur, Guntur District, Andhra Pradesh-522007.
D.2. Mr. VATTURU SURESH, W/o. Narakunka Veera Vara Prasad, R/o. Plot No. 201, Dandamudi Enclave, O Lane, Chaitanyapuri, Guntur, Guntur District, Andhra Pradesh-524240.
1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M or at such time immediately thereafter according to the convenience of Tribunal on **27-06-2024,** you are directed to collect the copy of the application and annexture on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 31st Day of May, 2024.
Signature of the Officer, Authorized to issue summons

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A 363 OF 2024

Between:
M/s. Axis Bank Limited, Rep. by its Authorized Officer Mr. Chokkakula Varun Prajnavardha, Office at No.43-9-141, 4th Floor, Sri Gayatri Towers, Srikanya Main Road, Dondaparthy, Vishakapatnam-530016. **...Applicant Bank**

And

To,
1) **M/s.Gutta Sai Bharatwaj,** Rep.its Prop. Gutta Sai Bharatwaj, D.No.5-74, Epuru, Opp. Kalyana Mandapam, Bapulapadu Village & Mandal, Krishna District, Andhra Pradesh-521105.
2) **M/s.Gutta Sai Bharatwaj,** S/o. D.No.5-87, Epuru, Hanuman Nagar, Tallamudi, Gogunta, Eluru District, Andhra Pradesh-521105. **...Defendants**

SUBSTITUTEDSERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO.D.1 & D.2 BY WAY OF PAPER PUBLICATION

D.1. M/s.Gutta Sai Bharatwaj, Rep. its Prop.Gutta Sai Bharatwaj, D.No.5-74, Epuru, Opp. Kalyana Mandapam, BapulapaduVillage & Mandal, Krishna District, Andhra Pradesh-521105.
D.2. M/s.Gutta Sai Bharatwaj, S/o. D.No.5-87, Epuru, Opp. Hanuman Nagar, Tallamudi, Gogunta, Eluru District, Andhra Pradesh-521105.
1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 A.M. or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2024,** you are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of the Tribunal on this the 31st Day of May, 2024.
Signature of the Officer, Authorised to issue summons

ఆలు, ఉల్లి ధర పైపైకి

- ఎగిసిన టోకు ద్రవ్యోల్బణం
- మేలో 2.61 శాతంగా నమోదు
- 15 నెలల గరిష్ట స్థాయికి చేరిక

న్యూఢిల్లీ : అహారోత్పత్తుల ధరలు అమాంతం పెరగడంతో దేశంలో టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) ఎగిసి పడింది. 2024 మేలో 2.61 శాతానికి ఎగిసి.. 15 నెలల గరిష్ట స్థాయికి చేరినట్లు ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 2023లో 3.85 శాతం పెరిగింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. 2023 మేలో 3.48 శాతంగా నమోదయ్యింది. గడిచిన నెలలో అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం ఏకంగా 9.82 శాతానికి ఎగిసింది. ఈ సూచీ గతేడాది ఇదే నెలలో 1.63 శాతంగా ఉంది. టోకు కూరగాయల ధరలు 32.42 శాతం పెరిగాయి. ఈ సూచీ గతేడాది మేలో 20.5 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో 18.1 శాతంగా ఉన్న ఆలు ధరల సూచీ.. గడిచిన నెలలో ఏకంగా 64 శాతం ఎగిసింది. ఉల్లి ధరలు 7.25 శాతం నుంచి 58 శాతానికి పెరిగాయి. గడిచిన మే నెలలో ప్రాథమిక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 7.2 శాతానికి చేరింది. ఏప్రిల్‌లో ఇది 5.01 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన నెలలో ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం సూచీ యథాతథంగా 1.4 శాతంగా చోటు చేసుకుంది. తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం రెట్టింపై 0.8 శాతానికి చేరింది.

కేజ్రీవాల్ బెయిల్‌పై 19న విచారణ

న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ సిఎం, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 19న విచారణ చేపడతామని ఢిల్లీ కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంలో సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని ఇడి కోరడంతో .. అదనపు సెషన్స్ జడ్జి ముకేష్ కుమార్ ఈ కేసు విచారణను వాయిదా వేశారు. ఈ కేసును ఈ నెల 25కి వాయిదా వేయాల్సిందిగా ఇడి జడ్జిని కోరింది. దీంతో ఈ నెల 19న విచారణ చేపతామని కోర్టు పేర్కొంది. నిందితుడు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున తదుపరి విచారణ సమయంలో ఆయన వివరణను పరిగణనలోకి తీసుకుంటామని జడ్జి స్పష్టం చేశారు.

కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితి, చికిత్సను నిర్ధారించేందుకు నియమించిన మెడికల్ బోర్డ్ చర్చల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన భార్యను అనుమతించేలా ఆదేశించాలని కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను శనివారానికి వాయిదా వేశారు. దీనిపై స్పందించాలని సంబంధిత జైలు అధికారులను జడ్జి ఆదేశించారు. ఈ కేసులో వైద్యపరమైన కారణాలతో మధ్యంతర బెయిల్‌ను కోరుతూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఈ నెల 5న ఢిల్లీ కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

సిక్కింలో వర్షబీభత్సం

- ఆరుగురు మృతి

సిక్కిం : ఉత్తర సిక్కింలో భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించాయి. పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడి ఆరుగురు మరణించారు. 1500 మందికి పైగా పర్యాటకులు ప్రమాదంలో చిక్కుకుపోయారు. అధికారులు శుక్రవారం అందించిన సమాచారం ప్రకారం సంగ్‌కలంగ్‌లో ఇటీవల కొత్తగా నిర్మించిన బెయిలీ బ్రిడ్జి కూలడంతో మంగన్, డిజాంగ్, చుంగ్‌తాంగ్ ప్రాంతాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లకు అడ్డంగా బండరాళ్లు పడి రోడ్లన్నీ మూసుకుపోవడంతో అన్ని గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి.. దీంతో అక్కడి ప్రజలు అంధకారంలోనే గడుపుతున్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గురుదాంగ్మార్ లేక్, యుంతంగ్ వ్యాలీల్లో వందలాది మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఉత్తర సిక్కిం ప్రాంతంలో మొబైల్ నెట్‌వర్క్ సేవలకు కూడా అంతరాయం ఏర్పడింది. సిక్కిం సిఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ ఉత్తర జిల్లా యంత్రాంగం, పోలీసు, ఇతర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. పునరావాసం, తాత్కాలిక నివాసాలకు ఏర్పాట్లు చేస్తున్నామని సిఎం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రవాసీయులు కేరళ జీవనాడి

- కువైట్ నుండి కొచిన్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న భారతీయుల మృతదేహాలు
- కేరళ సిఎం విజయన్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రుల నివాళి

కోచి : ప్రవాసీయులు కేరళకు జీవనాడి వంటివారని, ఇంతమంది ఈ అగ్నిప్రమాదంలో మరణించడం దేశానికి తీరని నష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యానించారు. కువైట్ అగ్ని ప్రమాదంలో మరణించిన 45మంది భారతీయుల మృతదేహాలు కొచిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి శుక్రవారం చేరుకున్నాయి. మృతి చెందినవారిలో 23మంది మలయాళీలే. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు విమానాశ్రయానికి చేరుకుని మృతులకు నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం 10.30గంటలకు ఈ మృతదేహాలను తీసుకుని భారత వాయు సేనకు చెందిన విమానం ఇక్కడ ల్యాండ్ అయింది. కోచి విమానాశ్రయం వద్ద పినరయి విజయన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సంఘటన తర్వాత కువైట్ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందని అన్నారు. భారత ప్రభుత్వం కూడా సరైన సమయంలో చక్కగా జోక్యం చేసుకుందని పేర్కొన్నారు. మృతదేహాల శవపేటికలపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు.

మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

స్వస్థలాలకు మృతదేహాల తరలింపు

ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు తరలించారు. తర్వాత అదే విమానం మిగిలిన మృతదేహాలను తీసుకుని సాయంత్రం నాలుగు గంటలకు ఢిల్లీ చేరుకుంది. విమానంలో మృతదేహాలతోపాటు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్, తమిళనాడు మైనారిటీ సంక్షేమం, ప్రవాస తమిళుల సంక్షేమ మంత్రి కెఎస్ మస్తాన్ వున్నారు. వారు కూడా కొచిన్ ఎయిర్‌పోర్టులో నివాళులర్పించారు. 45 మృతదేహాలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్‌కు సంబంధించిన ప్రక్రియ అంతా విమానాశ్రయంలోనే జరిగింది. మృతుల కుటుంబీకులు, బంధువులు అందరూ విమానాశ్రయంలో తమవారి కోసం వేచిచూడడం కనిపించింది. తమిళనాడుకు చెందిన వారి మృతదేహాలను రోడ్డు మార్గంలో తరలించారు. విమానాశ్రయం వెలుపల అంబులెన్సులు బారులు తీరి కనిపించాయి. కేరళ ప్రభుత్వ అభ్యర్ధన మేరకు మృతదేహాలను తీసుకురావడానికి విదేశాంగ శాఖ ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిందని కేరళ రెవెన్యూశాఖ మంత్రి కె.రాజన్ చెప్పారు. కేరళ అధికార ప్రతినిధిగా వెళ్ళేందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జికి కువైట్ వెళ్లడానికి కేంద్రం అనుమతి నిరాకరించడంపై కేరళ ప్రతిపక్ష నేత విమర్శించారు.

మరో భారతీయుడు మృతి

అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో భారతీయుడు శుక్రవారం మరణించాడని కువైట్ విదేశాంగ మంత్రి విలేకర్లకు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య 46కి పెరిగిందని అధికారులు తెలిపారు. భవనం కింద అంతస్తులో గార్డు రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని భావిస్తున్నారు.

మాటలకందని విషాదం

కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాద విషాదం మాటలకందనిదని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ వ్యాఖ్యానించారు. ప్రవాసీల పట్ల, వారి కఠోర శ్రమ పట్ల కేంద్ర, రాష్ట్రాలకు చాలా గౌరవం వుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సురేష్ గోపి వ్యాఖ్యానించారు. ఈ విషాదం చాలా బాధాకరమైందని అన్నారు. ఈ ప్రమాద మృతుల్లో ఒడిషాకు చెందిన ఇద్దరు వ్యక్తులు కూడా వున్నారు. వారి మృతికి ఒడిషా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వీరి మృత దేహాలు శుక్రవారం సాయంత్రానికి ఢిల్లీ నుండి ఒడిషా చేరుకున్నాయి.

రైతుల హత్యకు శివరాజ్‌సింగ్‌దే బాధ్యత

- నియామకాన్ని రద్దు చేయాలి : ఎస్‌కెఎం, ఎఐకెఎస్

న్యూఢిల్లీ : పోలీసులతో కాల్పులు జరిపించి, 2017లో ఆరుగురు రైతుల హత్యకు బాధ్యుడైన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిగా నియమించడాన్ని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ మేరకు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి. ఎస్‌కెఎం తన ప్రకటనలో 'కనీస మద్దతు ధర, రుణమాఫీ కోసం, దేశంలో పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్‌లో 2017 జూన్ 6న ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులు జరిపించి ఆరుగురు రైతులను హత్య చేశారు' అని విమర్శించింది. దేశంలో వ్యవసాయ సంక్షోభం కారణంగా ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మొదటి క్యాబినెట్ సమావేశం విఫలమైందని, రైతులకు అనుకూలంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఎస్‌కెఎం విమర్శించింది. కనీస మద్దతు ధర కోసం సి2 ప్లస్ 50 పర్సెంట్ ఫార్ములాపై హామీ, రుణాల మాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణ రద్దు, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, బీమా – పెన్షన్ హామీ వంటి పెండింగ్‌లో డిమాండ్లపైనా, ప్రతి రైతు కుటుంబానికి సగటు నెలకు రూ.500 చొప్పున అందజేసే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన బకాయిలు రూ.20 వేల కోట్లు విడుదల వంటి అంశాలపై ఎన్‌డిఎ క్యాబినెట్ ఎలాంటి నిర్ణయాలను ప్రకటించలేదని పేర్కొంది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో 159 గ్రామీణ నియోజకవర్గాల్లో ఓటమి నుంచి ఎన్‌డిఎ, బిజెపి ఎటువంటి పాఠాలు నేర్చుకోలేదని ఈ వైఖరి స్పష్టం చేస్తోందని ఎస్‌కెఎం విమర్శించింది. రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, చిన్న ఉత్పత్తిదారులు ఐక్యం కావాలని, దేశవ్యాప్తంగా మరో దశ ప్రజా ఉద్యమాలకు తమను తాము సిద్ధం చేసుకోవాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది. బిజెపి ఎంపి, సినీ నటి కంగనా రనౌత్‌ను మహిళా సెక్యూరిటీ గార్డు చెంప దెబ్బ కొట్టడం సమర్ధనీయం కాదని ఎస్‌కెఎం తెలిపింది. చారిత్రాత్మక రైతు ఉద్యమానికి వ్యతిరేకంగా కంగనా రనౌత్ అహంకారపూరిత, దురుద్దేశపూరిత ప్రకటనలను ఎస్‌కెఎం విమర్శించింది. చౌహాన్‌ను వ్యవసాయశాఖ మంత్రిగా నియమించడాన్ని ఎఐకెఎస్ ఖండించింది. మధ్యప్రదేశ్‌లో మందసౌర్‌లో జరిగిన ఘటనకు చౌహాన్ బాధ్యత వహించాలని స్పష్టం చేసింది. 17వ విడత పిఎం కిసాన్ నిధిని విడుదల చేయాలనే కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని కేవలం కంటి తడుపు చర్యగా అభివర్ణించింది.

యడ్యూరప్పకు ఊరట

- తదుపరి విచారణ వరకూ అరెస్టు చేయొద్దని హైకోర్టు ఆదేశం

బెంగళూరు : పోక్సో చట్టం కింద నమోదైన కేసులో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పకు ఆ రాష్ట్ర హైకోర్టు ఊరట కలిగించింది. తదుపరి విచారణ వరకూ అరెస్టు చేయవద్దని పోలీసుల్ని శుక్రవారం ఆదేశించింది. 17 ఏళ్ల బాలికపై వేధింపుల కేసులో యడ్యూరప్పకు వ్యతిరేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు (పోక్సో కోర్టు) గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ ఒక పిటీషన్‌ను, సెషన్ కోర్టు జారీ చేసిన అరెస్టు వారెంట్ ఆధారంగా తనను అరెస్టు చేయవద్దని కోరుతూ మరొక పిటీషన్‌ను హైకోర్టులో ఆయన దాఖలు చేశారు. ఈ పిటీషన్లను శుక్రవారం జస్టిస్ కృష్ణ ఎస్ దీక్షిత్ విచారించారు. ఈ కేసు విచారణ కోసం సిఐడి ముందు యడ్యూరప్ప హాజరైన విషయాన్ని, విచారణకు సహకరించిన విషయాన్ని కోర్టు గుర్తించింది. ఈ నెల 17న సిఐడి ముందు విచారణకు హాజరవుతానని యడ్యూరప్ప తెలిపిన విషయాన్ని ప్రస్తావించింది. దీంతో తదుపరి విచారణ వరకూ యడ్యూరప్పను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2012 ఫిబ్రవరిలో సహాయం కోరి తన తల్లితోపాటు వచ్చిన 17 ఏళ్ల బాలికపై యడ్యూరప్ప తన నివాసంలోనే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే.

నావికుల గౌరవ వందనం స్వీకరిస్తున్న రాజ్‌నాథ్ సింగ్

నౌకాదళం, సముద్ర భద్రతపై దృష్టి

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ప్రజాశక్తి – ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

సరిహద్దుల వద్ద శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పడంలో ఇప్పటికే విజయం సాధించామని, ప్రస్తుతం నౌకాదళం, సముద్ర భద్రతపై పూర్తి దృష్టి పెట్టామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఆయన రెండోసారి రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి శుక్రవారం భారత నావికాదళం కార్యాచరణ – సంసిద్ధతను సమీక్షించడానికి విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్‌ను సందర్శించారు. ఐఎన్ఎస్ జలాశ్వలో నిర్వహించిన 'డే ఎట్ సి' కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ నౌకలు, జలాంతర్గాములు, విమానాల డైనమిక్ ఆపరేషన్లను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దులపై దృష్టి సారించి జాతీయ భద్రతను బలోపేతం చేయడమే తన పర్యటన ఉద్దేశమన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, సుదూర ప్రాంతాలను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించడం వంటిని లక్ష్యాలుగా చేరుకున్నామని వెల్లడించారు. తన రెండో విడత పదవీ కాలంలో సముద్ర భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. భారత నౌకాదళం నిరంతరం బలపడుతోందని, షిప్‌యార్డులు విస్తరిస్తున్నాయని, విమాన వాహక నౌకలు పెరుగుతున్నాయని చెప్పారు. సన్ రైజ్ ఫ్లీట్ సిబ్బంది సంప్రదాయ బారాఖానాతో 'డే ఎట్ సీ' ముగిసింది. తొలుత విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్న రక్షణ మంత్రికి ఘన స్వాగతం లభించింది. మంత్రి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ ఉన్నారు.

జూలై 22 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు!

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఈ సమావేశాల్లోనే 2024–25 సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను సమర్పించే అవకాశం ఉంది. ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన మోడీ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను జూలై 22న సమావేశాలు ప్రారంభం రోజే లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించనున్నట్లు పేర్కొంది. బడ్జెట్ సమావేశాల తేదీలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌ను మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024–25 సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సిద్ధమైనట్లు సమాచారం.

24 నుంచి 18వ లోక్‌సభ తొలి సమావేశాలు

18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈనెల 24 నుంచి, రాజ్యసభ సమావేశాలు 27 నుంచి ప్రారంభం కానున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. జులై 3 వరకూ ఎనిమిది రోజులపాటు ఉభయ సభల సమావేశాలు కొనసాగనున్నాయి.

26న స్పీకర్ ఎన్నిక

జూన్ 24, 25 తేదీల్లో ఎన్నికైన ఎంపిల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. ఆ తర్వాత 26న కొత్త లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకుంటుంది. ఆ పదవికి అభ్యర్థులకు మద్దతు తెలిపే తీర్మానాల నోటీసులను 25న మధ్యాహ్నం 12 గంటల్లోగా అందించాలని లోక్‌సభ సచివాలయం ఇప్పటికే తెలిపింది. ఆ తరువాత జూన్ 27న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో రానున్న ఐదేళ్లలో ప్రభుత్వం చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వెల్లడించనున్నట్లు తెలిసింది. రాష్ట్రపతి ప్రసంగం తరువాత ప్రధాని నరేంద్రమోడీ తన మంత్రిమండలిని పార్లమెంట్‌కు పరిచయం చేయనున్నారు. ఆ తరువాత రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది. అనంతరం ప్రధాని సమాధానం ఇవ్వనున్నారు.

ఆఫ్రికన్ వలసలను అడ్డుకోవడంపై జి-7 నేతల దృష్టి

రోమ్: ధనిక దేశాల కూటమి జి–7 శిఖరాగ్ర సమావేశం రెండవ రోజున ఆఫ్రికన్ వలసలను ఎలా అడ్డుకోవాలనేదానిపై దృష్టి పెట్టింది. ఆఫ్రికా, మధ్య ప్రాచ్యం, ఆసియాలో యుద్ధాలు, పేదరికం వల్ల వలసపోతున్న ప్రజలు యూరోపియన్ యూనియన్‌లోకి ప్రధాన మార్గాల్లో ఒకటిగా ఉన్న ఇటలీ, జి–7కి అధ్యక్షురాలిగా ఉంది. అందునా అక్కడ పచ్చి మితవాద ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇటీవల ఇయు పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో మితవాద శక్తులు బలం పుంజుకున్నాయి. మితవాద శక్తుల ప్రధాన ఎజెండా అయిన వలసలను అడ్డుకోవడం. కాబట్టి దీనిపై జి7 దృష్టి పెట్టడంలో ఆశ్చర్యం లేదు. ఇటలీలో కరడు గట్టిన ప్రధాన మంత్రి జార్జియా మెలోని అధికారం చేపట్టిన తరువాత వలసలను అడ్డుకునేందుకు క్రూరమైన చర్యలు చేపట్టారు. దీంతో సముద్రంలో పలు బోట్లు ప్రమాదానికి గురై పెద్ద సంఖ్యలో వలసవాసులు జల సమాధి అయ్యారు. వీరంతా బదుతకు తెరువు కోసం , ప్రాణ రక్షణ దేశం కాని దేశాలకు వేరే గత్యంతరం లేని స్థితిలో బయల్దేరిన వలస కార్మికులు, పేదలే. ఇటలీ చర్యలు అంతర్జాతీయంగా విమర్శలకు గురయ్యాయి. ఈ సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానితుని హోదాలో హాజరయ్యారు.

జి-7 నేతలు

మోడీ నేతృత్వంలోని బిజెపి భారత్‌లోకి వలసలను నివారించే పేరుతో వివక్షాపూరితమైన సిఎఎ చట్ట సవరణలను తీసుకొచ్చింది. ఉక్రెయిన్ వేదికగా నాటో రష్యాతో సాగిస్తున్న యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయాలని జి–7 నిర్ణయించింది. ఉక్రెయిన్‌కు మరింత ఆర్థిక సాయాన్ని అందించడం, రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించడం, అమెరికా, ఇయులో రష్యన్ ఆస్తులను స్తంభింపజేయడం వంటి చర్యలకు జి–7 పూనుకుంది. ఉక్రెయిన్‌కు సాయంగా 5వేల కోట్ల డాలర్లను సమీకరించడానికి తమ దేశాల్లోని రష్యన్ ఆస్తులను తాకట్టు పెట్టాలని ఈ కూటమి నిర్ణయించింది. ఉక్రెయిన్ వెనకడుగు వేయకుండా వీరోచితంగా పోరాడుతోందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రశంసించారు. చైనా పారిశ్రామికాభివృద్ధిని దెబ్బతీయడమే లక్ష్యంగా ఆ దేశంపై ఆంక్షల గురించి జి–7 నేతలు కూడా చర్చించారు.

ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు రష్యా షరతులు!

కొత్త ప్రతిపాదనకు గడువు విధించిన పుతిన్

మాస్కో : ఉక్రెయిన్ యుద్ధాన్ని వాస్తవంగా ముగించడానికి కొన్ని షరతులను రష్యా ప్రతిపాదించింది. డాన్‌బాస్ నుండి ఉక్రెయిన్ తన బలగాలను ఉపసంహరించి, నాటో కూటమిలో చేరాలన్న ఉద్దేశ్యాన్ని విరమిస్తే తక్షణమే కాల్పుల విరమణకు చర్చలు జరిపి, అమలు చేయడానికి రష్యా సుముఖంగా వుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్‌లో పూర్తిగా యుద్ధాన్ని ఆపేందుకు ఈ అవకాశాన్ని రష్యా ప్రతిపాదిస్తోందని చెప్పారు. మరో మాటలో చెప్పాలంటే చరిత్రలో విషాదకరమైన అధ్యాయపు పేజీని మార్చేయాలని కోరుతున్నామని పుతిన్ పేర్కొన్నారు. విదేశాంగ శాఖ ఉన్నతాధికారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కొత్త ప్రతిపాదనకు నిర్దిష్టంగా గడువు తేదీ వుంది, అంతేకానీ ఇదేమీ తాత్కాలిక కాల్పుల విరమణ లేదా ఘర్షణలను స్తంభింపచేయాలని కోరడం లేదని పుతిన్ హెచ్చరించారు. డాంటెస్క్, లుహాన్స్క్ ప్రాంతాల నుండి ఉక్రెయిన్ బలగాలు పూర్తిగా ఉపసంహరించబడాలని ఆయన స్పష్టం చేశారు. ఖెర్సాన్, జపోరిజిజియా ప్రాంతాల నుండి కూడా వైదొలగాలని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని తేల్చి చెప్పారు. దీనిపై నిర్ణయం తీసుకోవడానికి, నాటోలో చేరిక యత్నాల విరమణపై అధికారిక సమాచారం ఇవ్వడానికి తాము సిద్ధమేనని కీవ్ ప్రకటించిన వెంటనే బలగాల వాస్తవ ఉపసంహరణ చేపడతామని చెప్పారు. ఆ మరుక్షణమే కాల్పుల విరమణకు ఆదేశాలు జారీ చేస్తామని, చర్చలు ప్రారంభిస్తామని తెలిపారు. రష్యన్ మాట్లాడే ప్రజల హక్కులు, ప్రయోజనాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పరిరక్షించబడతాయనే విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. కొత్త ప్రాదేశిక వాస్తవికతలన గుర్తించాల్సి వుందన్నారు.

ద్వైపాక్షిక బంధం బలోపేతమే లక్ష్యం

- బ్రిటన్, ఫ్రాన్స్, ఉక్రెయిన్ నేతలతో మోడీ చర్చలు

అపూలియా, ఇటలీ : ద్వైపాక్షిక సంబంధాలను, పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా, ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్స్కీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమానియెల్ మాక్రాన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. జి–7 సదస్సు నేపథ్యంలో ఈ భేటీలు చోటు చేసుకున్నాయి. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మోడీ జరుపుతున్న విదేశీ పర్యటన ఇది.

రష్యా, ఉక్రెయిన్ ఘర్షణలకు సంబంధించిన వివిధ అంశాలపై మోడీకి జెలెన్స్కీ వివరించారు. చర్చలు, దౌత్య పరిష్కారాల ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించుకోవాలన్నది భారత్ వైఖరని మోడీ స్పష్టం చేశారు. గతేడాది మేలో హిరోషిమా సదస్సులో కూడా జెలెన్స్కీతో మోడీ భేటీ అయ్యారు.

భారత్, బ్రిటన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకై చర్యలు తీసుకోవడానికి మోడీ, రిషి సునాక్ తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. "రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక సహకారం, ప్రజల మధ్య సంబంధాలు వంటి పలు రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను ఇరువురు నేతలు సమీక్షించారు. 2030 వరకు అనుసరించాల్సిన ప్రణాళిక అమలుపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల్లో పురోగతిని సమీక్షించారు." అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రక్షణ, అణు, రోదసీ రంగాల్లో ఫ్రాన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి గల మార్గాలపై మాక్రాన్‌తో మోడీ చర్చించారు. కీలకమైన అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొత్త స్థాయిలకు తీసుకెళ్లాలని ఇరుపక్షాలు నిర్ణయించాయని జైస్వాల్ తెలిపారు.

ఇటలీ ప్రధాని జార్జియా మెలోనితో మాట్లాడుతున్న మోడీ

పోషకాహార లోపంతో దయనీయ పరిస్థితులు !

- గాజాలో పరిణామాలపై కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్
- తాజా దాడుల్లో 9మంది మృతి

గాజా : ఇజ్రాయిల్ మూర్ఖత్వం, దురహంకారం గాజాలో బాలల ఉసురు తీస్తోంది. మానవతా సాయం సరఫరాలకు వీల్లేకుండా దారులన్నీ మూసివేయడంతో గాజాకు ఆహార సరఫరాలు నిలిచిపోయాయి. దీంతో ఆకలితో పిల్లలు అల్లాడుతున్నారు. తాజాగా సరైన పోషకాహారం లేక ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో 14ఏళ్ల ముస్తఫా హిజాజి మరణించాడు. గత రెండు మాసాలుగా గాజాలోకి ఎలాంటి పోషకాహార పదార్థాలు రాలేదని పాలస్తీనా ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం 200మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, వీరికి త్వరలో ఎలాంటి సప్లిమెంట్ అందని పక్షంలో మృత్యువుకు చేరువయ్యే ప్రమాదముందన్నారు. గాజా ఆరోగ్య వ్యవస్థ చాలా దయనీయమైన స్థితిలో వుందని వైద్య సరఫరాలు, ఇంధన కొరత కారణంగా సక్రమంగా వైద్య సేవలు అందించలేకపోతున్నామని కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ హొసామ్ అబూ సఫియా ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మైదా పిండి తప్ప మరే విధమైన ఆహారపదార్థాలు అందుబాటులోవుండడం లేదని, తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. పశు సంపద లేకుండా పోయిందని, దాంతో ఎలాంటి మాంసం లేదని, ప్రొటీన్ల లోపం తీవ్రంగా వున్నందువల్ల కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వు వంటి వాటి కోసం అదనపు చికిత్సలు చేయాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. రెండు మాసాల క్రితమే ఉత్తర గాజాలో పోషకాహార లోపంతో 26మంది పిల్లలు మరణించారు. సరైన ఆహారం లేక సుదీర్ఘకాలం ఇదే పరిస్థితి వుంటే పిల్లల్లో చాలా తీవ్రమైన పర్యవసానాలు ఎదురవుతాయన్నారు.

37,266కు పెరిగిన మరణాలు

మరోవైపు ఇజ్రాయిల్ హెలికాప్టర్ గన్‌షిప్‌లు, అటాక్ డ్రోన్‌లు, యుద్ధ విమానాలు రఫాపై దాడులు కొనసాగిస్తున్నాయి. మరోవైపు వీధుల్లో ఎక్కడ చూసినా పోరాట దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 37,266మంది మరణించారు. 85,102మంది గాయపడ్డారు. గత 24గంటల్లో ఒక నివాస భవనంపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ముగ్గురు పిల్లలతో సహా ఏడుగురు మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. తూర్పు రఫాలో మరో ఇద్దరు చనిపోయారు.

పోరాటాలతో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఒడిపోవాల్సి వచ్చిందన్నారు. వేతనాల పెంపు కోసం అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు ఇతర ఉద్యోగులు ఆందోళన నిర్వహించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపికి 40శాతం ఓట్లు వస్తే స్టీల్ ప్లాంట్ ఉన్న విశాఖపట్నం జిల్లాలో 30శాతమే వచ్చాయని తెలిపారు. ఇటీవల జరిగిన మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంబానీ, గౌతమ్ అదానీ వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేసేలా సంస్కరణలు తేవాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వానికి ఇటీవల లేఖ రాసిందని చెప్పారు. రాష్ట్రాల హక్కులు తొలగించేలా, రైతులకు ఆదాయం తగ్గేలా, కార్మికుల హక్కులు తీసేసే విధంగా రాబోయే కాలంలో సంస్కరణలు రాబోతున్నాయని చెప్పారు. విపరీతమైన భారాలు ప్రజలపై పడబోతున్నాయని, వీటికి వ్యతిరేకంగా పోరాటాల ఉధృతమవుతాయని చెప్పారు. గతం కంటే ఈ సారి పట్టుదలగా ఉధృతంగా పోరాటం చేస్తే విజయం సులువుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల్లో చావు దెబ్బతిన్న వైసిపికి బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. తమకు 15 మంది ఎంపిలు ఉన్నారంటూ జగన్ బిజెపికి మద్దతు ఇచ్చే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజల తరపున, ఎన్‌డిఎ ప్రజా వ్యతిరేక విధానాలపైనా పోరాటం చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు హామీలపై చంద్రబాబు సంతకాలు చేయడాన్ని స్వాగతించారు. కేంద్రప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు భజన చేస్తారా, లేదంటే ఒత్తిడి చేసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుతారో తేల్చుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో ఉంచితే రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి, నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజధాని అమరావతిని భవిష్యత్తులో ఎవరూ కదిలించకుండా చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకునే ప్రమాదకరమైన నిర్ణయాలపై టిడిపి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో వేచి చూడాలని చెప్పారు. రాష్ట్రానికి బిజెపి చేసిన ద్రోహంపై, విభజన హామీలు అమలు, ప్రత్యేక హోదా సాధన కోసం పోరాటం చేయాల్సిందేనని తెలిపారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోకి కొత్త తరాన్ని తీసుకురావాలని చెప్పారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ 72 ఏళ్ల పోరాట చరిత్ర పర్సకు ఉందన్నారు. సింగరేణిలో సాధారణ ఉద్యోగిగా చేరిన నాటి నుంచే కార్మిక సమస్యలపై యాజమాన్యానికి లేఖలు రాశారని వివరించారు. పత్రిక ద్వారా కార్మిక వర్గాన్ని చైతన్యపరిచారని తెలిపారు. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, పర్స అల్లుడు మంతెన సీతారాం మాట్లాడుతూ పరిపూర్ణ కమ్యూనిస్టు జీవితాన్ని పర్స గడిపారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దళ నాయకుడిగా ఉండి జైలు జీవితం గడిపారని చెప్పారు. పర్స చూపిన ఆదర్శ బాటలో నడవాలని అధ్యక్షత వహించిన ఎవి నాగేశ్వరరావు అన్నారు. పర్సతో ఉన్న జ్ఞాపకాలను ఆయన కుమార్తెలు లీలా, పద్మ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆఫీస్‌బేరర్స్ వి ఉమామహేశ్వరరావు, కె ఉమామహేశ్వరరావు, పి అజయ్ కుమార్, ధనలక్ష్మి, కె సుబ్బరావమ్మ, కెఆర్ఎస్ మూర్తి, రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు పాల్గొన్నారు. అంతకుముందు పర్స చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వరాల వర్షం

వర్షాకాలం వచ్చింది
హర్షాన్ని మోసుకొచ్చింది
కరిమబ్బు కరుణ చూపింది
చిరు జల్లే ఇల కురిసింది
పుడమి తల్లి పులకించింది
అడవి మల్లె అరవిచ్చింది
రైతు మనసు పులకించింది
గంతులేసి తెగ ఆడింది
కాడి మేడి జత కుదిరింది
మడి ముంగిలిలో వాలింది
హలమై పొలమే దున్నింది
ఫల సాయమునే ఇచ్చింది
జీవులన్నీ ప్రణమిల్లాయి
పూవులన్ని పరిమళించాయి
కరువు కాటకాలు తీరాయి
తరువులే గురువులు అయ్యాయి

– గుండాల నరేంద్రబాబు
తెలుగు సాహిత్య పరిశోధకులు
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,
తిరుపతి, సెల్ : 94932 35992



దారి చూపండి

చిన్నారులూ, ఈ గజిబిజి గదుల్లోంచి లోపలికి వెళ్ళి, బయటకు వచ్చే మార్గం కనుక్కోగలరా?

ఎన్‌టి.సుజల,
8వ తరగతి,
తిరుమల ఇంగ్లీషు మీడియం స్కూలు,
రాజమహేంద్రవరం.

- బి.దత్తాత్రేయని,
6వ తరగతి,
అనంతసాగర్, సిద్ధిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కుంచె పడితే బొమ్మ పడాల్సిందే!

కళ్లముందు కనిపించే దృశ్యాలకు, కలల ప్రపంచంలోని ఊహలకు ప్రాణం పోసేది చిత్రకళ. సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్నా... చేతితో తీర్చిదిద్దే అపురూపమైన చిత్రాలతో ఉట్టిపడే జీవకళే వేరు. సాధనతోపాటుగా కాస్తంత సృజనాత్మకత జోడిస్తే కుంచెతో అద్భుతాలే సృష్టించొచ్చునని నిరూపిస్తున్నారు అనుమకొండ సునీల్‌కుమార్. విజయవాడకు చెందిన ఆయనకు చిత్ర కళ అంటే ఎంతో ఇష్టం. చిన్నతనం నుంచి చూసి చేయటమే కాదు, ఏదైనా విషయం చెబితే అందుకు అనుగుణంగా సృజనాత్మకత శక్తితో అద్భుత చిత్రాలు గీయటం అలవాటుగా మార్చుకున్నారు. అనేక ప్రకృతి చిత్రాలు, సందేశాత్మక చిత్రాలు, ప్రముఖుల స్ఫూర్తి ముఖచిత్రాలూ గీసి, ఎన్నో ప్రశంసలు పొందారు. ఇప్పటికీ తాను బొమ్మలను సృజియిస్తూనే ఎంతోమంది భావి చిత్రకారులకు రంగుల మెళకువలపై నైపుణ్యాన్ని రంగరించి నేర్పిస్తున్నారు.

అనుమకొండ భాస్కరరావు, సరోజిని దంపతులకు సెప్టెంబర్ 30, 1961న సునీల్‌కుమార్ జన్మించారు. ఆయన తల్లి, తాత, మేనమామలు వివిధ కళల్లో అనుభవం ఉన్నవారు కావటంతో ఆ ప్రభావం కొంత సునీల్‌పై పడింది. ప్రాథమిక విద్యాభ్యాసం మాంటిస్సోరి స్కూలులోనూ, సిద్ధార్థ, ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలల్లో పూర్తయ్యింది. చదువుకునే రోజుల్లోనే రోటరీ క్లబ్ నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీల్లో 'గ్రామీణ వాతావరణం' (చుట్టూ పంటపొలాలు, ఎటుచూసినా ప్రకృతి పరవళ్లు, గేదెపై బాలుడు కూర్చుని ఉంటాడు)పై మొదటి బహుమతి వచ్చింది. ఆ బొమ్మని యునెస్కో వారు అంతర్జాతీయ గ్రీటింగ్ కార్డుగా వాడారు. అప్పటి స్కూల్ ప్రిన్సిపల్ కోటేశ్వరమ్మ, డ్రాయింగ్ టీచర్ శాంత, తల్లిదండ్రుల ప్రోత్సహంతో అనేక ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్నారు. అప్పటి రాష్ట్రపతి ఫకృద్దీన్ ఆలీ అహ్మద్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు.

ఇష్టంగానే చిత్రకళావృత్తిలో ...

మనకు ఇష్టమైన పనిని వృత్తిగా ఎంచుకునే బదులు, భృతిని ఇచ్చే డిగ్రీలనే చదువుకోవాలనే వాతావరణం, మధ్య తరగతి కుటుంబ అవసరాల నేపథ్యంలో సునీల్ కుమార్ బిఎస్‌సితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. చదువుకునే రోజుల్లోనే 'బాచీ'లో సినిమాలకు పోస్టర్స్ డిజైన్ చేశారు. 'విపుల' పత్రికలో ఇలస్ట్రేటలర్‌గా కొన్ని రోజులు ఉద్యోగం చేశారు. అప్పటికి కంప్యూటర్లు లేవు కాబట్టి బొమ్మ వేయటానికి తక్కువ సమయం, లే ఔట్ చేయటం వంటి ఇతర విషయాలకు ఎక్కువ సమయం పట్టేది. అది నచ్చక ఆ పనిని వదిలేసి, ఉపాధి కోసం మెడికల్ రిప్రజెంటేటీవ్‌గా చేరారు. ప్రమోషన్స్ ఎన్ని వచ్చినా తిరస్కరించి సమాంతరంగా చిత్రకళపై తన కృషిని కొనసాగించారు. కర్నాటక ఓపెన్ యూనివర్శిటీ ద్వారా బిఎఫ్ఎ పూర్తిచేశారు. తన సతీమణి పద్మజ ఎంతో సహకరించారు. అలా తన నైపుణ్యాన్ని పెంచుకున్న సునీల్ కుమార్ వందలాది చిత్రాలు గీశారు. ఎందరో ప్రముఖుల అభినందనలను అందుకున్నారు.

తరువాత చిత్రకళపై ఆసక్తి గల పిల్లలకు తగిన మెలకువలు నేర్పుతూ వారిని తీర్చిదిద్దాలని అనుకున్నారు. 'ఆర్ట్‌మేట్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా శిక్షణ ఇస్తున్నారు. అనేక మంది చిత్రకారులు బిఎఫ్ఎ, ఎంఎఫ్ఎ పూర్తి చేయటం కోసం స్టడీ సెంటర్‌ను ఏర్పాటుచేసి శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారెందరో నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారు.

ప్రత్యామ్నాయ కళా సంస్కృతి కోసం...

సునీల్ కుమార్ అనేక అంశాలపై ప్రబోధాత్మక చిత్రాలను గీశారు. సంస్కృతి- సంప్రదాయాలు- ప్రజాసంస్కృతి, సమాజం, ప్రపంచం, టెక్నాలజీ, ప్రకృతి వైపరీత్యాలు, తుఫాన్లు, యుద్ధాలు, శరణార్థులు, కులం- మతం- ప్రాంతం పేరిట హింసారూపాలు, అభివృద్ధి పేరుతో అడవుల నరికివేత, పర్యావరణం- పరిరక్షణ, కాలుష్యం- కారకాలు, ప్లాస్టిక్- ప్రత్యామ్నాయ వినియోగం, పరిశ్రమలు- విష వాయువులు, వ్యర్థాలతో భూతాపం, మనుషుల తప్పిదాలతో భూమి, వాయు, జల కాలుష్యాలు ఇలా అనేక అంశాలపైన తన కుంచెతో అద్భుత కళాఖండాలను సృష్టించారు. ప్రత్యామ్నాయ కళా సంస్కృతిని సమాజంలో వెలికితీయటానికి జాషువా సాంస్కృతిక వేదికతో భాగస్వామ్యమయ్యారు. తద్వారా చిత్రకళ, నాట్యం, సంగీతం, సాహిత్యం వంటి వివిధ కళల్లో అనేక కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించే యజ్ఞంలో తనవంతుగా పాత్రను పోషిస్తున్నారు.

ఫోరం ఫర్ ఆర్టిస్టు ఆధ్వర్యాన ...

విడిపోయిన ఆంధ్రరాష్ట్రంలో వెనుకబాటులో ఉన్న చిత్రకళను మెరుగుపరిచే దిశగా చిత్రకళామిత్రులైన గిరిధర్ అరసవిల్లి, శ్రీనివాస్, మల్లిక్, రమేష్ తదితరులతో 'ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్'ను సంస్థను ఏర్పాటు చేశారు. సామాజిక చైతన్యంతో ప్రపంచంలో జరుగుతున్న సమస్యలపై చిత్రకారులుగా స్పందించేందుకు ఈ సంస్థ ద్వారా కృషి చేస్తున్నారు. ఇప్పటివరకూ 28 ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో విద్యార్థినీ విద్యార్థులు, యువత, మహిళలు, సామాజిక వేత్తలు, అభ్యుదయవాదులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు భాగస్వామ్యులవుతున్నారు.

నిర్బంధాలపై తిరుగు బావుటా

కేంద్రప్రభుత్వం తెచ్చిన మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరుగుతున్న రైతులు చేసిన పోరాటం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం కార్మికుల పోరాటంపైనా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేసిన దారుణ మారణకాండ, మహిళలపై వివక్ష, భ్రూణహత్యలు వద్దంటూ తదితర సమస్యలపై నిర్వహించిన చిత్ర కళా పోటీలకు వేలాదిగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నారు. ఆయా పోటీల్లో ఎంపిక చేసిన ఉత్తమ చిత్రాలతో అనేక ప్రాంతాల్లో ప్రదర్శనలు సైతం ఏర్పాటు చేశారు. గురజాడ జయంతిని పురస్కరించుకుని 'దేశమును ప్రేమించమన్నా' అనే గీతంలో చిత్రాలను గీయమని జాషువా సాంస్కృతిక వేదిక, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కలిసి ఒక పెద్ద చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటుచేయగా ప్రజల నుంచి విశేష ప్రశంసలు వచ్చాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 2కె రన్‌లో ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

– యడవల్లి శ్రీనివాసరావు

సృజనాత్మకతతోనే గౌరవప్రద సమాజం



మానవీయ విలువలు కనుమరుగవుతున్న నేటి రోజుల్లో చిత్రకళ ద్వారా ప్రజల్లో వాటిని పెంపుదలకు కృషి చేస్తున్నాం. తద్వారా సంస్కృతి, భాషలు, జాతి ఔన్నత్యం వంటివి పెంపుదలకు కృషి చేస్తున్నాం. ఫోరం ఫర్ ఆర్టిస్ట్, ఎంబి విజ్ఞాన కేంద్రం, జాషువా సాంస్కృతిక వేదిక, ఇతర కళా సంస్థల ఆధ్వర్యంలో చిత్రకళపై ఆదరణ పెరిగేందుకు మా వంతుగా కృషి చేస్తున్నాం. సమాజంలో కళలపై అభిరుచి పెరగాలి. సృజనాత్మకత పెంపొందాలి. తద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుంది.

– అనుమకొండ సునీల్

'విశ్వంభర' విలన్ కునాల్ కపూర్

వశిష్ట దర్శకత్వంలో చిరంజీవి నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. గత కొన్ని రోజులుగా ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఇంటర్వెల్ సమయంలో వచ్చే ఒక భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను కూడా చిత్ర యూనిట్ పూర్తి చేసింది. రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో ఈ పోరాట సన్నివేశాలు చిత్రీకరించారు. విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ నటిస్తున్నారు. అతడు గతంలో నాగార్జున, నాని నటించిన దేవదాస్ చిత్రంలో ప్రత్యేక పాత్రలో నటించారు. ఆ చిత్రం తర్వాత మళ్లీ ఇప్పుడు విశ్వంభరలో నటిస్తున్నారు. వాస్తవంగా ఈ చిత్రంలో విలన్‌గా నటించే ఛాన్స్ మొదట రానా దగ్గుబాటికి దక్కింది. తను నటించే మరో చిత్రంలో పాత్రకు కాస్త దగ్గరగా ఉండటంతో విశ్వంభరకు నో చెప్పాడని సమాచారం. కునాల్ కపూర్‌తో ఇప్పటికే కొన్ని సీన్స్ కూడా చిత్రీకరించారట. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విశ్వంభర విడుదల కానుంది. యు.వి.క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష, అశికా రంగనాథ్ నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.

దుర్గేశ్‌కు అభినందనలు

ఆంధ్రప్రదేశ్ టూరిజం, కల్చర్ అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా నియమితులైన కందుల దుర్గేష్‌కు తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ నట్టి కుమార్, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జె.వి.మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని సినిమా స్పాట్స్ అభివృద్ధి చెందుతాయనీ, పరిశ్రమ బాగుపడుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తంచేశారు.

'థగ్‌లైఫ్' షూటింగ్‌లో ప్రమాదం

కమల్‌హాసన్ చిత్రం థగ్‌లైఫ్ షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. నటుడు కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. నటుడు శింబు, త్రిష, మలయాళ నటుడు జోజూ జార్జ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే రాజస్థాన్, ఢిల్లీ, కేరళ తదితర ప్రాంతాల్లో జరుపుకుని, 60 శాతం పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పాండిచ్చేరిలో చిత్రీకరణ జరుగుతోంది. అక్కడ నటుడు కమలహాసన్ ప్రతి నాయకులతో పోరాడే సన్నివేశాలను దర్శకుడు మణిరత్నం చిత్రీకరిస్తున్నారు. షూటింగ్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి మలయాళ నటుడు జోజూ జార్జ్ కిందికి దూకుతుండగా ప్రమాదానికి గురయ్యారు. దీంతో ఆయన కాలి ఎముక విరిగింది. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ సూచించినట్లుగా చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఆయన్ని కేరళలోని కొచ్చికి పంపించారు. మిగతా నటులు పాల్గొనే షెడ్యూల్ పూర్తికి చిత్ర యూనిట్ ఐరోపాకు బయల్దేరనున్నట్లు వెల్లడించింది.

'రాబిన్‌హుడ్' నుంచి శ్రీలీలపై గ్లిమ్స్

నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'రాబిన్‌హుడ్'. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. గత కొన్ని రోజులుగా ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. శుక్రవారం శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రాబిన్‌హుడ్ చిత్రం నుంచి ఫస్ట్ లుక్ గ్లిమ్స్ వీడియోను విడుదల చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. చేతిలో హ్యాండ్‌బ్యాగ్‌తో, బ్రాండెడ్ గాగుల్స్ ధరించి విమానం దిగి నడుస్తూ వెన్నెల కిషోర్‌తో 'సునామిలో టీ సైలెంట్‌గా ఉండాలి.. నాముందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అంటూ శ్రీలీల డైలాగ్ చెబుతూ సాగే గ్లిమ్స్‌ను విడుదల చేశారు. డిసెంబర్ 20న ఈ సినిమా విడుదల కానుంది.

21న 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' విడుదల

ప్రణవ్ ప్రీతం, షాజ్ఞ శ్రీ వేణున్ జంటగా నటించిన 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143' ఈనెల 21న విడుదల కానుంది. ఓ యథార్థ సంఘటన ఆధారంగా డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం ఈ కథను రూపొందించారు. ఇది టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కి, సెన్సార్ నుంచి యూఏ సర్టిఫికేట్ అందుకొంది. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ బ్యానర్‌పై కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు.

గౌతమ్ ఎంట్రీ

తెలుగు సినిమా పరిశ్రమలో హీరోల కుటుంబాల నుంచి వారసులు ఎంట్రీ ఇస్తుండటం తెలిసిందే. మహేష్‌బాబు వారసుడిగా ఆయన కుమారుడు గౌతమ్ త్వరలో సినిమాల్లోకి రాబోతున్నట్టు సమాచారం. 'వన్ నేనొక్కడినే' మూవీలో మహేష్ – గౌతమ్ తండ్రీకొడుకులుగా నటించారు. ఆ తర్వాత ఏ సినిమాలోనూ గౌతమ్ నటించలేదు. పూర్తిగా చదువుపై దృష్టి పెట్టాడు. తాజాగా గౌతమ్ వ్యాయామ వీడియోను నమ్రత అభిమానులతో షేర్ చేసుకున్నారు. దీంతో, గౌతమ్‌ని త్వరలోనే తెరంగ్రేటం చేయించనున్నట్టు ప్రచారం మొదలైంది.

గెలుపుతో ముగించాలి

- నేడు కెనడాతో చివరి లీగ్ మ్యాచ్
- పొంచివున్న వర్షం ముప్పు

ఫ్లోరిడా: సూపర్-8 బెర్త్‌ను ఇప్పటికే ఖాయం చేసుకున్న టీమిండియా.. గ్రూప్-ఎలో చివరి లీగ్ మ్యాచ్ నేడు కెనడాతో తలపడనుంది. శనివారం జరిగే ఈ మ్యాచ్‌కు వర్ష ముప్పు పొంచి వున్నట్లు ఇక్కడి వాతావరణశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. దక్షిణ ఫ్లోరిడాలో శుక్రవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, శనివారం కూడా భారీ వర్షం కురిసే అవకాశమున్నట్లు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డేశాంటిసిస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక టీమిండియా విషయానికొస్తే... ఈ గ్రూప్ నుంచి భారత్ 6పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఇప్పటికే సూపర్-8లోకి ప్రవేశించింది. ఈ గ్రూప్‌నుంచి అమెరికా(4పాయింట్లు), పాకిస్తాన్(2పాయింట్లు) 2వ బెర్త్ కోసం రేసులో నిలువగా.. ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో అమెరికా జట్టు ఓడితేనే పాకిస్తాన్‌కు ఛాన్స్ దక్కనుంది. ఇక శుక్రవారం ఐర్లాండ్-అమెరికా జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణం నిలిచిపోయింది. ఈ మ్యాచ్ రద్దు అయినా అమెరికా సూపర్-8 బెర్త్‌ను ఖాయం చేసుకుంది. టి20 ప్రపంచకప్‌లో నేపాల్-శ్రీలంక జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా తొలిసారి రద్దు అయ్యింది.

సూపర్-8కు అమెరికా...

ఐర్లాండ్‌తో శుక్రవారం జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో గ్రూప్-ఎనుంచి అమెరికా జట్టు తొలిసారి సూపర్-8లోకి దూసుకెళ్లింది. అమెరికా ఈ గ్రూప్‌లో 5పాయింట్లతో రెండోస్థానంతో ముగించింది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంపై ఆశలు పెట్టుకున్న పాకిస్తాన్ వర్షంతో ఐర్లాండ్-అమెరికా మ్యాచ్ రద్దుతో సూపర్-8 ఆశలు అడియాలయ్యాయి. తొలి లీగ్ మ్యాచ్‌లోనూ అమెరికా జట్టు పాకిస్తాన్‌ను ఓడించి తొలి సంచలనానికి తెరలేపిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కెనడాను ఓడించిన అమెరికా.. ఐర్లాండ్‌తో మ్యాచ్ రద్దుతో 5పాయింట్లతో 2వ స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పాకిస్తాన్ జట్టు అమెరికా, భారత్ చేతిలో ఓడి కెనడాపై ఘన విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో మ్యాచ్‌పై ఆశలు పెట్టుకున్నా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సూపర్-8 ఆశల కలలు చెదిరిపోయాయి.

జట్లు(అంచనా)..

ఇండియా: రోహిత్(కెప్టెన్), కోహ్లి, సూర్య కుమార్, అక్షర్, దూబే, జడేజా, హార్దిక్, పంత్ (వికెట్ కీపర్), అర్షదీప్, బుమ్రా, సిరాజ్.

టి20 ప్రపంచకప్‌లో నేడు

దక్షిణాఫ్రికా × నేపాల్
వేదిక: కింగ్స్‌టౌన్; ఉ.5.00గం॥లకు

న్యూజిలాండ్ × ఉగాండా
వేదిక: ట్రినిడాడ్; ఉ.6.00గం॥లకు

ఇండియా × కెనడా
వేదిక: ఫ్లోరిడా; రా.8.00గం॥లకు

నమీబియా × ఇంగ్లండ్
వేదిక: ఆంటిగ్వా; రా.10.30గం॥లకు

సూపర్-8లో టీమిండియా తలపడే జట్లు ఇవే..

జూన్ 20 : ఇండియా x ఆఫ్ఘనిస్తాన్ (బ్రిడ్జ్‌టౌన్; రా.8.00గం॥లకు)
జూన్ 22 : ఇండియా x బంగ్లాదేశ్ (బార్బొడాస్; రా.8.00గం॥లకు)
జూన్ 24 : ఇండియా x ఆస్ట్రేలియా (సెయింట్ లూసియా; రా.8.00గం॥లకు)

48పరుగుల లక్ష్యం.. 19బంతుల్లోనే ఛేదన

- ఒమన్‌పై ఇంగ్లాండ్ భారీ విజయం

ఆంటిగ్వా: డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ టి20 ప్రపంచకప్ సూపర్-8 రేసులోకి వచ్చింది. ఒమన్‌తో శుక్రవారం జరిగిన కీలకమైన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో సూపర్-8 దశకు చేరుకునే అవకాశాలను మెరుగుపరుచుకుంది. గ్రూప్-బిలో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఒమన్ 13.2ఓవర్లలో 47 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది 20 ప్రపంచకప్ చరిత్రలో నాలుగో అత్యల్ప స్కోరు. ఆ లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 3.1ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 50పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ తన నాలుగు ఓవర్లలో 11 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయగా, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్ మూడేసి వికెట్లు తీసి ఒమన్ పతనానికి శాసించారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లోని మొదటి రెండు బంతుల్లో లాంగ్ సిక్సర్లతో బాదిన సాల్ట్, ఆ తర్వాత బిలాల్ ఖాన్ వేసిన మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. 5పరుగులు చేసిన విల్ జాక్స్ కల్లీంముల్లా బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. జోస్ బట్లర్(24నాటౌట్; 8బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్), బెయిర్‌స్టో(8నాటౌట్; 2బంతుల్లో 2ఫోర్లు) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆదిల్ రషీద్‌కు లభించింది. ఈ గ్రూప్‌నుంచి ఆస్ట్రేలియా 6పాయింట్లతో ఇప్పటికే సూపర్-8కు ప్రవేశించగా.. 2వ స్థానం కోసం స్కాట్లాండ్ (5 పాయింట్లు), ఇంగ్లాండ్ (3పాయింట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. చివరి లీగ్‌లో స్కాట్లాండ్ జట్టు పటిష్ట ఆస్ట్రేలియాతో, ఇంగ్లండ్‌జట్టు నమీబియాతో ఆఖరి మ్యాచ్‌లలో ఆడాల్సి ఉంది.

ఒలింపిక్స్‌కు మెస్సీ దూరం



బూనస్‌ఎయిర్స్ (అర్జెంటీనా): ఫ్రాన్స్ వేదికగా జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో అర్జెంటీనా తరపున బరిలోకి దిగడం లేదని స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు లియోనెల్ మెస్సీ ప్రకటించాడు. వయసురీత్యా ప్రతి టోర్నమెంట్‌లోనూ ఆడే సామర్థ్యం తనలో లేదని, ఆ దృష్ట్యా ఒలింపిక్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ట్విటర్‌లో తెలిపారు. అలాగే కోపా అమెరికా టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నాడు. ఆ టోర్నమెంట్‌లో అర్జెంటీనా జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను కెనడాతో 21న తలపడనుంది. ఇక కోపా అమెరికా టోర్నమెంట్ జూన్ 20 నుంచి జులై 14వరకు అమెరికా వేదికగా జరగనుంది. అర్జెంటీనా జట్టు 2008లో బీజింగ్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారిగా స్వర్ణ పతకం ముద్దాడింది. పారిస్ ఒలింపిక్స్ జులై 26నుంచి జరగనున్న సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68